
IF YOU HAVE A SON STUDYING X CLASS THIS YEAR

PLAN TO GIVE HIM THIS GIFT NEXT YEAR..........

A +2 EDUCATION IN THE BEST OF STUDY ATMOSPHERE AMIDST MOST SERENE SURROUNDINGS





HE WILL PURSUE HIS STUDIES UNDISTURBED UNDER THE GUIDANCE AND SUPERVISION OF EXPERIENCED,ABLE AND DEVOTED TEACHERS

LET HIM HAVE A MEMORABLE PERIOD OF TWO CRUCIAL YEARS IN HIS LIFE THAT WILL CERTAINLY PROVE TO BE MOST FRUITFUL IN ACHIEVING HIS LIFE AMBITION.

AVAILABLE COURSES :

M.P.C IN ENGLISH AND TELUGU MEDIA

Bi.P.C IN ENGLISH AND TELUGU MEDIA

M.E.Com IN ENGLISH MEDIUM ONLY

SIDDHARTHA RESIDENTIAL COLLEGE

★ SIDDHARTHA NAGAR,CHINAKONDRUPADU,GUNTUR

☆AT 15th KM FROM GUNTUR ON THE NATIONAL HIGHWAY TO CHILAKALURIPET

DIRECTOR: M . RAMA RAO M. Sc.,

ADITYA

మందులంటే మాటలా? ప్రాణంతో ఆటలే!

కొన్ని వ్యాధులకు శక్తివంతమైన ఔషధాలను కనుగొనబడినా కొన్నిరకాల వ్యాధులు నిపుణులకు సహితం అంతు చిక్కక కొరకరాని కొయ్యలుగా పరిణమిస్తూ వెక్కిరిస్తున్నాయి.

ప్రస్తుత జల, వాయు, శబ్ద కాలుష్యాల వలన, శక్తిహీన ఆహార సేవనం వలన ఎప్పుడు ఆరోగ్యం మన చేయి దాటిపోతుందో ఊహించడం కష్టం. అందుచేత మనం ఆరోగ్యంగా ఉన్నప్పటికి అప్పుడప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం తప్పని సరి. మనం ఒక్కొక్కప్పుడు వంట్లో కొన్ని బాధల లక్షణాలు కనిపించినా అంతగా ఇబ్బంది పెట్టక పోవడంతో ఐద్యకించటం జరుగుతుంది. చాలా సందర్భాలలో యివే ప్రమాదకరం కావచ్చు. కొన్ని విషయాలలో తప్పక డాక్టర్ని చూడాలి. లేకపోతే ప్రమాదం అనుకొన్నవి అంత ప్రమాదకరం కాక పోవచ్చు. అంటే బాధ తీవ్రతకు, వ్యాధి తీవ్రతకు అవినాభావ సంబంధం ఉండాలని లేదు.

పరీక్షలు

నలభైయవ పడిలో పడిన వారంతా అప్పుడప్పుడు పరీక్షలు చేయించుకోవటం వలన వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధులను, కొన్ని రకాల కేన్సరులను గుర్తించవచ్చు. మధుమేహంతో అతి ఆకలి, అతి దాహం, అతి మూత్రం ప్రధాన లక్షణాలు. అయితే కొందరిలో ఎటువంటి లక్షణాలు కనిపించక పోయినా పరీక్షలలో మధుమేహమని తేలవచ్చు. తల్లితండ్రులలో ఎవరికి ఈ వ్యాధి ఉన్నా మనం ముందు జాగ్రత్తగా ముందే పరీక్షించుకోవడం మంచిది. తీవ్రస్థాయి చేరుకున్న తర్వాత ఎంత డబ్బు ఖర్చు చేసినా ఫలితం ఉండదు.

మందులకు సహితం లొంగని మొండి వ్యాధులు మంచి ఆహారానికి, ఉత్తమ జీవిత విధానాలకు లొంగుతాయనటం సత్యదూరం కాదు. అయితే ఈ విధానాలను మానవుడు పాటిస్తాడా పాటించడా చెప్పటం కష్టం. సమతుల ఆహారాన్ని తీసుకోవటం వలన గుండె జబ్బులను, గర్భవతుల ప్రమాదాలను, కొన్ని రకాల కేన్సరులను దూరంగా ఉంచవచ్చు మనిషి జీవన ప్రమాణాలు పెంచవచ్చునటలో అతిశయోక్తి లేదు.



ప్రిస్క్రిప్షన్‌ని అర్థం చేసుకోవటమెలా?

వైద్యుని దగ్గరకు వెళ్ళిన తరువాత రోగ నిర్ణయం జరిగి వ్యాధికి సంబంధించిన మందుల కొరకు యిచ్చే మందుల చీటీ చూస్తే డాక్టరు వ్రాసే పారిభాషిక పదాలు మనకు అర్థం కావు. కొన్ని సమయాలలో అవేవో ప్రమాదకరమైన జబ్బులుగా అనిపించి మనలను భయపెడతాయి. డాక్టర్ల సాంకేతిక పదజాలం చదవటం, అర్థం చేసుకోవడం కూడా కష్టమే. ఇక వారి దస్తూరీ, ముఖ్యంగా మంచి ప్రాక్టీసు ఉన్న డాక్టరు దస్తూరీ అంతు చిక్కనిదిగా ఉంటుంది. మందుల షాపు వారు మరీ అనుభవజ్ఞులైతే తప్ప, అంత అనుభవం లేనివారైతే ఒక మందుకు మరో మందు యిచ్చినా ఆశ్చర్యపడనక్కరలేదు. ఇచ్చిన మందులు సరైనవా కావా పోల్చుకోవడం కోసం కొంతైనా వైద్య పారిభాషిక పదాలతో పరిచయం పెంచుకోవాలి. ప్రతీ డాక్టరు ఎంతో కొంత వైద్య సంబంధిత ప్రాథమిక జ్ఞానాన్ని కల్గి ఉండటం ఈ రోజులలో తప్పనిసరి.

వైద్య పరిభాషలో వ్రాయటం వలన ఒక డాక్టరు చికిత్స చేసిన తరువాత రోగి యొక్క లక్షణాలు, రోగ నిర్ణయం మరో డాక్టరుకి సులువుగా అర్థ మవుతుంది. వారు వ్రాసిన సాంకేతిక పదజాలాన్ని బట్టి రోగం ఏమిటో అది శరీరంలో ఏ భాగంలో కేంద్రీకరింపబడి వుందో గుర్తించడానికి వీలు కలుగుతుంది.

వైద్య శాస్త్రంలో నామకరణ విధానం చాలావరకు వ్యాధిని గాని, వ్యాధి సోకిన అవయవాన్ని గాన్ని వివరించే మాటలే ఉంటాయి. ఉదాహరణకు గేస్ట్రో అంటే ఉదర సంబంధమైనదని, కార్డియో అంటే గుండెకు సంబంధించినదని- యిలా నెఫ్రోటిక్ అంటే మూత్రపిండాల, డెర్మా అంటే చర్మ, హీమో లేక హిమటో అంటే రక్త సంబంధితమని; ఎంటిరో- ప్రేవు; సిఫాల్- తల; హెపటో (హిపా)- కాలేయం; ఇలియో- ప్రేవు మధ్య భాగం; డుయోడిన్-అంత్ర- యిలా ఏయే భాగాలకు సంబంధించినవో

తెలుస్తుంధి.

ఆర్త్రో అంటే కీళ్ళు; 'మై' అనగా కండర; మైయి (మైయిలో) అంటే మూలుగు సంబంధితమని, న్యూరో అనగా నరాల; ఆఫ్త అంటే కంటి సంబంధితమని, ఆస్టియో అనగా ఎముక; మెట్రా అంటే గర్భాశయ సంబంధమైనదని వోడోన్ట్ లేక డాన్ట్ లేక డెంట్ అంటే దంత సంబంధమైనవిగా తెలుసుకోవాలి. ఇలా వీటిని జ్ఞాపకం ఉంచుకోవటం వలన శరీరంలో ఏ భాగానికి సంబంధించిన వ్యాధో తెలుస్తుంది.

ఇక ధాతువుల ప్రక్క ప్రత్యయాలుగా వాడే పదాలు రోగ విధానంను గూర్చి తెలిపేవిగా ఉంటాయి. వీటి అంతాలు-ఇస్, ఐసిస్ ఇయాసిస్ లుగా ఉంటాయి.

ఉదాహరణకు సోరియాసిస్ అంటే దురద అని అర్థం. గ్రీకు భాషలో సోరా అంటే దురద అని అర్థం. స్కాలిరోసిస్ అంటే గట్టిపడటం అని అర్థం. ఆర్టిరియో స్కాలిరోసిస్ అంటే ధమనులను గట్టిపరచే వ్యాధి అని అనుకోవాలి. ఇంచు మించు చాలా వ్యాధులను వాటికి ఉపయోగించిన పేర్లను బట్టి పోల్చుకోవచ్చు.

ధాతువుకు తరువాత జతపరచే అలాజెసియా, ఆల్జియా, జిసియాలు బాధను తెలిపేవిగా ఉంటాయి. న్యూరాల్జియా అంటే నరాల బాధ అని తెలుస్తుంది. ఇడియోపతిక్ మై యాల్జియా అంటే ఇదేదో మొండి జబ్బుని భయపడవలసిన అవసరం లేదు. ఆల్జియా అంటే నొప్పి, 'మై' అంటే కండరం; ఇడియోపతీ అంటే 'దీనికి కారణం ఏమిటో తెలియకపోవడం' అని. మన దృష్టిలో 'కారణం తెలియని కండరాల నొప్పి' అని అనుకోవచ్చు.

మందులను ఎలా వాడాలి?

డాక్టరు వ్రాసిన మందులను ఎలా వాడాలో తెలుసుకోవటం రోగ నివారణకు ముఖ్యం. కొంతమంది రోగులు డాక్టరును చూడగానే భయపడి మందులను ఎలా వాడాలో అడగరు. ప్రతీ దానికి అన్నీ తెలిసినట్లు తల ఊపుతారు. క్లినిక్ నుంచి పైకి రాగానే ఆ మందులను పరగడుపున వాడాలో, ఏదైనా తిన్న తరువాత వాడాలో తెలియక, యిష్టం వచ్చినట్లు వాడి ప్రాణం మీదికి తెచ్చుకుంటారు.

మరికొంతమంది రోగులు ఇంజెక్షన్లు వ్రాస్తేనే వాడతారు గాని, మాత్రలైతే పూర్తిగా కోర్సు అంతా కొనక అతి తెలివితో రెండు రోజులకో, మూడు రోజులకో కాని రోగం తగ్గినట్లనిపిస్తే ఎంతో డబ్బు అదా చేసినట్లు ఫీలవుతారు. కాని పూర్తిగా రోగం నయం కాలేదని- తాత్కాలికంగా కొంత ఉపశమనం కలిగిన మరో రోజు ఆ వ్యాధి తిరిగి విజృంభిస్తుందని ఆలోచించరు. ఏదైనా రోగం పూర్తిగా నయం కావడానికి కోర్సంతా వాడటం తప్పనిసరి.

కొంతమంది వారిలో అసాధారణ లక్షణాలు కన్పించినా, కన్పించకపోయినా భయంతో ఏవేవో రుగ్మతలతో బాధపడుతున్నట్లు వూహించి కొన్ని మందులను ఇష్టం వచ్చినట్లు వాడ తారు. దీని వలన ఎటువంటి మంచి జరగకపోగా ఊహించని విధంగా చెడు మాత్రం జరుగుతుంది. ప్రతీ చిన్న లక్షణాన్ని కొండంతలుగాఊహించుకొని ఏదో అయిపోతున్నామన్న భయంతో బెంగ పెట్టుకొని నిజంగానే రుగ్మతలకు లోనయే వారిని ఎంతో మందిని మనం చూస్తున్నాం. అనవసరంగా మందులను అతిగా వాడినా ప్రమాదమే కాబట్టి తగు మోతాదులో వైద్యుని పర్యవేక్షణలో వాడిననాడు సత్ఫలితాలు కన్పిస్తాయి.

కొంతమంది అనవసరంగా- చిన్న రోగ లక్షణం కనిపిస్తే చాలు మాత్రలతో నయమయే దానికి- ఇంజెక్షనును అనవసరంగా వాడటం. ఏ రోగమైనా సూది మందుతోనే తగ్గుతుందన్న అపోహతో ఉండటం విచారకరం. రోగ విస్తృతిని బట్టి, రోగ స్వభావాన్ని బట్టి మాత్రలు వాడాలో, లేక ఇంజెక్షను





డాక్టర్ బి. జి. వి. నరసింహారావు

తప్పనిసరో వైద్యులు నిర్ణయిస్తారు. ఈ రోజులలో సూది మందిస్తేనే ప్రాక్టీసు బాగుంటుందని మాత్రల నివ్వటం మన ప్రాక్టీసు దెబ్బతింటుందనే డాక్టర్లు కూడా లేకపోలేదు.

ఇంజెక్షనును వాడటం వలన అయిదు నిముషాలలో ఫలితం కనిపించటం ప్రారంభిస్తే, మాత్రలను వాడటము వలన అరగంట సమయం పట్టవచ్చు. రెండింటిలో ఉన్న మందులూ వక్కటే. కాని ఖరీదు విషయంలో మాత్రం ఇంజెక్షను ఖరీదు మాత్రల ఖరీదు కన్నా పది రెట్లు అధికం. ఇంజెక్షను పుచ్చుకోవడం వలన మాత్రల కన్నా ఎక్కువ ఫలితం ఉందనుకోవటంలో నిజం లేదు.

ఇంజెక్షనును ఎప్పుడు వాడాలంటే రోగి మాత్రలను మింగలేని స్థితిలో ఉన్నప్పుడు, స్పృహ కోల్పోయినప్పుడు ఫిట్స్ వచ్చినప్పుడు, తీవ్రమైన అదుపు చెయ్యడానికి వీలులేని నొప్పితో బాధపడు తున్నప్పుడు, ప్రమాదకర పరిస్థితిలో ఉన్నప్పుడు, ోగికి తక్షణ నివారణ అవసరమనుకున్నప్పుడు ంజెక్షనును వాడాలి. మాత్రలతో పని ొగేటప్పుడు, ఇంజెక్షనుతో పని ఏముంటుంది- ోరే ఆలోచించండి. కారణం ఉందనుకుంటే అది జ్ఞానము అనవచ్చు.





మరీ ఇంత మెత్తగా వుంటే కష్టం!

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్లుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం.

26-3-'90 తేదిలోగా అందేలాగ రిపార్టీలు పంపించాలి

'అశ్లీల మంటే అసహ్యం...'

అంటున్న 'డ్రీమ్‌గర్ల్' హేమమాలిని



భరత నాట్యమే ప్రాణంగా తలపోస్తూ ఎప్పుడూ విజయం వైపే పయనిస్తూ వుండే మహిళా మణి ఒకరున్నారు. ఆమె ఎవరో కాదు...కళ్లతో యిట్టే ఎదుటి వారిని ఆక ర్షించి, నవ్వుల్లో నవరసాలొలికించే డ్రీమ్‌గర్ల్ హేమమాలినే!

హిందీ చలనచిత్ర రంగంలోని నటీమణు లందరిలోకి నెంబర్ వన్‌గా నిలిచిన హేమ మాలినిని తెలియని వారుండరంటే అతిశ యోక్తి కాదేమో! చిత్రరంగానికి కొన్నా ళ్లుగా దూరంగా వున్నప్పటికీ 'షోలే' చిత్రంలో టాంగా నడిపే బసంతిగా ప్రేక్షకుల హృదాయ లలో చెరగని ముద్రవేసుకుంది. తన పాత్రలకు ఒక ప్రత్యేకత చేకూర్చి ఆ పాత్రకు న్యాయం చేయగల హేమమాలిని వున్న చిత్రం గ్యారం టీగా హిట్ అవుతుందన్న నమ్మకం సినీ పరిశ్రమకు అప్పట్లో వుండేది.

అందమైన అమ్మాయి కోసం హిందీ పరి శ్రమ వెతుకుతున్న సమయంలో ఈ డ్రీమ్‌గర్ల్ తటస్థపడింది. నాటి 'సప్నోంకా సౌదాగర్' నుంచి నేటి 'షోలే' వరకు ఎన్నో చిత్రాలు విజ యవంతమయ్యాయి. అప్పట్లో ఆమె అందా నికి, నటనకు ముగ్దులైన నిర్మాతలు ఆమె కాల్‌షీట్ల కోసం పడిగాపులు కాసేవారట. 'జానీ మేరానామ్' చిత్రం ఆమె జీవితంలో మంచి మలుపుగా పేర్కొనవచ్చు.

అశ్లీల మంటే అసహ్యమేసి ఆమడ దూరం పరుగుతీసే హేమమాలిని వెండి తెరపై వెలుగులు చిందించచేసి చిన్న తెరపై తన వెలుగు జిలుగులను ప్రసరిం పజేయాలనుకుని తన ప్రాణానికి ప్రాణమైన "భరత నాట్యం" ప్రధానాంశంగా తీసుకొని "నూపుర్" అనే సీరియల్‌ను స్వీయదర్శక త్వంలో టి.వి. ప్రేక్షకులకు అందించి ప్రశం సలందుకుంది.

చిత్రసీమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకొని, టి.వి. ద్వారా కూడా తన ప్రతిభను చాటుకోవాలని హేమమా లిని చేసిన ప్రయత్నం "నూపుర్" ద్వారా సఫలీకృతమైందనే చెప్పాలి.

తన నట జీవితం గురించి అడిగిన ప్రశ్న లకు డ్రీమ్‌గర్ల్ యిచ్చిన సమాధానాలను ఈ క్రింద యిస్తున్నాం-



'నూపుర్'లో ఒక దృశ్యం

ప్రశ్న: నటనను వృత్తిగా స్వీకరించటా నికి గల కారణాలు?

జవాబు: నాకు సంబంధించినంత వరకు నాట్యం చేసే వ్యక్తిగా వుండిపోవాలని ఆకాం క్షించేదాన్ని, కాని మా అమ్మ ఒత్తిడికి లొంగి సినిమాల్లో చేరాను.

ప్రశ్న: మీ మొదటి తమిళ చిత్రం?

జవాబు: 'వెన్నిర అడై'

ప్రశ్న: ఈ చిత్రంలో మీ ప్రవేశం?

జవాబు: దర్శకుడు శ్రీధర్ నన్ను చయం చేశారు.

ప్రశ్న: గొప్పనటి కావాలన్న ఊహ ఎ వచ్చింది?

జవాబు: తమిళ చిత్రం షూటింగ్‌లో నాకు జరిగిన అవమానం గొప్పనటిని కావా లన్న బలీయమైన నిర్ణయం తీసుకోనే తోడ్పడింది.

ప్రశ్న: శాస్త్రీయ నృత్యమే యాలకు కారణమా?

జవాబు: కాదనను. నృత్యమే కాదు.....నా అంద కూడా.

ప్రశ్న: అనుకరణలపై మీ

జవాబు: అనుకరణలను నేను నటించే పాత్రల్లో క్రొత్త కోసం పాటుపడతాను.

ప్రశ్న: నటిగా కంటే, డ్రీమ్‌గర్ల్‌గా ఎక్కువ మందికి తెలుసు? మీరేమంటారు?

జవాబు: ఎవరి అభిమానం వారిది.

ప్రశ్న: అశ్లీలతపై మీ అభిప్రాయం?

జవాబు: అశ్లీలతంటే అసహ్యించుకుని ఆమడదూరం పోతాను. ఈ విషయాల్లో సినీ నిర్మాతల పట్ల నేను చాలా జాగ్రత్తగా వుంటాను.

ప్రశ్న: క్రాంతి, క్రోధ్ చిత్రాల్లో మరి ఆ విధంగా ఎందుకు నటించారు?

జవాబు: తప్పనిసరి అయింది. కాని డ్రస్సు విషయంలో జాగ్రత్త తీసుకున్నాను.

(సశేషం)

-తిలక్

ధరల నియంత్రణకి సంబంధించి గరిష్ఠ పరిమితులు రాజ్యాంగబద్ధం చేయడం అవసరమేమో యిప్పటికైనా సోషలిస్టు దృక్పథం వున్న మేధావులు ఆలోచించాలి.

వారంరోజులముందే 'రైట్ ఎబౌట్ టర్న్'

రాజీవ్‌గాంధీ గవర్నమెంట్, శ్రీలంక గవర్నమెంట్‌తో ఒప్పందం చేసుకొని పంపించిన శాంతిసేనని వి. పి. సింగ్ ప్రభుత్వం - ప్రేమదాస పొమ్మని పెట్టిన గడువుకు వారంరోజులు ముందుగానే పిలిపించుకొని రెండు సంవత్సరాల యేడు మాసాల విషాదాధ్యాయానికి సమాప్తం చెప్పింది.



"అప్రేమదాస"

ర్చి 24వ తారీఖునాడు 'మగర్' యువలి పేరుగల పటాల నౌకమీద శాంతిసేన చిట్టచివరి బృందం ప్రయాణం కట్టినప్పుడు శిఖ్ఖు పదాతి కమాండర్ లెఫ్టినెంట్ సర్దార్జీ కర్నల్ చిట్ట చివరగా 'పడవ' నెక్కాడు. సం వత్సరాత్తు భారతీయ శాంతిసేన తరఫున సర్దార్జీ ధరివాలే శ్రీలంక రక్తసిక్త ధరిత్రిమీద మొట్టమొదటి పాదం మోపినవాడని చెప్పాలి. మన సైన్యం చేసిన యీ శాంతి యాత్రలో 'వ్రతమూ చెడ్డది-ఫలమూ దక్కలేదు'. వస్తున్నప్పుడు 1159 మంది భారతీయ సైనికుల పేర్లు తిరుగు ప్రయాణీకుల జాబితాలో లేవు. పరోపకారార్థం వీరంతా వీరస్వర్గం అలంకరించారు. విజయోత్సాహంతోగాక గృహోన్ముఖులం అవుతున్నాం అనే ఆనందంతో తిరిగి వచ్చిన భారతీయ సైనిక పటాలలో సుమారు మూడువేలమంది క్షతగాత్రులైపోయారు. 300 కోట్ల రూపాయలు శ్రీలంక సముద్రంలో పోసిన పన్నీరే అయినా అక్కడ పరిస్థితిమాత్రం వేసిన చోటే వున్న గొంగళి మాదిరిగానే వుంది. మళ్లీ జాత్యాహంకార రక్తపాతం అక్కడ ఏరులైపారినా ప్రేమదాస మాత్రం మన వైపు చేయిజాచి చూడలేదు.

తుపాకీ మడమ దెబ్బకే తలపగలకొట్టుకోకుండా శ్రీ రాజీవ్‌గాంధీ జూలై 1987లో తప్పించుకొని, ఢిల్లీ తిరిగి వచ్చి - జయవర్ధనే అభ్యర్థనమీద పంపించబడ్డ సైనిక పటాలాలు తమవంతు బాధ్యత దేశంమీద గౌరవంతోనిభాయించాయి. వారికి మన జేజేలు అందాలి. మనవారినట్లు 'అప్రేమదాస'గా వ్యవహరించిన శ్రీలంక అధ్యక్షుడు తమిళ పులులను ఎలా ఎదుర్కొంటారో మనకనవసరం. "పెర్రీమాసన్" చెప్పినట్లు "యిట్స్ హిజ్ ఫ్యూనరల్"

'గాంధీ కవి' మహాప్రస్థానం




శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి

తెనుగులెంక, కళాప్రపూర్ణ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు మార్చి నెల 21వ తేదీనాడు అస్తమించడంతో ఈ శతాబ్దపు తెలుగు వెలుగులలో ఒక అద్భుతమైన దీపం ఆరిపోయింది. పండితులంతా 'అభినవ తిక్కన'గా కీర్తించారాయన్ని. పాఠకులంతా 'గాంధీ కవి'గా ప్రేమించారాయన్ని. మహాత్ముని కథ, బాపూజీకథ తెలుగుదేశంలోనేకాక భారతదేశంలోనే ప్రసిద్ధికెక్కాయి. 'జాతీయ కవి'గా ఆయనకున్నచోటు సంప్రదాయ బద్ధమైన కవిత్వం వ్రాసిన మరొక కవికి దక్కలేదంటే అతిశయోక్తి కాదు. తేట తెనుగు మాటలు, సూటి కలం పోటులు 'తుమ్మల' వారు తెనుగు భారతికి వదిలి పెట్టిన అమూల్యమైన అక్షరసంపద.

తాజాకలం: రిచర్డ్ హాడ్లీ రిటైర్ అయిపోతానన్నాడు. బెనిఫిట్ మ్యాచ్‌లు కూడా పెట్టేశారు. కానీ మళ్లీ చెయ్యి దురదపెసి ఇంగ్లండ్ టూర్‌కి రెడీ అయినాడు. తన రిటైర్‌మెంట్ కేవలం న్యూజిలాండ్ వరకే పరిమితం అన్న రిచర్డ్ హాడ్లీకి ఇంగ్లీష్ వికెట్లెన్ని పడతాయో చూడాలి!

[28-3-90]

విశాఖలో ఉత్పత్తి ప్రారంభించిన మన ఘన ఉక్కు కర్మాగారం.



నాకీశిక్ష చాలదు...



"ఏవండోయ్ విన్నారా ఇది..." భర్తకు కాఫీ పట్టుకొస్తూ గద్గద స్వరంతో పలికింది వరలక్ష్మి.

భార్య చేయిపట్టుకుని మెల్లగా లేచి కూర్చున్నాడు గోవిందయ్య.

"పాపం అలివేణికి అన్యాయంజరిగిపోయింది." భర్త నోటికి కాఫీ అందిస్తూ బోలెడంత సానుభూతి కురిపించింది వరలక్ష్మి.

ఆమె ఎవర్నిగురించి చెబుతోందో అర్థం గాక అయోమయంగా చూసాడు గోవిందయ్య.

" ఏమిటండి అలా చూస్తున్నారు. పేర్రాజు గారమ్మాయి అలివేణిని గురించి చెబుతున్నాను."

" సంబంధాలు కుదిర్చే పేర్రాజేనా ?"

ఔనన్నట్లుగా తల వూపింది వరలక్ష్మి.

" వాడి కూతురికేమై ందే. యాభై వేలుపోసి ఆకాశం నుండి సంబంధం దింపుకొస్తే కాబోయే అల్లుడు బంగారుపిచ్చుకన్నారు."

" అ పిచ్చుకే గాలిలో ఎగిరిపోయిందని అందరూ అనుకుంటున్నారు."

"అపశకునపక్షిలాఅవేంమాటలు ముహూర్తం పెట్టుకొని వాళ్లు హాయిగా పెళ్లి ఏర్పాట్లు చేసుకొంటూవుంటే" అన్నాడు గోవిందయ్య.

"మీలాగే నేను మొదట నమ్మలేదు పక్కింటి పద్మావతి చెవిని ఇల్లుకట్టుకొని మరీ చెప్పింది. అబ్బాయి హైదరాబాదులో ఏదో పెద్ద కంపెనీలో ఉద్యోగం వెలగబెడుతున్నాడని మధ్యవర్తులు చెబితే ఆశపడి పూర్వాపరాలు తెలుసుకోకుండా క్షణాల్లో సంబంధం కుదుర్చుకున్నాడు. అనుకున్న కట్నం డబ్బు ముందుగా ఇవ్వాలని పట్టుబడితే కాదనలేకపోయాడు. సొమ్ము చేతిలో పడటంతోనే రాత్రికి రాత్రి పెళ్లికొడుకు వుడాయించాడట." విషయమంతా వివరించింది వరలక్ష్మి.

" మరి పేర్రాజు ఊరుకున్నా డెందుకు? మధ్యవర్తులను నిలదీసి అడగలేదా ?"

" అదీ అయింది. "మాకు మాత్రమేం తెలుసు అతడి ప్రవర్తనచూసి మంచివాడ

దూరి వెంకటరావు

నుకున్నాం" అని చల్లగా తప్పుకున్నారట. పేర్రాజు అందరికీ శుభలేఖలు కూడా పంచేశాడు. బంధుజనం ఒక్కొక్కరు దిగే సమయంలో ఈ ఘోరం జరిగింది.

" పెళ్లికొడుకు పారిపోయాడని ఎందుకనుకోవడం ఎక్కడకు వెళ్లాడో ! ముహూర్తం వేళకు రావచ్చుకదా !"

అమాయకంగా వున్నాయి గోవిందయ్య మాటలు.

"ఆ అనుమానం మీకేం అక్కర్లేదు. పేర్రాజు తోడల్లుణ్ణి హైద్రాబాద్ పంపి వాకబు చేయించాడట అతడు చెప్పిన కంపెనీయే అక్కడ లేదని నిర్ధారణ చేసుకొని మరీ వచ్చాడాయన. వాడెవడో వట్టి దొంగవెధవ. మన పేర్రాజును వచ్చిగా మోసం చేశాడు. పాపం అలివేణిని తలచుకుంటూఉంటే జాలి వేస్తుంది" చెమ్మగిల్లిన కళ్లను పమిటిచెంగుతో వత్తుకుంది వరలక్ష్మి.

భార్య ఎంత బాధపడుతున్నా గోవిందయ్యకు మాత్రం పేర్రాజు మీద సానుభూతి కలగడంలేదు. వున్నట్లుండి అతడి దృష్టి గతంలోకి మళ్లింది.

* * * *

న్యాయాన్ని, ధర్మాన్ని నమ్మే సగటు మనిషి గోవిందయ్య.

సమితాఫీసులో గుమస్తాగిరి అతడి వృత్తి
నిజాయితీ అతడి ఊపిరి.

కలిమి కరువైనా అతడి గుండెల్లో కరుణకు మాత్రం కరువులేదు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అతడి నైజం. మంచి వాళ్లకే అన్నికష్టాలు వస్తాయి అంటారు. బహుశా భగవంతుడు అటువంటి వారిని పరీక్షించి తనలో ఐక్యం చేసుకోవటానికి కాబోలు పని గట్టుకొని ఇక్కట్లు సృష్టిస్తాడు. ఇన్ని సుగుణాలు వున్న గోవిందయ్యకి నాలుగోపడిలోనే కుడికాలు, కుడిచేయి పక్షవాతం వచ్చి పడిపోయాయి. పరాధీనమైపోయింది అతడి శరీరం. ఎడమ చంకలో కర్ర ఉంచుకుని డేకుతూ శేష జీవితమంతా గడపమని ఆదేశించాడా దేవుడు. ఉద్యోగానికి అనర్హుడవడంతో సర్వీసు ఉండగానే ప్రభుత్వం అతడిచేత బలవంతంగా పదవీ విరమణ చేయించింది. చాలిచాలని పింఛను డబ్బులతో భారంగా రోజులు నెట్టుకొస్తున్న గోవిందయ్యను వేధించే సమస్యలు రెండే రెండు. ఇంటరు చదివి ఇంట్లో కూర్చున్న కమలకు పెళ్లి చేయాలి. విశాఖలో కంప్యూటర్ ట్రైయినింగ్ అవుతున్న రవికి ఉద్యోగ మవాలి. కొడుకు తన చేతికందడానికి కొంతకాలం పడుతుంది. అంతవరకు కమలకి పెళ్లి చెయ్యకుంటే ఈడు మించిపోయే ప్రమాదముంది. అందుకని ప్రావిడెంట్ ఫండు రూపంలో వచ్చిన అతి స్వల్ప



క్రికెటర్ రవిశాస్త్రి వివాహానికి హాజరై వధూవరులకు శుభాకాంక్ష లందజేస్తున్న
మరో క్రికెటర్ సందీప్‌పాటిల్

మొత్తాన్ని కూతురు పెళ్లికోసం కేటాయించి వుంచాడు. చదువు, రూపం, గుణం లాంటి పెళ్లికి కావలసిన అర్హతలన్నీ కమలలో మూర్తీభవించి వున్నాయి. తనేమాత్రం లేచి తిరగగలిగినా ఆ పిల్లకు పెళ్లికావడ మేమంత కష్టం కాదు.

గోవిందయ్య అవిటతనాన్ని సొమ్ము చేసుకోవాలనుకున్నాడు పేర్రాజు. కోలముఖం చప్పిడి ముక్కు, బవ్వ పెదాలు పొడుగాటి గిరజాల జుట్టు, నుదుట పదిపైసలంత కుంకం బొట్టు, చేనేత చిలకట్టు పంచె పొడవైన లాల్చీ ఒకసారి చూడగానే ఎవరికైనా గుర్తుండిపోయే రూపం పేర్రాజుది. ఆ ఊళ్లో అందరూ అతడిని పెళ్లిళ్ల పేర్రాజంటారు. తన కొంప నిలబడాలంటే ఎదుటివారి కొంప కూలదోయాలన్న మనస్తత్వం అతడిది. ఆడపిల్లకు సంబంధాలు చూడటం అందుకుగాను కమీషన్లు వసూలు చేయడం అతడి వృత్తి.

"అన్నయ్యగారూ ! విశాఖపట్నం సంబంధం ఏమైందో చెప్పారే కాదు " అన్నది వరలక్ష్మి ఇంటికి వచ్చిన పేర్రాజుకు మజ్జిగ ఇస్తూ.

"ఆ సంగతి చెప్పడానికే వచ్చానమ్మా. అంగట్లో అన్నీవున్నా అల్లుడి నోట్లో శని వున్నట్లు అబ్బాయికి అందం, అంతస్తు ఎన్ని వున్నా బుగ్గమీద రవంత బొల్లి అతడిని వెక్కిరిస్తోంది. స్త్రీ సంపర్కముంటే అది శరీరమంతా వ్యాపిస్తుందంటారు. ముందే ఆ విషయం తెలిసుంటే అక్కడకు వెళ్లకపోదును" అంటూ ఎత్తిన గ్లాసు దించకుండా గటగటా మజ్జిగంతా త్రాగేసి త్రేవుమని త్రేన్చాడు పేర్రాజు.

"పోనీ ఆ సంబంధం కాకపోతే మరొకటి చూసిపెట్టండి. మా ఇంటి పరిస్థితులు మీకు తెలుసుకదా. ఆయనేమో మంచం మీద నుండి లేవలేరాయె. నేను చూస్తే ఆడదాన్ని. కమలకు పెళ్లెలా అవుతుందా అని బెంగపట్టుకుంది."

"బాధపడకు లక్ష్మి, నీ కూతురికి బ్రహ్మాండమైన ఒకటవరకం సంబంధం తెచ్చేపూచీనాది. సరేనా, రాజమండ్రిలో ఏదో సంబంధం వుందని ఇప్పుడే భోగట్టా అందింది. అబ్బాయి స్ఫురద్రూపి అని, స్టేట్ బ్యాంకులో ఆఫీసరని తెలిసింది. మన కమలకి ఈడు జోడు చూడముచ్చటగా ఉంటుందనుకో. పిల్ల నచ్చితే కట్నం ప్రసక్తే వుండదంటున్నారు వాళ్లు. అదే జరిగితే నీ పంట పండినట్లే."

"చాలా సంతోషం. వెంటనే వెళ్లి పెళ్లి చూపులకు ఏర్పాటు చేయించండి." తొందర పెట్టింది వరలక్ష్మి.

"నువ్వంతగా చెప్పాలా. ఇలా వెళ్లి అలా పెళ్లికొడుకు రెక్కపుచ్చుకుని లాక్కురాను... ఖర్చులకు...అహ...వెళ్లొచ్చేకా నువ్వు ఇవ్వవని కాదు. ప్రస్తుతం... " అతడి మాట పూర్తి కాకుండానే కొంగున కట్టి వుంచిన వంద రూపాయల కాగితం తీసి పేర్రాజు కిచ్చింది అతడి అంతర్యాన్ని అవగాహన చేసుకున్న వరలక్ష్మి.

"మరి సెలవ్. రేపొచ్చి కాయో పండో తేల్చి చెబుతాను" లేచి నిలబడ్డాడు పేర్రాజు.

"మీరు పెట్టుకొచ్చే పండు కోసమే ఎదు

రుచూస్తూ వుంటానని మరచిపోకండి."

"ఎంతమాట ? నువ్వంతగా చెప్పాలటమ్మా! ఎప్పుడు నా చేతుల మీదుగా కమల కళ్యాణం జరుగుతుందా అని నీ కంటె ఉవ్విళ్లూరుతున్న వాడిని నేను" నడలిన పంచెకట్టు సవరించుకుంటూ వెళ్లిపోయాడు పేర్రాజు.

"పేర్రాజు వాలకం చూస్తూ వుంటే నాకు అనుమానంగా ఉంది. ఇంతవరకు సంబంధాలు చూడటం కోసం ఆయనకు రెండు వేల రూపాయల వరకు ముట్టజెప్పి వుంటావు. ఇల్లు గుల్లవుతోందేగాని సంబంధమేదీ స్థిరపడటంలేదు." అన్నాడు గోవిందయ్య ఎంతో ఆవేదనతో.

"అనవసరమైన అనుమానాలు పెట్టుకుని బుర్రపాడు చేసుకోకండి. మీరెలాను వీధిలోకి వెళ్లలేరు. నేను చూస్తే ఆడదాన్ని. మనకు దిక్కెవరున్నారు చెప్పండి. సంబంధాల కోసం ఆ మాత్రం ఖర్చు పెట్టకపోతే ఎవరు మాత్రం చూస్తారు?" పేర్రాజును సమర్థిస్తూ అన్నది వరలక్ష్మి. ఆమెకు ఇంకా అతడి మీద నమ్మకం పోలేదు.

అన్న మాట ప్రకారం మరునాడే వచ్చాడు ప్రేరాజు.

సాదరంగా లోపలకు ఆహ్వానించింది వరలక్ష్మి. అతడు చెప్పబోయే శుభవార్త కోసం చెవులు రిక్కించి వినడానికి సిద్ధంగా వుందామె.

"నేను సేకరించిన భోగట్టాలో వీసం పొల్లు పోలేదంటే నమ్ము. ఐతే పెళ్లికొడుక్కి మెల్లకన్ను, దొడ్డికాళ్లు వున్నాయన్న సంగతి చూస్తేగాని తెలియలేదు. ఎందుకో బంగారం లాంటి కమలకా సంబంధం చేయడానికి నా మనస్సే మాత్రం అంగీకరించడం లేదు. ఇలా అన్నానని నువ్వేమీ దిగులుపడకు. రేపీపాటికి దివ్యమైన సంబంధం పట్టుకొచ్చి నీ కాళ్లదగ్గర పడేస్తాను. ఓ రెండొందలుంటే ఇటు పారేయ్. విజయవాడ వెళ్లాలి."

నాకీశిక్ష చాలదు...

అన్నాడు పేర్రాజు ఆమె చీరకొంగువంక ఆశగా చూస్తూ.

పేర్రాజు గోవిందయ్యనేకాదు ఇలా ఎందరో ఆడపిల్లల తండ్రులకు ఆశలు కల్పించి మాటలగారడితో డబ్బులు గుంజడం అలవాటు చేసుకున్నాడు. జనంలో నమ్మకం కలగడానికి ఒకటి, రెండు సంబంధాలు కుదిర్చిన సందర్భాలు లేకపోలేదు. ఈ రకంగా పేర్రాజు లక్షాధికారి కాలేకపోయినా, వేలాధికారి మాత్రం అవగలిగాడు.

* * * *

"అంతా కర్మఫలం. మనం చేసుకున్న పాప పుణ్యాలలో కొంత భాగం ఈ జన్మలోనే అనుభవించవలసి వుంటుంది. నేను ఏ జన్మలో ఏ పాపం చేసుకున్నానో ఈ జన్మలో కుంటివాడినై మిమ్మల్ని అందరినీ క్షోభ పెడుతున్నాను."

"శ్లోకార్ధేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోటిభిః పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం" అని భాగవతంలో చెప్పబడింది. ఒకరిని బాగుచేస్తే మనకు మేలు కలుగుతుంది. ఒకరికి అపకారం తలపెడితే మనం చెడిపోవడం తథ్యం." అన్నాడు గోవిందయ్య శూన్యంలోకి విరక్తిగా చూస్తూ.

"వేదాంతం చెప్పి నన్ను మరి మాట్లాడనీయకుండా మంత్రంతో పామును కట్టిపడేసినట్లు పడేస్తారు."

వరలక్ష్మి మాటలకు చిరునవ్వు నవ్వుతూ "సమాజానికి రవ్వంత మేలు జరగాలంటే ప్రతి వ్యక్తిలో ఎంతో కొంత మోతాదులో వేదాంత ధోరణి అనివార్యం. అది పూర్తిగా మృగ్యమైనవాడు మరింతగా రాక్షస ప్రవృత్తి ప్రబలిపోయి న్యాయానికి, ధర్మానికి ఈ లోకంలో ఇసుమంతైనా తావు లేకుండా పోతుంది." అన్నాడు గోవిందయ్య ఎంతో ఆవేదనగా.

"ఇలా మీతో మాట్లాడుతూ కూర్చుంటే అవతల పాలు పొంగిపోతాయి" లేచి నిలబడింది వరలక్ష్మి వంట ఇంటిలోకి వెళ్లే ప్రయత్నంలో

"గోవిందయ్యా!"రొప్పుతూ పరుగు పరుగున లోపలకొచ్చాడు పేర్రాజు.

అతడి ఆకస్మిక ఆగమనానికి ఆశ్చర్యపోయాడు గోవిందయ్య.

"నన్ను క్షమించు గోవిందయ్యా. నీకు తీరని ద్రోహంచేసాను. ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న మిమ్మల్ని జలగలా పీడించి డబ్బులు గుంజుకెళ్లాను" అంటూ గోవిందయ్య కాళ్లు పట్టుకున్నాడు పేర్రాజు.

"అవేంమాటలు పేర్రాజు నీకు ఖర్చుల కోసం ఐచ్ఛికంగా మేమే ఇచ్చాం. ఇందులో నీ తప్పేమీలేదు."

"లేదు గోవిందయ్యా మిమ్మల్ని మభ్యపెట్టి ఎక్కడికీ వెళ్లకుండానే డబ్బులు తీసుకున్నాను. ఏవో కుంటిసాకులు చెప్పి మిమ్మల్ని నమ్మించాను. నేను చేసిన పాపానికి నా బిడ్డ బలైపోయింది. ఆడపిల్లల తండ్రులను మోసగించి నా కూతురికి పెళ్లి చేయాలనుకున్నాను. అందుకు తగిన శాస్తి జరిగింది. నాకీశిక్ష చాలదు..."

"వూరుకోండి అన్నయ్యగారు మీరు మరీ అలా దిగాలుపడిపోతే ఎలా ?" వారి సంభాషణలలో కలుగజేసుకుంటూ అన్నది వరలక్ష్మి.

"అలివేణికి పెళ్లని వూరంతా చాటించాను, ఆడంబరంగా శుభలేఖలు వేయించాను- బంధువులంతా వస్తున్నారు. వాళ్లకు నేనేం సమాధానం చెప్పేది ? పెళ్లికొడుకు పారిపోయాడని చెప్పనా ? ఆడకూతుళ్ళందరి ఉసురు నాకు తగిలిందని చెప్పనా ? పీటల వరకు వచ్చి తప్పిపోయిన నా కూతురికి ఇహ పెళ్లి అవుతుందంటావా ?" చిన్నపిల్లవాడిలా బోరున ఏడుస్తూ అన్నాడు పేర్రాజు.


"ఒక ఆడపిల్ల తండ్రిగా నీ ఆవేదనను అర్థం చేసుకోగలను. నీ తప్పు నువ్వు తెలుసుకున్నావు. పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం మరొకటుండదని గీతలో చెప్పబడింది. నీ బిడ్డకు పెళ్లి కాదేమోనని బెంగపడకు. నీకు అభ్యంతరం లేకపోతే అలివేణి నా కోడలవుతుంది" అన్నాడు గోవిందయ్య అతడిని ఊరడిస్తూ.

గోవిందయ్య మాటలు విన్న పేర్రాజుకు గొంతుక పూడుకపోయింది. ఎంత ప్రయత్నించినా నోరు విడడంలేదు. నాకంత అదృష్టమా అన్నట్లుగా ఉన్నాయి అతడి నయనాలు. నీ మంచితనాన్ని ఇకనేను భరించలేనన్నట్లు వున్నాయి అతడి చూపులు.

గోవిందయ్య విశాలహృదయానికి మౌనంగా మనసులోనే జోహార్లర్పించాడు పేర్రాజు. ●


గడియారాలు మారుతున్నాయి.... కాని కాలం మారడంలేదు!

-భాగవతుల సుబ్రహ్మణ్యం





మిడీ మారినర్. 8 రోజుల పాటు కీ ఇవ్వనక్కర్లేని ఈ గడియారంలో 24 గంటలు సూచించే అంకెలున్నాయి. పూర్తి ఇత్తడి ఫ్రేమ్. స్మాల్ట్స్ (హారాడ్స్)

నిశ్శబ్దంగా తిరిగే కాంపాక్ట్ బ్లాక్ అలారమ్ క్లాక్. దీన్ని కారు డాష్‌బోర్డులో కూడా అమర్చుకోవచ్చు. బ్రాన్ (లండన్).




'మహాగని' కలపతో చేసిన ఫ్రేమ్. క్వార్ట్జ్ కదలికలున్నది. పువ్వుల డిజైన్‌తో ఉన్న ఈ గోడ గడియారంలో సెకన్లు పువ్వుల్లో తిరుగుతాయి. 'బూట్స్' (ఇంగ్లాండు) తయారీ.






కాలాన్ని 0.0000001 సెకను తేడా కూడా లేకుండా చూపే హైడ్రోజన్ క్లాక్

బ్లూ, వైట్ కలర్స్‌తో క్వార్ట్జ్ చలనంతో, అంకెలు లేని, న్యూ మోడల్ టేబుల్ క్లాక్. 'మైకేల్ కేన్' తయారీ.




బంగారం, రోఢియం లోహాలతో చేసిన స్కెలిటన్ మాంటెల్ క్లాక్. సున్నితమైన యాంత్రిక చలనం హారాడ్స్ (లండన్)





సీరియల్

సూపర్ హీరో



మన్నెం శారద

(గత సంచిక తరువాయి)

17

రాష్ట్రమంతటా జనరల్ ఎలక్షన్ హడావుడి మొదలయ్యింది. ముఖ్యమంత్రికిబంధువైన రాయుడు, గోపాల్రావు కూడ టిక్కెట్ సంపాదించారు.

రాయుడికి వ్యక్తిపరమైన విశిష్టతలేమీ లేవు ఒక్క ముఖ్యమంత్రి బంధువు కావడం మినహాయించి. ఇకపోతే గోపాల్రావు ముందాలోచనతో గత నాల్గు సంవత్సరాల క్రితమే తన నియోజకవర్గంలో కాలేజీ పెట్టించడం, తరచు అక్కడి సభలకి హాజరుకావడం, హాస్పిటల్లో కేన్సర్ వింగ్ కట్టించడం తదితర కార్యక్రమాలు చేపట్టేడు. నిఖిలేశ్వరి పేపర్లో ఆ వార్తలు చదివి ఎక్కడ దాచుకోవాలో తెలీని బ్లాక్‌మనీతో అతను చేస్తున్న ప్రజాసేవ కార్యక్రమాల ఆంతర్యం గ్రహించి నిర్లిప్తంగా నవ్వుకొంది.

ఇకపోతే విజయేంద్రకి తండ్రి అనే వ్యక్తి వివరాలకోసం ఎలాంటి ఆసక్తి లేదు. తల్లి వ్యక్తిత్వంమీద అతనికి అపారమైన నమ్మకం, ప్రేమ వున్నాయి. గోపాల్రావు అతను సినీనటుడయ్యేక ఒకటి రెండుసార్లు సభలలో కలిసేడు. 'హలో' అంటే 'హలో'గా మాత్రమే వారు మాట్లాడుకున్నారు. గోపాల్రావు తండ్రిగా పలుకరించి తనవైపు తిప్పుకొని ఏ కొడుకుని చూసుకొని తనని వదిలేసి ఒంటరిగా బ్రతుకుతుందో ఆ నిఖిలేశ్వరిని ఏకాకినిచేసి ఏడిపించాలని ఆరాటపడ్డాడు. కాని ఆ అవకాశమే ఇవ్వలేదు తండ్రికి విజయేంద్ర. దాంతో కొడుకుమీద వున్న ఒక సన్నని దారపు పోగులాంటి అనురాగం పుటుక్కున తెగినట్లయింది.

ఎలక్షన్ కేన్వాసింగ్‌లో ప్రతివారి తరపున సినిమా తారలు పాల్గొనడం గత రెండు ఎన్నికల నుండి పెద్ద రివాజయింది. అలా తారలు సపోర్టు చేసిన కేండిడేట్స్ గెలవడం కూడ అంత ఖాయమయ్యింది.

గోపాల్రావు దృష్టి విజయేంద్ర మీద పడింది.

ఎంత కాదన్నా అతను ఈ రోజు రాష్ట్రంలో పెద్ద నటుడు. సౌత్‌లో అతని పిక్చర్స్ డబ్‌చేసి వదిలినా శత దినోత్సవాలు చేసుకొంటున్నాయి. అతని పిక్చరొకటి ఈ మధ్యనే నేషనల్ ఎవార్డునందుకొంది. దాన్నే ఆస్కార్ ఎవార్డు కాంపిటీషన్‌కి పంపడానికి సెలక్టు చేసింది ప్రభుత్వం. పిల్లా పెద్దలనే తేడా లేకుండా ఎంతో క్రేజ్‌ని సృష్టించుకొన్న విజయేంద్రని తన తరపున కేన్వాసింగ్‌కి ఉపయోగించుకొంటే తనకి ఘన విజయం తప్పదు. అయితే నిఖిల ఎంతమాత్రం కొడుకుని తనకోసం బయటికి రానివ్వదని అతనికి చాలగట్టి నమ్మకం. అందుకే అతను తన ప్రయత్నాన్ని అమలులో పెట్టడానికి తటపటాయిస్తున్నాడు.

కాని అదే నియోజకవర్గంలో గోపాల్రావుకి ప్రత్యర్థిగా నిలబడిన వ్యక్తికి ప్రజాబలం చాల వుంది. అతనెంత మాత్రం ఒక్క రూపాయికూడా ఖర్చుపెట్టలేని సామాన్యుడు. కాని అతను అక్కడే టీచర్‌గాచేసి రిటైరయ్యేడు. అతని మంచితనం, సేవా నిరతి మీద ప్రజలకి సదభిప్రాయం ఉన్నది.

"ఒక్కసారి మీ అబ్బాయిని ఈ ప్రాంతాల్లో తిప్పేరంటే పెట్టెంతా మీ ఓట్లతోనే నిండిపోతుంది. ఆ ప్రయత్నం చేయండి"అని అతని అనుయాయులు అతన్ని ఊదరగొట్టసాగేరు.

గోపాల్రావుక్కూడా ఒకవేళ ఓడిపోతేనో అన్న అపనమ్మకం ఎలక్షన్స్ దగ్గర పడేకొలది బలపడటం ప్రారంభించింది.

అతను సంకోచాన్ని అవతలకి నెట్టి విజయేంద్రకి రింగ్ చేశాడు. ఆ టైమ్‌కి నిఖిలేశ్వరి ఆఫీసులో వుంది. ఆ విషయాన్ని నిర్ధారణ చేసుకొనే అతను కొడుక్కి ఫోన్ చేసేడు.

పి.ఎ. రిసీవరెత్తి 'హలో' అన్నాడు.

"నేను విజయేంద్ర తండ్రిని గోపాల్రావుని. విజయ్‌తో మాట్లాడాలి!" అన్నాడు గోపాల్రావు తన వరుస చెప్పుకొంటూ.

పి.ఎ. "అలాగే సర్! ఒక్క నిమిషం లైన్లోఉండండి. ఆయన మేకప్ రూమ్‌లో ఉన్నారు" అంటూ మేకప్ రూమ్‌లోని ఇంటర్‌కమ్‌లో విషయం చెప్పేడు.

"కనెక్షన్ ఇవ్వండి" అని రిసీవర్ అందుకొన్నాడు విజయేంద్ర.

"హలో! విజయేంద్ర స్పీకింగ్!" అన్న గొంతు వినగానే గోపాల్రావు గొంతులోకి ఎంతో మార్దవాన్ని కొని తెచ్చుకొని "బాబూ! నేను మీ నాన్నని!" అన్నాడాప్యాయంగా.

"ఎవరూ, గోపాల్రావుగారా! చెప్పండి!" అన్నాడు విజయేంద్ర తొణక్కుండా.

ఆ మాట రోహిణికార్తె ఎండల్లో మొహాన్న సలసలా మరిగే వేణ్ణీళ్లు కొట్టినట్లయింది గోపాల్రావుకి.

అయినా కార్యశూరులు పౌరుష పడకూ

<u>ఇంతవరకూ సాగినకథ -: **11**</u> కాంట్రాక్టరు గోపాలరావుతో వివాహమై మనస్పర్థలు కారణంగా విడిపోయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిఖిలేశ్వరి అనతికాలంలోనే బిజీ హీరో అయిన తన కొడుకు విజయేంద్ర విజయాలను చూసి మురిసిపోతుంటుంది. కుటుంబ పోషణాభారం మీదపడి నటిగా మారిన దమయంతి సుధీర్‌కు సినిమా ఛాన్సు ఇప్పిస్తుంది. తనతో నటిస్తున్న సుధీర్ దమయంతి మనసులో మెదుల్తుంటాడు. ఒకనాడు దమయంతికి ఫోన్‌చేసి తన హృదయాన్ని అర్పిస్తానంటాడు సుధీర్. మద్రాసులో పీయూష విజయేంద్రను కలుసుకుంటుంది.



నాపట్ల వహించేరు! మనిద్దరి మధ్య ఏమాత్రం అతకని ఆ అనుబంధం గురించి ఇక మీదట ఎప్పుడూ మాట్లాడుకోవద్దు మనం" అన్నాడు.

"మీ అమ్మ నీమీద నా నీడ కూడా పడనివ్వకుండా చేసింది. అందుకు నన్ను తప్పు పడుతున్నావా?" అన్నాడు గోపా ౹్రావు నిష్ఠూరంగా.

"సారీ! గోపాల్రావుగారూ! మా అమ్మ గురించి నాకు బాగా తెలుసు. ఆమెమీద ఎవరైనా చెడుగా చెబితే వాళ్లు నా కనీస సానుభూతి కూడ కోల్పోతారు. మీరొక నిజం తెలుసుకోండి ఫాదర్ యీజే ఫెయిత్ బట్ మదర్ ఈజే ఫ్యాక్ట్! తల్లే నాకు కనిపించే



ద్రదనే సిద్ధాంతాన్ని నమ్మినవాడయి చిరున వ్వుతో "నీతో పని పడింది బాబూ, కాదన వని నా నమ్మకం!" అన్నాడు.

"విషయం చెప్పండి."

"నీకు తెలిసే ఉంటుంది నేను ఎలక్ష న్‌లో పోటీ చేస్తున్న విషయం."

"పేపర్లో చూశాను." అన్నాడు విజ యేంద్ర.

"చూశావా, అదే! నాకక్కడ మంచి గుర్తింపే వుంది. కాని ఎందుకైనా మంచిది, ఒకసారి నీవీ నియోజకవర్గంలో తిరిగి నా తరపున ప్రచారం చేస్తే ఇక నాకే ధోకా వుండ దంటున్నారు. అందుకే నీవు కాదనవని...." అన్నాడు ఎంతో ఇదయి పోతున్నట్లుగా గోపా ల్రావు నసుగుతూ.

"సారీ, గోపాల్రావుగారూ! నేనా డర్టీ పాలిటిక్స్‌లో పార్టిసిపేట్ చెయ్యదలచుకోలేదు. నాకిష్టం వుండదు. ఇందాకే రాయుడుగారు కూండ రిక్వెస్ట్ చేసేరు. కాదని చెప్పేసేను" అన్నాడు విజయేంద్ర నిష్కర్షగా.

గోపాల్రావు అహం దెబ్బతింది ఆ జవాబు విని. అయినా కోపాన్ని గొంతులో నొక్కి పెట్టి "మీ అమ్మకి ఋణపడుతున్నావా?" అనడిగేడు.

"ఎదిగిన కొడుకుమీద ఆమె పెత్తనాలు చెయ్యదు. కేవలం ఇది నా అభిమతం మాత్రమే!"

"నేను నీ కన్నతండ్రిని! ఆ సానుభూతి కూడ నీకు లేకుండా చేసి పెంచిందా నీ తల్లి!" నిష్ఠూరంగా అన్నాడు గోపాల్రావు.

విజయేంద్ర హేళనగా నవ్వి "పదే, పదే అమ్మనెందుకు ఆడిపోసుకుంటారు! ఈ పాతి కేళ్లలో మీరెంతమాత్రం తండ్రి బాధ్యత

ప్రత్యక్ష దైవం. మీకు కావాల్సింది మీ గెలుపుకి నా గ్లామర్ తోడు కావడం. అదెంత మాత్రంకుదరదని మాత్రమే చెబుతున్నాను" అంటూ రిసీవర్ క్రెడిల్ చేసేడు విజయేంద్ర.

ఆ అవమానానికి గోపాలరావు పిడికిలి బిగిసింది ప్రతీకారంగా.

"చూస్తాను" అనుకొన్నాడు మనసు లోనే.

****

"మీరు రాయుడు తరపున కేన్వాసింగ్‌కి వెళ్లడం నాకెంత మాత్రం ఇష్టంలేదు. విజయేంద్రనికూడ అడిగేడట. అతను కూడ తిరిస్కరించేడు"అంది దమయంతి సుధీర్‌తో.

సుధీర్ చిన్నగా నవ్వి "ఇన్ని రోజులూ ఇంత టాలెంట్‌వున్నా నువ్వెందుకు పైకి రాలేదో నాకిప్పుడర్థమవుతోంది దమూ" అన్నాడు ఆమె బుగ్గని గిల్లుతూ.

దమయంతి అలుకగా అతని చేతిని తోసేసింది.

"ఆ కోపమే పనికి రాదు. విజయేంద్ర అన్నివిధాల ఎస్టాబ్లిష్ అయిన నటుడు. అతనికి ఇండస్ట్రీని శాసించే శక్తిఉంది. నేనింకా మొదటి మెట్టు మీదే వున్నాను. రాయుడు నాకు సినిమాలో మొదటిసారి ఛాన్సు ఇచ్చిన ప్రొడ్యూసర్. అతని తరపున ప్రజల్లోకి వెళ్తే నాకు గ్లామరు పెరగడంతో పాటు రాయుడి బ్యానర్ నా స్వంత మవుతుంది. రాయుడు ఏ మినిష్టరో అయితే మనకి పలుకుబడి కూడ పెరుగుతుంది. అలా ఎదగడానికి చాలా ఛాన్సులు ఉన్నాయనే నేనొప్పుకున్నాను." అన్నాడు సుధీర్ దమయంతికి నచ్చచెబుతున్న ధోరణిలో.

"అప్పుడే వ్యాపారధోరణిలో పడిపోయేరు మీరు. ఒకప్పుడు అతడు నన్నెంతగా అవమానించాడో మీకు తెలుసుగా! నేను మీదాన్నయినప్పుడు ఎలా అతనితో రాజీపడగల్గుతు

సూపర్‌హీరో

న్నారు?" అంది దమయంతి కినుకగా.

బదులుగా సుధీర్ పకపకా నవ్వేడు.

"ఈ ఫీల్డ్‌లో ఎవరికెవరు పర్మినెంటుగా శత్రువులు, మిత్రులు కారు దమూ! అన్నీ కమర్షియల్‌గా జరిగిపోతుంటాయి. నిన్న తిట్టుకొని తన్నుకొన్నంత పనిచేసిన వ్యక్తులు రేపు భుజాలమీద చేతులేసుకొని కనిపించి మనల్ని ఫూల్స్ చేస్తారు. పౌరుషం, ఆత్మాభిమానం మనం నడిచే దారిలో ముళ్ల లాంటివి. వాటిని ఎప్పటికప్పుడు భద్రంగా ఏరిపారేస్తూ ముందు కడుగెయ్యాలి!"

అతని మాటలకి తెల్లబోయినట్లు చూసింద దమయంతి.

"మీరు చాలా చిత్రంగా మాట్లాడుతున్నారు. అవే లేకపోతే ఇక మనిషి అన్న పదానికి అర్థం...."

"ష్! అర్థాలు, తాత్పర్యాలూ మనకొద్దు. నేను పైకొస్తే నీ వొచ్చినట్లే! ఎలక్షన్స్ కాగానే మనం పెళ్లి చేసేసుకొందాం. ఎన్నాళ్లు ఈ ఫీల్డ్‌లో అవస్థపడతావు. ఆ తర్వాత నా పిల్లల తల్లిగా నీకో పోర్ట్‌పోలియో ఖాయపరుస్తాను. ఏమంటావు?"

అంత కోపంలోనూ అతని మాటలకీ సిగ్గుపడింది దమయంతి.

కొన్ని విషయాల్లో అతనితో ఎంత మాత్రం కాంప్రమైజ్ కాలేను అనుకొనే దమయంతి అప్పటికే అతనితో గొంతు లోతు ప్రేమలో కూరుకుపోయింది. అతన్ని వదలి బ్రతకడమనేది దుస్సాధ్యమన్న విషయం ఆమె గ్రహింపుకొచ్చేసింది. ఆమె భుజమ్మీదుగా వచ్చిన అతని చేతిని పట్టుకొని "ఎన్నాళ్లు టూర్ చేస్తారో, మిమ్మల్ని చూడకుండా వుండలేను" అంది దమయంతి బాధగా.

ఆమె కళ్లలో అప్పటికే నిండుకొన్న నీళ్లు రప్పున జారి అతని చేతిమీద పడ్డాయి.

అతను కంగారుగా ఆమె చుబుకం ఎత్తి ఆమె కన్నీళ్లని తుడిచి "నేనేదో పరాయి దేశం వెళ్లిపోతున్నట్లేడుస్తావేంటి? అన్నట్లు నీ సోదరసోదరీ బృందం ఏరి?" అన్నాడు చుట్టూ చూస్తూ.

"జూ పార్కు కెళ్లేరు."

ఆమె జవాబు విని అతను హుషారుగా ఈలవేసి "మరీ గుడ్ న్యూస్ చెప్పవేంటి?" అన్నాడామెను గాఢంగా కౌగిలించుకొంటూ.

"ఛ! వదలండి!" అంది దమయంతి అతన్ని దూరంగా త్రోసి వెయ్యడానికి ప్రయత్నిస్తూ.

"నన్ను అలా త్రోసివేస్తే నువ్వే తర్వాత చాల బాధ పడాల్సివస్తుంది. మళ్లీ నేనెప్పటికొస్తానో! అంతవరకు మనం ఇద్దరం తలచుకొంటేనే మనసు మురిసిపోయే జ్ఞాపకాలని మిగుల్చుకుందాం!" సుధీర్ ఆమెని సుడిగాలిలా చుట్టేసి బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లేడు.

అతని బలం ముందు దమయంతి అశక్తురాలయిపోయింది.

"ఏయ్, ఏంటిది!" అంటూ గింజుకుంటూనే అతనికి లొంగిపోయింది.

ఆమె చెంపలమీద నుండి కన్నీళ్లు జారిపోతున్నాయి.


ఆమె లేచి కూర్చుని బట్టలు సవరించుకొంటూ "పెళ్లికి ముందు నేనెప్పుడూ ఇలా తొందరపడాలని అనుకోలేదు. కాని మీరు..." ఆమె వెక్కెక్కి ఏడుస్తుంటే అతను ఆమె కన్నీళ్లు తుడిచి "అరె! ఏదో ఘోరం జరిగిపోయినట్లు ఆ ఏడుపేంటి? మానసికంగా మనిద్దరం ఎప్పుడో ఒకటయి పోయేం. అప్పుడే మన పెళ్లి జరిగిపోయింది. అయినా నువ్వు ఫీలవుతున్నావు కాబట్టి నేను కాన్వాసింగ్ నుండి తిరిగి రాగానే మన పెళ్లి! మంగళ సూత్రం చేయించుకొంటావో, డైమండ్ రింగే కొంటావో అంతా నీ ఇష్టం! వచ్చి రాగానే నీ మెడలో తాళి కట్టడమే నా డ్యూటీ!" అన్నాడతను ఆమె బుగ్గపై ముద్దుపెట్టి.

బదులుగా ఆమె ఎంతో నమ్మకంగా అతని గుండెకి జారబడి నవ్వింది.

ఒకపక్క కన్నీరు కారుతుండగా ఆమె నవ్విన నవ్వు ఎండలో వాన కురిసినట్లనిపించింది సుధీర్‌కి. అతని రెండు చేతులూ ఆమెని గాఢంగా చుట్టుకొన్నాయి.

18

జీప్‌లో ఆఫీస్‌కు వెళ్తూ అప్రయత్నంగా నిఖిల పక్కకి చూసింది. ఊరంతా ఎలక్షన్ల కోలాహలంగా వుంది. ఊరంతా



దీపాలు, జెండాలు, అడుగడుగున మైక్‌లు, పాటలూ.... గందరగోళంగా ఉంది. గోపాల్రావు కూడా ఎలక్షన్స్‌లో నిలబడ్డాడని ఆమెకు తెలుసు. అయినా ఆవిడ ఆ విషయం గురించి ఎక్కువ ఆలోచించదలచుకోలేదు. తారసపడిన ప్రతి వ్యక్తిని మెట్లుగా అమర్చుకొని పైకి ఎగబ్రాకే అతని మనస్తత్వం గురించి ఆమెకు బాగా తెలుసు. విజయేంద్రని ప్రచారానికి రమ్మనడం, అతను తిప్పికొట్టడం విజయ్ చెప్పగా ఆమె విన్నది. తండ్రిని కలవడానికి వీల్లేదని ఆమె కొడుకుని ఏనాడూ శాసించి ఎరుగదు. నిజానికి కొడుకు తల్లిదండ్రుల ఇద్దరి ప్రేమానురాగాలమధ్య పెరిగితేనే ఆత్మ విశ్వాసంతో గొప్పవాడవుతాడని ఆమె ప్రగాఢ నమ్మకం. అందుకోసం రాజీపడి అతని దగ్గర కెళ్దామని కూడ ఆమె కొన్నిసార్లు అనుకొంది. కాని గోపాల్రావ్ అప్పటికే ఎంతో వ్యాపార పరంగా మారిపోయిన వైనాలు ఆమెకు తెలిసేయి. కొడుక్కి అతని గుణాలు వంటపట్టడం ఆమె కిష్టం లేదు. అందుకే ఆమె ఆ కోరికని అణచివేసింది. కాకపోతే విజయేంద్రకి అతనిపట్ల తాను ఎలాంటి ద్వేషాన్ని నూరిపోయలేదన్న నిజాన్ని అతను గ్రహించే స్థితిలో లేడన్నదే ఆమెకు బాధ కల్గించే విషయం. ఈ లోకంలో డబ్బుకి అమ్ముడుపోనిది ప్రేమ ఒక్కటేనని ప్రేమ మాత్రమే ప్రేమని కొనగలదని తన భర్తకి ఇంకా అనుభవం కాలేదన్న సంగతి ఆమె గ్రహించి నిర్లిప్తంగా నవ్వుకొంది.

ఆమె ఆలోచిస్తూనే గోడల వైపు చూసి స్థాణువైంది ఒక్క క్షణం.

అక్కడ ముకుళిత హస్తాలతో ప్రజల్ని ఓట్లు అడుగుతున్న గోపాల్రావు ఫొటోలు కాదు ఆమె ఆశ్చర్యానికి కారణం. ప్రక్కనే చేతులు జోడించిన విజయేంద్ర ఫొటోల్ని చూసి ఆమె ఆశ్చర్యచకితురాలయింది.

"ప్రముఖ కాంట్రాక్టర్, ప్రజాసేవకుడు అయిన నా తండ్రి గోపాల్రావుగారికి ఓటు చేసి గెలిపించండి. ఆయన గెలుపే నా గెలుపు" అన్న అక్షరాల్ని చూడగానే ఆమెలో ఎనలేని జుగుప్స చోటుచేసుకుంది. పాములా బుసకొట్టింది ఆమె అంతరంగం.


"డ్రైవర్! జీప్ త్వరగా ఇంటికి పోనివ్వు!" అంది ఆవేశంగా.

జీప్‌ని రివర్స్‌గేర్‌లో వెనక్కి తిప్పేడు డ్రైవర్.

క్షణాల్లో ట్రాఫిక్‌ని తప్పించుకొని జీప్ సర్రున వచ్చి ఇంటిముందాగింది.

అప్పుడే షూటింగ్‌కి బయల్దేరబోతున్న విజయేంద్ర తల్లినిచూసి ఆగిపోయి "ఏంటమ్మా!" అన్నాడు దగ్గరగా వస్తూ.

ఆమె చుట్టూ చూసింది. ప్రొడక్షన్ జనం వున్నారు చుట్టూ.



మనం మరిచిపోలేని మాస్టర్ వినాయక్!

మీకు కనిపిస్తున్న ఈ ఛాయా చిత్రం హిందీ, మరాఠీ చిత్రాల ద్వారా అఖండ యశస్సు నార్జించిన మాస్టర్ వినాయక్‌ది. నటుడిగా, రచయితగా, దర్శక- నిర్మాతగా అర్ధ శతాబ్దం క్రితం ఉన్నత శిఖరాలను అధిరోహించిన వాడీయన.

అధ్యాపక వృత్తి నుంచి తన సోదరుడి పిలుపుపై చిత్రసీమలోకి అడుగు పెట్టిన వినాయక్ 1932 సం. తొలి మరాఠీ భాషా శబ్ద చిత్రం "అయోధ్యా రాజా"లో ప్రధాన పాత్రధారణతో నటుడిగా జీవితం ఆరంభించి జలే నిషాని (32) మాయా మచ్ఛీంద్ర (32) సైరంధ్రి (33) మొదలగు చిత్రాలతో ప్రతిభావంతంగా నటించి ఆ నాటి సినీ ప్రేక్షకుల మన్ననలు పొందాడు.

1934 సం. విలాసీ ఈశ్వర్ మరాఠీ చిత్రానికి తొలిసారి దర్శకత్వం వహించాడు. తర్వాత స్వంత చిత్ర నిర్మాణ సంస్థను కూడా స్థాపించి నటుడిగా, రచయితగా, నిర్మాత, దర్శకుడిగా బాధ్యతలు నిర్వహించి అన్నిరంగాల్లో తన ప్రతిభను చాటి శభాష్ అనిపించుకున్నాడు.

"ఛాయా" చిత్రం తనకు గొప్ప పేరు ప్రతిష్ఠ లార్జించి పెట్టింది. అందులోదే పై ఛాయా చిత్రం.

మరాఠీ నవలలకు చిత్ర రూపం కల్పించేవాడు. తన ప్రతీ చిత్రానికి స్క్రిప్ట్ పని జాగ్రత్తగా చూసుకునేవాడు.

బ్రహ్మచారి (38) అర్ధాంగి (40) చిత్రాలు విశేష ఆదరణ పొందాయి.

ఈ నాటి మహాగాయని లతా మంగేష్కర్‌ని తొలుత వినాయక్ ఆదరించి, అభిమానించి చిత్రసీమకు బాల నటిగా పరిచయం చేశాడు.

ఒకనాటి బాలనటి, నిన్నటి కథానాయికి నందా ఈయన కూతురే. భారత దేశంలో గొప్ప నటుడిగా, దర్శకుడిగా కీర్తి పొంది 1945 సం. ప్రాంతాల్లో దివంగతుడైన మాస్టర్ వినాయక్ స్మృతి చిహ్నంగా బొంబాయిలో ఒక పేటను "వినాయక్ మార్గ్" అని పేరు పెట్టి ఆయన్ను చిరస్మరణీయం గావించడం ముదావహం!

వి. శాంతారామ్ ద్వారా పరిచయమైన వినాయక్ ఆయనకు స్వంత సోదరుడే. శాంతారామ్ ఐదుగురు సోదరులు ఆ కాలంలోనే చిత్ర లోకంలో ప్రసిద్ధులుగా వెలుగొందడం చెప్పుకోదగ్గ విషయం!

నాటి చిత్రాల ద్వారా వినాయక్ పాత ప్రేక్షకులకు స్మరణీయుడు.

– ఆరిపాక సూరిబాబు

సూపర్ హీరో

"ఒక్కసారి లోపలికొస్తావా విజయ్!" అంది నెమ్మదిగా.

విజయేంద్ర కంగారు వణచుకొంటూ తల్లి ననుసరించేడు.

లోనికి రాగానే ఆమె బ్యాగ్ బల్లమీద పెడుతూ "నీ ఫొటోని గోపాల్రావ్‌గారి ప్రచారానికి ఉపయోగించుకోవడానికి నువ్వు సమ్మతించావా విజయ్!" అంది మెల్లిగా. అయినా ఆమె కంఠం సన్నగా వణికింది.

అతను తల్లివైపు చిత్రంగా చూసి "లేదే! నేను ఆనాడే చెప్పేను కదా! నేనే విధమైన ప్రచారానికి లోనుకానని!" అన్నాడు.

ఆమె తలపంకించి "నా అనుమానమే నిజమైంది. అతనికి నీతి లేదు. నీ గ్లామర్‌ని ఉపయోగించుకొని పదవి సంపాదించాలని అతని ఆరాటం. ఊరంతా తన ఫొటోతో నీ ఫోటో కలిపిన పోస్టర్లు అంటించేడు. ఇంతవరకు నీ తండ్రి పేరుని ఎన్నడూ నువ్వు బాహాటంగా ప్రెస్‌కి చెప్పలేదు. ఈరోజు గోడలనిండా నీ తండ్రిగా అతని పేరు మార్మోగుతుంది" అంది బాధగా.

విజయేంద్ర కళ్లు అవమానంతో ఎర్రబడ్డాయి.

అతనింతకి తెగిస్తాడనుకోలేదు.

"ఇప్పుడే అంతు తేలుస్తానుండమ్మా!" అంటూ అతను రిసీవర్ అందుకోబోతుంటే ఆమె కొడుకు చేతిని పట్టుకొని "అతన్ని అడిగినందువలన ప్రయోజనం ఏమీ ఉండదు. నా నోటీస్‌లో పెట్టకుండా ఎవరో చేసేరని కుంటి సాకులు చెబుతాడు. మాటకి మాట పెరగడం కన్నా ముందీ మురికి పాలిటిక్స్‌కి దూరంగా వుండే విధానం చూడు!"అంది.

"ఏం చేయను?"

"నీకు నిజంగా గోపాల్రావుగారి తరపున ప్రచారం ఇష్టం లేదు కదూ!" తల్లి ప్రశ్నకి తెల్లడిల్లినట్లు చూశాడు విజయేంద్ర.

"నువ్వు నన్ను అనుమానిస్తున్నావా అమ్మా!" అన్నాడు బాధగా.

"అదికాదు విజయ్! గోపాల్రావుగారికి నాకు పడకపోవచ్చు. అతనిమీద కక్ష సాధింపు చర్యల్ని తీసుకోవాలని కూడా నేను భావించడంలేదు. ఎటొచ్చీ నీకు నీవుగా సహకరిస్తే నాకెలాంటి కోపం కూడా లేదు. నా మనస్పర్థలు ఎలా వున్నా అతను నిన్ను కన్న తండ్రే! ఆ నిజం కాదనే శక్తి కూడా నాకు లేదు. కాని ఎటొచ్చీ రాజకీయాల్ని ఇష్టపడని నిన్ను నీ అంగీకారం లేకుండా వాడుకోవడమేనాకు కోపాన్ని తెప్పిస్తోంది. ఆ అధికారమే నేను భరించలేనిది!" అందామె ఎంతో ఆవేశంగా.

"అతను నన్ను కనగానే సరిపోలేదు. ఏ రోజూ అతను తండ్రిగా వచ్చి నన్ను ఏ స్కూల్లో కూడ కలుసుకోలేదు. ఏ పుట్టిన రోజుకీ కనీసం ఫోన్‌లోనన్నా ఆశీర్వదించలేదు.నాకు బాగా గుర్తుంది. నా పదకొండవ సంవత్సరంలో నాకు సీరియస్‌గా జబ్బు చేసింది. నన్ను హాస్పిటల్లో జాయిన్ చేసి రోజుల తరబడి నువ్వు ఏడుస్తూ నా పక్కనే కూర్చున్నావు. అప్పుడు నువ్వు రాజీ పడి పక్కింటి అంకుల్ చే, నాన్నకి... సారీ.... గోపాల్రావ్‌గారికి కబురు చేశేవు. డబ్బుకోసం ఈ వేషాలు వేస్తున్నట్లుంది. నేను రావని కబురు చేశాడా పెద్దమనిషి! ఆ రోజు నుండే అతన్ని నేను పేరు పెట్టి పిలవడానికి నిర్ణయించుకొన్నాను. నాకీ ప్రపంచంలో వున్న అనుబంధం ఒకే ఒకటి. ఆమె నా కన్న తల్లి! తల్లయినా తండ్రయినా, దైవమయినా అన్నీ నేను నా తల్లిలోనే చూసుకొంటున్నాను."అన్నాడు విజయేంద్ర స్థిరంగా.

నిఖిలేశ్వరి కొడుకువైపు ఆశ్చర్యంగా చూసి "ఆ సంగతులు నీకు గుర్తున్నాయా విజయ్!"అంది.

"నే నే సంఘటనా మరచిపోలేదమ్మా! నువ్వు ఆఫీసుకి వెళ్లు. నేను మిగతా సంగతులు చూసుకుంటాను."అనునయంగా తల్లి భుజాలమీద చేతులుంచి అన్నాడు.

"నాకు భయంగా వుందిరా విజయ్! నువ్వేం గొడవపడవు కదా!" అంది నిఖిల ఆందోళనగా కొడుకు వైపు చూస్తూ.

"ఆ అలవాటు నాకు లేదమ్మా!"

నిఖిల సంశయంగా కొడుకువైపుచూసింది.


విజయేంద్ర నవ్వుతూ "నన్ను నమ్మలేకపోతున్నావా?"అన్నాడు.

నిఖిల చిన్నగా నవ్వి "సరే! జాగ్రత్త మరి!" అంటూ వెళ్లి జీప్ ఎక్కింది.

తల్లి వెళ్లగానే విజయేంద్ర పి.ఏ.ని పిలిచి "నేను భైరవిలో వుంటాను. అన్ని న్యూస్ పేపర్‌వాళ్లని ప్రెస్‌మీట్ వుంది. భైరవికి రమ్మనమన్నానని ఫోన్ చెయ్యండి. అర్జెంటు!" కారు ఎక్కేడు.

అతని కారు కదలగానే పి.ఏ. ప్రసాద్ ఫోను చెయ్యడానికి ఆఫీస్ రూమ్‌లోకి పరిగెత్తేడు గబగబా.

(ఇంకా వుంది)



ఆపరేషన్ల మీద ఆపరేషన్లు....!

ఆపరేషన్లు యిప్పుడు సర్వసాధారణమైపోయినా కొంత మంది అవంటేనే భయపడి (పారి)పోతారు. కాని చిన్నారి చిరుప్రాయంలోనే ఒక పాప 20 ఆపరేషన్లు చేయించుకుందంటే ఎవరైనా నమ్ముతారా? నమ్మి తీరాల్సిందే.


ఇంగ్లండ్‌లోని వేల్స్‌కు చెందిన కేలీ గ్రిఫిల్స్ అనే పసిపాప పుట్టిన పన్నెండు గంటల్లోనే పెద్దాపరేషన్‌కు గురైందట. మల ద్వారం లేని ఈ పాప శరీరంపై తొలిసారిగా కత్తిగాటు పడింది. మూత్రం పోవటానికి కూడా రంధ్రం చేసి గొట్టం అమర్చారట.

పాప కిడ్నీలలో ఒకటి పని చేయటం లేదని తెలిసి మళ్ళీ ఆ పాపకు ఆపరేషన్ చేశారు.

కాళ్ల పెరుగుదల మామూలుగా వుండాలని చెప్పి తొడల వరకు 'బ్రూఫ్ స్టిక్స్'ను డాక్టర్లు అమర్చారుగాని మూడు వారాలు వుంచినా ఫలితం లేకపోవడంతో కాళ్లూ, తొడలకు ఆపరేషన్ చేశారు.

సరే యికనైనా ఆ పాప కులాసాగా నవ్వుతూ ఆడుకుంటుందని ఊహించిన తల్లిదండ్రులకు ఒకనాడు ఆ పాప రక్తం కక్కుకోవటం కంటపడిందట. అంతే.... బేజారెత్తి డాక్టర్ల దగ్గరికి పరుగు తీస్తే కంఠనాళాలు తెగాయని తేల్చారు. ఒంటి నిండా యిన్ని ఆపరేషన్లు జరిగిన ఆ పాప ధమనులు-సిరలు దొరక్కపోవటంతో గుండె వద్ద రంధ్రం చేసి 'డ్రిప్' ఏర్పాటు చేశారు. ఆ తర్వాత దీని పుణ్యమా అని ఐదాపరేషన్లు జరపాల్సి వచ్చిందట. ఇలా ఎప్పటికప్పుడు మృత్యువుతో ఆటలాడుకుంటున్న ఈ పాప యిప్పటి వరకు 20 ఆపరేషన్లు చేయించుకొని నాలుగో యేడులోకి ప్రవేశించింది.

ఈ పాప వ్యవహారం చూస్తుంటే ఆపరేషన్లు చేయించుకుంటూ జీవించమని దేవుడు యీమె నుదుటన వ్రాశాడేమో! అనిపిస్తోంది! ఇకనైనా ఈ ఆపరేషన్లు ఆ పాపను వదిలిపెడతాయో! లేదో! 'మే గాడ్ బ్లెస్ హర్!'



ధర హెచ్చుటు తగ్గుట కొరకే-

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్టుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ 'పూర్తి' చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

23-4-'90లోగా అందేలాగ రిపార్టీలు పంపించాలి!

టిట్ ఫర్ టాట్ - 47 ఫలితాలు

"ఎయిర్ బస్సెక్కుదాం? హనీమూన్ తిరుగుదాం!"

* రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"జాన్ హైతో జహాన్ హై" కాబట్టి పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని వెళ్లి వంట చెయ్యండి!!

- గుబ్బల కాంచనకుమారి (బరూచ్)

* రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"అలాంటి అపశకునం మాటలు మాట్లాడకూడదు డియర్! తథాస్తు దేవతలుంటారు!"

- కుమారి కుంతల (పర్లిపాడు)

మరికొన్ని వాగ్బాణాలు

"అది సరేనండీ! లైఫ్ ఇన్సూర్ చేయించారా?"

కె. స్టాన్లీ (రాజమండ్రి) డి. నాగలక్ష్మి (ప్రకాశవనకాలనీ)

"ఇన్సూరెన్స్ వాళ్లిచ్చే సొమ్ముల కాశపడమాక. అంత్యక్రియలకు శవంకూడా దొరకదు."


ఎస్. వి. పద్మ (గవరకంచరపాలెం)

'ప్రాణాల్తోనా! ప్రాణాల్లేకుండానా!'


దగాని సుధ (గండిగుంట)

లక్కీ పేర్లు

ఎ. వి. నరసింహారావు (రెంటచింతల), బి. ఐశ్వర్యకుమార్ (రాజమండ్రి), జి. యు. ఎం. నాగేంద్రన్ (తణుకు) జి. ఎం. వి. రత్నాజీబాబు (నర్సాపూర్), బి. సత్యనారాయణ (యానాం), సురేష్‌కుమార్ (సూళ్ళూరుపేట), జి. శ్రీనివాసరావు (పూనే), శక్తినాథ్ (బాపట్ల), పి. రూపవతి (పార్వతీపురం), పి. వెంకటలక్ష్మి (విజయవాడ), వి. ఎల్. కందుకూరి (పిఠాపురం), జి. శ్రీనివాసమూర్తి (హిందూపురం).



తానా ఆంధ్రసచిత్రవారపత్రికల సంయుక్త సాహితీసంబరం పోటీలో బహుమతి పొందిన కథ



Illustrated by CHALAM

-అవధానుల సుధాకర రావు

అతను-ఆమె....
ఇద్దరూ 'టీనేజ్' వయసు వాళ్ళే.
వెరసి-వారిద్దరూ ప్రేమికులు.

ఒకరి మీదొకరికి యిష్టం బాగా పెరిగిపోయి, 'పెళ్ళి'తో తమ అనుబంధాన్ని శాశ్వతం చేసుకోవాలనుకున్నారు.

కాని, పెద్ద వాళ్ళు అంత తేలిగ్గా ఒప్పుకుంటారా? పైగా-నింగి, నేలా కడు దూరం- మన ఇద్దరి కలయిక విడ్డూరం అన్న రీతిగానే, ఆ అబ్బాయి శ్రీమంతుల కుటుంబానికి చెందితే-అమ్మాయి సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించింది.

ఎన్నో అంతరాలు....ఎన్నటికీ కలవని సమాంతర రేఖల్లాంటి ఆ రెండు కుటుంబాల మధ్య 'వియ్యం' కాదు కదా- కయ్యానికైనా వీల్లేని పరిస్థితి.

అయితే ఆ ప్రేమికులు అంత తేలిగ్గా తమ వైఫల్యాన్ని ఒప్పుకుంటారా?

మొండికెత్తారు. "పెళ్ళి లేకుంటే చావు".....ఈ రెండిట్లో మాకే దారి చూపుతారు? అంటూ తమ తమ పెద్దలకి అల్టిమేటం ఇచ్చారు.

చివరికి పెద్దలు సరేననక తప్పలేదు.

కూతురి బలవంతం మీద, అక్కడ ఏ అవమానం ఎదురవుతుందోనని భయపడుతూనే, మధ్యవర్తిని వెంటబెట్టుకుని బయల్దేరాడు ఆడపిల్ల తండ్రి.

గొప్పింటి కోడలు గురించి కలలు కన్న అబ్బాయి జనకుడు-"లక్షణమైన మా అబ్బాయిని అల్లుడిగా పొందాలంటే కనీసం లక్ష రూపాయల కట్నమివ్వాలి..." అని మొదటి షరతు విధించేసరికి, ఆడపిల్ల తండ్రి బేజారెత్తి, వాపసొచ్చేశాడు.

ఆ సాయంత్రం పార్కులో, అమ్మాయి చేత కసిరికొట్టబడిన అబ్బాయి దూకుడుగా, ఇంటికొచ్చేసి, తండ్రి మీద చిటపటలాడేడు. ఫలితంగా కన్యాదాత గార్కి మళ్ళీ కబురు వెళ్ళింది.

కట్నం, కానుకల విషయంలో ఈమారు చిన్న అభిప్రాయ భేదం తలెత్తింది.

ఇలా మరో రెండుసార్లు ప్రతిష్టంభన ఏర్పడి-చివరికి ప్రేమికులిద్దరూ చాలా ఘాటుగా తమ తల్లిదండ్రుల్ని బెదిరించేసరికి-వాళ్ళకి 'కళ్యాణమస్తు' అనక తప్పలేదు.

పెళ్ళి తమ స్వగ్రామమైన 'చిట్యాల'లో జరగాలని ఆడపిల్ల తండ్రి కోరాడు.

వరుడి తండ్రి అందుకొప్పుకుంటూ-స్పెషల్ బస్సు ఏర్పాటు చేసుకొని, ఆ ఖర్చు చెరిసగం భరిద్దామని ప్రతిపాదించేడు. ఒప్పుకున్నాడు అమ్మాయి తండ్రి.

రాత్రి ఎనిమిది గంటల ఏభై నిముషాలకు నిర్ణయించబడిన దివ్యమైన ముహూర్తంలో- నిర్విఘ్నంగా ఆ శుభకార్యం కాస్తా జరిగిపోయింది.

దంపతుల మీద అక్షింతలు వర్షం కురిసింది. జంట చూడముచ్చటగా ఉందని అందరూ మెచ్చుకున్నారు.

మిగతా కార్యక్రమాలు తాపీగా జరుగుతున్నాయి.

గంట, రెండు గంటలు గడుస్తున్నా- ఇంకా భోజనాల హడావుడే లేదు. లోపల ఆకలి విజృంభించేస్తోంది అందరికీ.

అబ్బాయి తండ్రి అసహనంగా-దూర్వాసుడిలా ధుమధుమ లాడుతూ వెళ్ళాడు వియ్యంకుడి వద్దకు.

"ఏవిటయ్యా ఇది? నీకు మంచి, మర్యాదా తెలీదా?" అంటూ రంకెలు లంకించుకున్నాడు.

"ఏం జరిగింది బావగారూ.....?" మహా వినయంగా అడిగేడాయనగారు.

"ఏం నంగనాచివయ్యా! ఆకల్లు... ఏవీ విస్తళ్లు....? భోజనాలు పెట్టించమని దేబిరించి అడగాలా?"

"అవసరం లేదు బావగారూ! అయిపోయింది. ఇక్కడే వడ్డించేస్తున్నారు."

"ఏవిటి....ఇంత చిన్న గదిలోనా?"

"అవును బావగారూ! మొత్తం ఎంత మందిమి-మీరు ముగ్గురు-మేం ముగ్గురం... అరడజను మందికి ఈ గది సరిపోదా...?" అమాయకంగా అన్నాడు.

"నాతో పరాచికాలా? అవతల పందిట్లో ఉన్న జనం సంగతేవిటి...?" కోపంగా అన్నాడు.

"నాకు సంబంధం లేదు. చూడండి బావగారూ! మీ గొప్పతనం చాటుకోడానికి రెండు బస్సుల్నిండా ఎక్కడెక్కడి జనాన్ని పోగేసుకు తెస్తే-వాళ్ళందరికీ విందులు చెయ్యడానికి నేనేం వశి

"అగ్రిమెంట్" మినీ కథా రచయిత శ్రీ అవధానుల సుధాకరరావు తమ గురించి పరిచయం చేసుకుంటూ -



మూడేళ్ల క్రిందటే మూడు దశాబ్దాల వయసుని పూర్తి చేసుకున్నాను. 70 కథలు, 2 నవలలు సాహితీ ప్రపంచానికి సమర్పించుకున్న నాకు , నా 'మాతృ సంస్థ' అందించిన యీ బహుమతి - ఓ మధురానుభూతి !

కళా ప్రక్రియ యేదైనా - దానికి ప్రయోజనం వుండితీరాలి. అంతేకాదు. అది జీవితానికి అద్దంపట్టి, వాస్తవికతను కూడా ప్రతిబింబించాలి. సంపాదకవర్గానికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు అంటున్నారు.

ష్టుడ్ని కాను...." అంటూ జేబులోంచి ఓ కాగితం బయటకు తీసాడు.

"ఏమిటది....?"

"మీ పరదా కొర్ది రాయించి, మీరు స్వయంగా సంతకం చేసిన అగ్రిమెంట్ పత్రం-ముహూర్తాల రోజు మీరేం అన్నారు? నేను పక్కా బిజినెస్ మనిషిని. ఖచ్చితంగా మాట ప్రకారం జరిగిపోవాలి అంతా. కావాలంటే కాయితం రాసుకో. సంతకం చేస్తా...అన్నారు. ఒకసారి దీన్ని చదువుకొని, ఆపైన నా మీదకు యుద్ధానికి రండి...." అంటూ కాగితం చేతిలో పెట్టాడు.

'జమీందారు'గా పిలవబడే అబ్బాయి తండ్రి ఒప్పందంలో ఉన్న ప్రకారం అమలు జరిగిన నాలుగు అంశాల్ని చూసి, తెల్ల ముఖం వేశాడు.

"1. అర లక్షకట్నం. 2. స్కూటర్. 3. కలర్ టి.వి. 4. పెళ్ళి ఘనంగా-గొప్ప డెకరేషన్‌తో, ఆర్భాటంగా జరిపించడం..."

అందులో భోజనాల ప్రస్తావన ఎక్కడా లేదు మరి.

○

బహుమతి పొందిన కవిత

'ఉత్త' మనిషి!

గడిచాయి
నిండు నూరేళ్లు నేటికి
కోస్తావు
ఒక కేకును
నేను నీవైతే....
కాని
నా సమాధి పునాదులపై
ఒక సౌధం నిర్మించాలని
ఈనాడే తెలిపావు
నీ నిర్ణయం
నన్ను కూల్చమని!
ఏమంటే
నిండాయి నూరేళ్లు నాకు
మరిచావు
ఎండలో వానలో
సుఖంలో, దుఃఖంలో
విందులకు, వినోదాలకు
నా నీడను గడిపిన క్షణాలు!
విస్మరించావు
నాఛాయలో
నువ్వేసిన పై ఎత్తులు
నువ్వు పన్నిన కుతంత్రాలు
నీ రహస్యాలు-ఎన్నో అన్నీ
నాకు, నా వాళ్లకు తెలుసు సుమా!
కాని నా వాళ్లు
నీలా, నీ వాళ్లలా
పగపట్టరు, ప్రతీకారం తీర్చుకోరు !
అయినా
తప్పించుకోలేవు
భగవంతుని న్యాయస్థానంలో
నీకు విధించబడే శిక్ష
నన్ను నరికి నేలకూల్చినందుకు-
ఒక్కమాట గమనించు
బ్రతికున్నా చచ్చినా నేనొక మహావృక్షాన్ని
నువ్వు మాత్రం ఎప్పటికి "వట్టి మనిషివే!"

-లక్ష్మీ కమలాకర్




"ఉత్తమనిషి"

శ్రీమతి లక్ష్మి కమలాకర్ కవితా రచయిత్రి. లా డిగ్రీ పుచ్చుకున్నా శ్రీవారు ఆర్మీలో డాక్టరుగా పని చేస్తున్నందువల్ల వూరికె వుండటం యిష్టంలేక వుపాధ్యాయినిగా పని చేస్తున్నారు.

"గత ఎనిమిది ఏళ్ళుగా వివిధ ఆంగ్ల, దిన, వార, మాసపత్రికలలో అనేక అంశాలపై వ్యాసాలు ప్రచురింపబడుతున్నాయి. అయితే తెలుగులో తొలి ప్రయత్నం దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో పాల్గొనడం. 1984కి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆ వ్యాసానికి బహుమతి ఇచ్చి ప్రోత్సహించడం. ఆ తర్వాత ఆంధ్రపత్రిక దినపత్రికలో చాలా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఒక ప్రముఖ పత్రిక సినిమా కథల పోటీలో "ఎదురు చూడని ఉదయం" అను స్వీయ రచన బహుమతి పొందింది. 89లో కలువబాల నిర్వహించిన "అందంగా అంటే ఎలా వుండాలి" అను అంశంపై వ్యాస రచన పోటీలో ద్వితీయ బహుమతి లభించింది.

అయితే మొత్తం మీద తెలుగులో వ్రాయాలన్న తహతహ కొద్దీ చేసిన ప్రయత్నాలు ఎక్కువ. పొందిన విజయాలు తక్కువ. అయినా అప్పుడప్పుడు మీలాంటి వారు అందించే ప్రోత్సాహం నా కలం కదిలేటట్టు చేస్తోంది" అంటున్నారు.

సోడాబుడ్డి రోయ్!



బహుమతి పొందిన కథ

ఉద్యోగంలో చేరిన పదేళ్ల తర్వాత ట్రాన్స్‌ఫర్ అయ్యి మరలా విజయవాడ వచ్చాను.

ఎందుకో నేను చదివిన కాలేజీని చూడాలనిపించింది. గవర్నమెంట్ కాలేజీలో డిగ్రీ చదువూ, ఆటలూ అన్నీ మొన్న మొన్ననే జరిగినట్లు యింకా కళ్లముందు కదులాడుతూనే ఉన్నాయి.

కాలేజీవైపు నడుచుకుంటూ బయలుదేరాను. మెయిన్ గేటు దగ్గరికి వచ్చే సరికి క్లాసులు వదిలిపెట్టినట్లున్నారు అమ్మాయిలు, అబ్బాయిలు గుంపులు గుంపులుగా బయటికి వస్తున్నారు.

క్యాంపస్ అంతా ఒక్కసారి ఉల్లాసంగా, సందడిగా మారిపోయింది. స్కూటర్లు, మోటార్ బైక్‌లమీద అమ్మాయిల పక్కనుంచి వేగంగా దూసుకుపోతూ అబ్బాయిలు, రంగు రంగుల డ్రెస్సులలో, ఉత్సాహం అంతా మాలోనే వుంది అన్నట్లు అమ్మాయిలు, అన్నీ అలాగే ఉన్నాయి. మా రోజులలోలాగే వుంది అంతా....!

"ఒరేయ్, రేపు బుక్స్ తెచ్చుకోకండి. మనం మ్యాట్నీకి వెళ్ళాలి" నా పక్కనుంచే వెడుతూ ఒక అబ్బాయి దూరంగా ఉన్న ఫ్రెండ్స్‌తోటి అరిచి చెప్తున్నాడు.

నవ్వుకున్నాను.

మాకన్నా ఒక స్టెప్ ముందున్నారన్న మాట. అప్రయత్నంగానే నా ఆలోచనలు గతంలోకి పరుగెత్తాయి.

మా బ్యాచ్ అంటే కాలేజీలో మంచి గుర్తింపు వుండేది. నేనూ, రఘు, రెడ్డి, మల్లి, శ్రీనివాస్ ఎప్పుడూ ఒకే బ్యాచ్‌గా తిరిగేవాళ్ళం! రఘు యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ టీమ్‌కి అప్పట్లో కేప్టెన్. రెడ్డి కాలేజీ స్టూడెంట్ యూనియన్ సెక్రటరీనేకాదు మంచి ఫుట్‌బాల్ ప్లేయర్ కూడా. కాలేజీలో హ్యాండ్‌సమ్ బోయ్ అని మల్లిగాడిని అందరూ అంటుండేవారు. నేనూ, శ్రీనివాస్ చదువు విషయంలో ఎప్పుడూ పోటీ పడుతుండేవారం. యూనివర్సిటీ ర్యాంకు మా ఇద్దరినీ దాటి బయటికి పోకూడదని పట్టుదలగా చదువుతూవుండేవాళ్ళం.

మా బ్యాచ్ ఆరోజు క్లాసులోకి వెళ్ళే సరికి అమ్మాయిలు, అబ్బాయిలు ఒక గుంపుగా చేరి చాలా సీరియస్‌గా చర్చించుకుంటున్నారు, రాబోయే కొత్త ఇంగ్లీష్ లెక్చరర్‌కి ఏం పేరు పెట్టాలా అని.

'ఆయన చాలా పొడుగ్గా ఉంటాడుట. కొంగ అని పెడదాం' ఒక అమ్మాయి ప్రపోజ్ చేసింది.

'ఛా! అది అవుట్ ఆఫ్ ఫ్యాషన్. నిప్పుకోడి అని పెడదాం' అప్పుడే క్లాసులోకి వచ్చిన రెడ్డి సజెస్ట్ చేశాడు.

"చూద్దాం, చూద్దాం. ముందు ఆయన్ని రానీయండి" పేర్లు పెట్టే ప్రోగ్రామ్‌ని నేను తాత్కాలికంగా పోస్ట్‌పోన్ చేశాను.

ఇంతలో క్రొత్త ఇంగ్లీష్ లెక్చరర్ క్లాస్‌లోకి రానే వచ్చారు.

వస్తూనే మా అందరికేసి చూసి, 'నేను చెప్పే పాఠంలో ప్రతి ముక్కా మీరు అర్థం చేసుకుంటూ వినాలి. ఎక్కడన్నా సందేహం వస్తే వెంటనే అడగండి' అని. 'ది హెలెన్ ఆఫ్ ట్రాయ్'చెప్పడం మొదలుపెట్టారు.

'హెలెన్. ది నేమ్ ఆఫ్ బ్యూటీ' అంటూ పాఠం మొదలుపెట్టి, ఒక్కక్షణం ఆగి 'నేను వర్ణిస్తున్న హెలెన్ రూపాన్ని మీ కళ్ళముందు ఊహించుకోండి. ఎంత అందంగా కన్పిస్తుందో' అన్నారు.

'అద్భుతంగా ఉంది సార్! మాకయితే మీసాలుకూడా కన్పిస్తున్నాయి' వెనకాలనుంచి ఎవరో అమ్మాయి అరిచింది. అంతే క్లాసంతా నవ్వులు.

'ఎవరు? ఎవరది? అయి కాంట్



"సోడాబుడ్డిరోయ్" మినీ కథా రచయిత శ్రీ ఎన్. మురళీకృష్ణ.

"నేను బి.ఎస్.సి.డిగ్రీ 1989 లో నాగార్జున యూనివర్శిటీ నుండి పొంది, ప్రస్తుతం ఆంధ్రా యూనివర్శిటీలో ఎమ్.ఎస్.సి. ఫిజిక్స్ ప్రథమ సంవత్సరంలో ఉన్నాను. క్విజ్‌లు, డిబేటింగ్, వక్తృత్వం అంటే నాకు చాలా ఆసక్తి. అప్పుడప్పుడు కవితలు వ్రాయడం హాబీ. ఇండియన్ సివిల్ సర్వీసెస్‌కి సెలక్ట్ కావటం నా ధ్యేయం" అని ప్రకటిస్తున్నారు.

టాలరేట్ సచ్ థింగ్స్, ఎవరన్నారో ముందుకు రండి' లెక్చరర్ అరిచారు.

క్లాసంతా నిశ్శబ్దంగా అయిపోయింది.

అందరికేసి కోపంగా చూస్తూ లెక్చరర్ బయటకి వెళ్ళిపోయారు. అప్పటివరకూ ఊపిరి బిగవట్టుకుని కూర్చున్న క్లాసంతా ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నాం.

'ఎవరది? ఎవరు అలా అరిచారు?' శ్రీనివాస్ అమ్మాయిలవేపు తిరిగి అడిగాడు సీరియస్‌గా.

'నేనే గురూ! కాస్త గొంతు మార్చా' వెనక బెంచీలోంచి మళ్ళీ చెప్పాడు. అంతే, క్లాసంతా మళ్ళీ గొల్లుమంది.

'మాస్టారూ! మిమ్మల్నే' ఎవరో పిలవడంతో ఆలోచనలు చెదిరి పక్కకి చూశాను. దళసరి కళ్ళద్దాలు, చేతిలో టెక్స్ట్ బుక్స్, లెక్చరర్ అనుకుంటా అక్కడ నిల్చున్నాడు.

'గుర్తువట్టావా?' నవ్వుతూ అడిగాడు నన్ను.

'మీరు...నువ్వు శ్రీనివాస్‌వి కదూ?' గుర్తువట్టడానికి ప్రయత్నిస్తూ అనుమానంగా అడిగాను ఆ లెక్చరర్‌ని.

'అవున్రా నేనే!' ఆనందంగా నన్ను కౌగలించుకున్నాడు.

'ఏం చేస్తున్నావురా! కాలేజీ డేస్ తర్వాత నువ్వు కన్పించలేదు' అడిగాడు.

నేను సమాధానం చెప్పేలోపల ఎవడో కుర్రాడు దూరంగా ఉన్న కుర్రాళ్ళ గుంపులోంచి 'సోడాబుడ్డిరోయ్' అని అరిచాడు

ప్రశ్నార్థకంగా చూశాను శ్రీనివాస్‌ని

'నన్నేరా, నా కళ్ళద్దాలు చూశావ్‌గా. అది వాళ్ళు పెట్టిన 'పేరు' చాలా మామూలుగా నవ్వుతూ చెప్పాడు.

'స్కౌండ్రల్స్! ఇలాంటివాళ్ళని డిబార్ చేయించాలి' అన్నాను.

'మనం మాత్రం ఆ రోజుల్లో చేసింది ఇదేకదూ? మనల్ని డిబార్ చేశారా' వాడే అన్నాడు. అని, ముందుకు నడవడం ప్రారంభించాడు!

'ఆఫ్‌కోర్స్! నిజమే!' అంటూ నేనూ వాడితోపాటే నడక సాగించాను-

'ఇదేదో కొత్త శాల్తీ కాబోలు' అని అనుకుంటున్న విద్యార్థుల మాటలు నా చెవుల్లో పడ్డాయి. ○

బహుమతి పొందిన కవిత

బహూపరాక్! బహూపరాక్!!

ఈదేశం...
మాకేమిచ్చిందని ప్రశ్నించబడుతున్నా
నీకే చచ్చిందని పదిమంది తిడుతున్నా
సర్కారొద్దని వాళ్లెవరో 'గన్ను' పట్టుకుంటున్నా
ఉమ్మడి ఇంటిని వీళ్లెవరో చీలగొట్టమంటున్నా
వాళ్లలో నువ్వూ ఒకడివి కాకోయ్!
పాలుతాగి తల్లిరొమ్ము గుద్దకోయ్!
బహూపరాక్! బహూపరాక్!!


** ** **

నేటి యువతి...
ఇంటివాళ్లతో 'మైనస్'గా చూడబడుతోంది
బయటివాళ్లతో నానామాటలు పడుతోంది
ఏడడుగులు అగ్నిచుట్టూ వెడుతోంది
ఎనిమిదో అడుగు అగ్నిమీదే వెడుతోంది
ఆ దుస్థితి నీ ఆలికి రానీకోయ్!
మానవత్వాన్నే కాలరాచి పారెయ్‌కోయ్!
బహూపరాక్! బహూపరాక్!!

** ** **

రకరకాల అవినీతులు బలహీనతలు
'ఈగో'ల ఈగలు వ్యామోహాల దోమలు
రాజకీయ రొంపులు నిరుద్యోగ రొష్టులు
ఇవే ఇవే నేటి ఆరు అరిషడ్వర్గాలోయ్!
మెలకువతో వీటినే నెగ్గుకు రావాలోయ్!
బాధ్యతెరిగి భవితనే స్వర్గం చేయాలోయ్!
బహూపరాక్! బహూపరాక్!!

\- సాహితి



"బహు పరాక్! బహు పరాక్!" కవితా రచయిత 'సాహితి' జన్మస్థలం కృష్ణా జిల్లా వెల్వడ గ్రామం. 1974లో ఆంధ్రా యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1978లో చలన చిత్ర రంగప్రవేశం చేశారు. తనను పరిచయం చేసుకుంటూ, అప్పటి నుంచి ఇప్పటి వరకూ 15 చిత్రాల్లో 50కి పైగా పాటలు వ్రాశాను. మొన్నీ మధ్య విడుదలయిన "తాతయ్య పెళ్లి – మనవడి శోభనం" చిత్రానికి రచన, దర్శకత్వం వహించాను. పత్రికా రంగానికి మొదటి సారిగా... ఈ టానా పోటీకి పంపిన నా కవితకు బహుమతి నిచ్చి ప్రోత్సహించిన ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అంటున్నారు.

బహుమతి పొందిన కవిత

బాధ



"బాధ" కవితా రచయిత శ్రీ కోడం పవన్‌కుమార్ స్వస్థలం కరీంనగర్ జిల్లా సిరిసిల్ల. ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రానిక్స్ డిగ్రీ తీసుకున్న వీరు ప్రస్తుతం జీవితాన్వేషణలో హైదరాబాద్‌లో వున్నారు. తమ గురించి చెప్పుకుంటూ–

"శ్రీశ్రీ, చెర కవిత్వం, గద్దర్ పాటలు, అలిశెట్టి ప్రభాకర్ 'కవితా చిత్రాలు,' వారాల ఆనంద్ 'డైరెక్టర్స్ డైరీ' నాకు ప్రాణం. నా కవితకి బహుమతి ప్రకటించినందుకు ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కృతజ్ఞతలు" అంటున్నారు.

బాధ
ఎలాంటిదైతేనేం
బాధ బాధే...
'గుండె'ని
అరచేతుల్లోకి తీసికొని నిమిరితే
'బాధ' ఫౌంటెన్‌లా ఎగజిమ్ముతుంది.

బాధ
వినిపించదు-కనిపించదు
మనిషి ముఖ కవళికల్లో ముద్రుకున్నా రోచనుంటుంది

బాధలే బాధలు...
ఒకడు 'ఆకలి'తో లుంగలు చుట్టుకుపోతూ
బాధ పడుతూ వుంటాడు
మరొకడు
'ప్రేమ' విషాదంలో మునిగి
'జ్ఞాపకాల' పుండ్లని కెలుక్కుంటూ
బాధ పడుతూ వుంటాడు
ఇంకొకడికి
'బాధ' కేంద్ర బిందువై
అనుక్షణం
వలయంలా తిరుగాడుతూ వుంటాడు
మరొకడికి
'బాధ' గుండు సూదై
గుండె మీద పొడుస్తూ వుంటుంది.
ఇంకొకడికి ఇంకోరకంగా....
'బాధ'పడడం సహజమే
పడ్డ బాధలోంచి
ఓ ఉపశమనాన్ని పొందడమూ సహజమే
బాధలు లేని జీవితం జీవితమే కాదు
కానీ
జీవితం 'బాధ' కొరకే కొనసాగడమైతే తప్పే!
'బాధ' పసిపాప ఏడ్పులాంటిది
దాన్ని లాలించి, చిర్నవ్వుతో చెరిపెయ్యాలి
అంతేకాదు
'బాధ'ని మేఘాన్ని చేసి
అనంత ఆకాశంలోకి
అలా అలా
విసిరెయ్యాల్సిందే
అది వర్షించే చినుకుల్లో
సేద తీరాల్సిందే...
బాధని జయించాల్సిందే.

-కోడం పవన్



ప్రేమించటం నేరంకాదుగాని ఆ ప్రేమను నిరూపించుకోవటం కోసం చేసే పనులు కొన్ని అనర్థాలకు దారితీస్తాయి. ఒక్కొక్కప్పుడు అవి మనుషుల ప్రాణాలకే ముప్పు వాటిల్లజేసే ప్రమాదం వుంది.

ప్రేమించిన అమ్మాయిపై తనకున్న ప్రేమను రుజువు పరచుకోవాలనే తాపత్రయంతో ఒక హైస్కూలు విద్యార్థి ఒంటికి నిప్పంటించుకొని ఆనక తను ప్రేమించిన అమ్మాయిమీద పడ్డాడట.

8వ తరగతి చదువుకునే ఆ విద్యార్థి తన స్కూల్లోనే చదువుకుంటున్న ఒక అమ్మాయిపై మరులుగొన్నాడట. ప్రేమపాశంలో చిక్కుకోవటం బాగానే వుందికాని... ఒక రోజు స్కూలుకి వెళ్లి కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకోవటం, వెళ్లిపోయి ఆ అమ్మాయిమీద వాలిపోవటం జరిగిపోయాయట అందరూ చూస్తుండగానే. ఇంకేముంది ఒళ్లంతా కాలిపోయిన ఆ కుర్రాడిని ఆస్పత్రిలో చేర్పారు. స్వల్పగాయాలతో ఆ అమ్మాయి బయటపడింది.

ఆ అమ్మాయిని ఈ కుర్రాడి గురించి ఆరాతీస్తే స్కూల్లోని అందరు విద్యార్థుల మాదిరే పరిచయంతప్ప తమిద్దరిమధ్యా ఎటువంటి సంబంధ బాంధవ్యాలు లేవని ఘంటాపథంగా చెప్పింది. స్కూలు అధికారులు మాత్రం ఈ కుర్రాడు మంచివాడు కాదని సర్టిఫికెట్ యిచ్చారట. ఇంత చరిత్రవున్న ఆ కుర్రాడు... ఆ అమ్మాయిమీద తనకున్న ప్రేమను రుజువు చేసుకోవటానికే యింత అఘాయిత్యం చేశానన్నాడు.


ఈ విషయం తెలుసుకొని లబోదిబోమని మొత్తుకుంటూ వచ్చిన అతనితండ్రి మాత్రం తన కొడుక్కి నెలక్రితమే పెళ్లయిందని కోడలు పుట్టింటి కెళ్లిందని చెప్పేప్పటికి అందరూ ముక్కుమీద వేలేసుకున్నారట.

పాఠకులు సెక్స్ కథలు తప్ప యింకేమీ చదవరు

బాధ్యత పాఠకులదే

"వారు ప్రచురిస్తున్నారు- మేము చదువుతున్నాం" అంటుంది పాఠక లోకము; చదివే వారుండగా ప్రచురించడానికేమిటి అని ప్రశ్నిస్తుంది పత్రికా లోకము. అనగా ఇందుకు ఇరువురు భాగస్వాములే. కొన్ని పత్రికలు కేవలము "సెక్స్" విషయాలను మాత్రమే ప్రచురించాలని వారి ప్రయత్నము. అది చాలదన్నట్లు నగ్నమయిన బొమ్మలు. వీటికోసము యువ పాఠకులు ఎగబడి చదువుతున్నారు. సినిమాలలోను, పత్రికల లోను మితిమీరిన "సెక్స్"కు అలవాటుపడ్డది పాఠకలోకము. దీనివలన యువకులు పెడత్రోవ తొక్కుతున్నారు.

ఇలాంటి విషయాలు పత్రికలలో ప్రచురించక పోతే నిలదొక్కుకోవడం కష్టమని భావించి పాఠకులపై గుప్పిస్తున్నారు పత్రికలవారు. వారి కమర్షియల్ ఆలోచనలకు, పాఠకుల క్లాసికల్ ఐడియాలు సమాధానము చెప్పగలిగినపుడు పత్రికలలో వచ్చు "సెక్స్" విషయాలను పూర్తిగా నిర్మూలించిన వారమవగలము. కావున బాధ్యతంతయు పాఠకులదే.



-ఎల్. ఆర్. వెంకటరమణ (అనంతపురము)

ఈ ఆరోపణకి ఆధారంలేదు!

కేవలం సెక్స్ కథలు మాత్రమే చదివే పాఠకులు కొందరు ఉండవచ్చుగాక, అంత మాత్రాన మొత్తం పాఠకలోకాన్నంతా ఒకే గాటన కట్టివేయటం సమంజసంగా లేదు. హృద్యంగా ఉండే ఏ రచనలైనా నేటి పాఠకులు ఎంతో ఆదరిస్తున్నారు. కథలలో గాని, సీరియల్స్‌లో గాని ఏ విధమైన "సెక్స్" గుప్పించకుండా కొన్ని దశాబ్దాల నుంచి వెలువడుతున్న ఒక వారపత్రికను నేటికీ తెలుగు పాఠకులు ఎంతో అభిమానంగా ఆదరిస్తున్నారన్న విషయం ఒక్క సారి గమనిస్తే, పై ఆరోపణ శుద్ధ అబద్ధం అని తెలిసొతుంది.



-కె. ప్రభాకరరావు (భద్రాచలం)

పాఠకులను తక్కువ అంచనా వేయకూడదు!

ఇది కేవలం ఆరోపణ మాత్రమే అని తెలుస్తూనే వుంది. అయితే ఎక్కడో కొద్దిమంది పాఠకులు అలాంటి కథలు చదివినంతమాత్రాన అవి తప్ప ఇంకేమీ చదువరు అని అనడం సబబుకాదు. అయితే ఈ ఆరోపణ రావడానికి కొంత కారణం వుందని మనం గమనించాలి. నేడు వస్తున్న రచనలు చాలావరకు అవసరం లేకున్నా 'సెక్స్'ను జొప్పించి కొంత ఆకర్షణీయంగా ఉండే బొమ్మలు వేయించి పాఠకులను ఆకర్షించే విధంగా పత్రికలు తయారవుతున్నాయి.

పత్రికాధిపతులు కూడా అలాంటి రచనలు ఎక్కువగా స్వీకరించడం గాని, వ్రాసే వారిని ప్రోత్సహించడం గాని చేయడం మంచిది కాదు. అలా చేస్తే ప్రస్తుతానికి 'కమర్షియల్'గా అమ్మకాలు పెరిగి లాభాలు వచ్చినా, పత్రిక ఎక్కువ రోజులు నిలబడదు. నేడు వస్తున్న పత్రికల్లో ఇలాంటివే జరుగుతున్నాయి. రచయిత (త్రు)ల నడిగితే పాఠకులు ఇలాంటి కథలే అడుగుతున్నారు కాబట్టి మేము అవే వ్రాస్తున్నామని తప్పించుకుంటున్నారు. పాఠకులు ఎప్పుడూ చెడును స్వీకరించరు. చాలా తెలివైనవారు. త్రిప్పికొడితే రచయిత(త్రు)లు, పత్రికా ఎడిటర్ల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఊహించుకుంటే అర్థమౌతుంది.

అందులకని ఎప్పుడు చెడును చెప్పడంగాని, వ్రాయడంగాని, ప్రోత్సహించడం గాని నేరమే అవుతుంది. పాఠకుల మేధస్సుని ఎప్పుడూ తప్పుగా అర్థం చేసుకోవడం మంచిదికాదు. అన్ని రకాల 'టేస్టు'లున్న పాఠకులుంటారు. కాని కేవలం 'సెక్సు' తప్ప యింకేమీ చదవరు అనడం చాలా చాలా అన్యాయం. మిమ్మల్ని ఏమీ అనడం లేదు.


పోలోజు ధనలక్ష్మి వెంకటాచారి (బోడుప్పల్)

అర్థం లేని ఆరోపణ

ఇది నిజంగా ఆరోపణే. మంచి కథలు రాయటం చేతకాని వాళ్ళెవరో ఇలా ఆరోపించి వుంటారని నా అనుమానం. సెక్స్ కథలు కూడా చదివేవారు వున్నారు. కానీ 'సెక్స్' కథలు మాత్రమే చదివేవారు లక్ష కొక్కరు కూడా వుండకపోవచ్చుని నా అభిప్రాయం.

ఆ కథలూ ఎందుకు చదవాల్సి వస్తోంది అంటే - అవే ఎక్కువగా రాసేవాళ్ళుంటున్నారు కాబట్టే. తమ మేథా శక్తితో పాఠకులలో విజ్ఞానాన్ని పెంచి, చైతన్యవంతుల్ని చేయవలసిన రచయితలు ఉద్రేకపూరితుల్నిగా మార్చుతున్నా రనేది నిర్వివాదాంశం. అయితే-

పాఠకులు వాటికి కొంతకాలం పాటు మోజులో చదివినా తినగా తినగా గారెలు చేదయిన సామెతలా (మొదట్లో గారెల్లా పూరించినా) చదవగా చదవగా ఆ



కథలపై వెగటు పుట్టి అసహ్యించుకునే పరిస్థితి రాకపోదు. అతి ఏదైనా అనర్థదాయకమేకదా?

మంచి కథల కెప్పుడూ మంచి పత్రికల్లోనే కాదు, పాఠకుల హృదయాల్లో కూడా శాశ్వతస్థానం వుంటుందనే నిజాన్ని రచయితలు విస్మరించరాదని, ఈ ఆరోపణలో అర్థం లేదని నా అభిప్రాయం.

-ఎమ్. బి. కళ్యాణి, బెండమూర్లంక



లవ్ గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

(గత సంచిక తరువాయి)

"చెప్పు.... నాకు హైదరాబాద్ చూపిస్తావా?" అంది శ్రీమతి.

"నాకే సరిగా తెలీదు. మీకెలా చూపించగలను?" అన్నాడు సూర్యం.

"అప్పుడే సరదాగా ఉంటుంది. సపోజ్ తెలిసినవాడు చార్మినార్‌ను చూపించి దాని చరిత్ర చెప్తాడు.మనం వెళ్తే- అది మనకెలా కనిపిస్తుందో తెలుసా?" అడిగింది శ్రీమతి

"ఎలా?" అడిగాడు సూర్యం.

"ఆత్మహత్యల కేంద్రంగా కనిపిస్తుంది-" అంది.

పకాల్న నవ్వాడు సూర్యం.

"నవ్వుతా వెందుకు?" సీరియస్‌గా అడిగింది శ్రీమతి.

"మనిషి ఆత్మహత్య ఎందుకు చేసుకుంటాడు?" అడిగాడు సూర్యం.

"ఆత్మ ఉంది గనుక హత్య చేసుకుంటాడు. మరి ఆత్మలేని వాళ్లు?"

"పరమాత్మను చేస్తారేమో-"

అతని వీపు మీద చరిచి పెద్దగా నవ్వింది శ్రీమతి.

ఆరోజు సెలవుపెట్టి ఒక్కతీ వెళ్లి హైదరాబాద్ మొత్తం చూసి రావాలనుకుంది. పొన్నమ్మకు చెబితే ఆమె హడావుడి పడిపోతూ ఆనందంగా వంట ప్రయత్నంలో పడిపోయింది. అప్పుడొచ్చాడు సూర్యం.

అతనికి శ్రీమతిని చూస్తుంటే గొప్ప థ్రిల్లింగా-నిర్వచించలేని అనుభూతికి లోనవుతున్నాడు. ఆరోజు లాల్‌బహదూర్ స్టేడియంలో ఆమె ఇచ్చిన ముద్దు తాలూకు తడి ఇంకా తన చెంపమీద ఆరిపోనట్టు ఫీలవుతున్నాడు.

తొలిప్రేమ బీజం హృదయంలో పడినప్పుడు ప్రతి యువకుడి గుండెలో కలిగే వికారాలే అతనికి కలుగుతున్నాయి. అసలామెతో మాట్లాడకుండా-గంటల తరబడి ఆమెనే చూస్తూ ఆమె సన్నిధిలో గడపాలనుంది. ఆమె మాట్లాడే ప్రతి మాట-ఎంతో అపూర్వంగా- ఆమె నవ్వు అపురూపంగా- ఆమె ప్రతి కదలికా అతనికి అనిర్వచనీయమైన ఆనందాన్ని కలుగ జేస్తోంది.

కానీ అతనికది ప్రేమ అని మాత్రం తెలీదు.

"అయితే నేను రెడీ మేడం! బయల్దేరదామా?" అన్నాడు సూర్యం

"థాంక్యూ....భోంచేసి వెళ్దాం..."అందామె.

"ఏం హైదరాబాద్ హోటల్స్‌లో భోజనం చేయకూడదని ఒట్టేసుకున్నారా?"

"హైదరాబాదే కాదు ప్రపంచంలో ఏ హోటల్లోనూ దొరకని అపూర్వమైన వంట మా పొన్నమ్మ చేస్తుంది. ఓ సారి ఆమె చేతి రుచిచూస్తే జన్మలో వదలవు తెలుసా?' అంది గర్వంగా శ్రీమతి .

అయితే పొరపాటున కూడా మీ ఇంట్లో భోంచేయను-"

"అదేం?" ఆశ్చర్యంగా అడిగింది.

"ఆమె చేతివంట రుచిచూశాక ప్రతి రోజూ మీ ఇంటికి భోజనానికి రావాలనిపిస్తే ఎలా?"

ఆమె కళ్లలోకి చూస్తూ నెమ్మదిగా అన్నాడు సూర్యం.

శ్రీమతి ఒక్క క్షణం-

చూసిందతన్ని-ఆ తర్వాత చూయింగమ్ తీసి నోట్లో వేసుకుని నవ్వి అంది.

"నో ప్రాబ్లమ్! నీలాంటి నిరుద్యోగికి ప్రతిరోజూ భోజనం పెడితే పుణ్యమున్నా వస్తుంది.-"

చివుక్కుమందతని మనస్సు.

ఆ భావం ముఖం మీద కనిపించనీయకుండా నవ్వాడు.

డోర్‌బెల్ మోగింది.

సూర్యం వెళ్లి తలుపుతీసి-ఒక్కక్షణం ఆశ్చర్యపోయి అన్నాడు.

"అక్కా! నువ్వా?"

తమ్ముణ్ణి అక్కడ చూసిన నవ్య కూడా క్షణం ఆశ్చర్యపోయి నవ్వి-

"నువ్వెప్పుడొచ్చావ్?" అంది.

"ఇప్పుడే వచ్చాను" అంటూ పక్కకు తప్పుకుని ఆమెకు దారిచ్చాడు.

"హాయ్ స్మార్టీ...ఏవిటీ వానలేని మబ్బు?" ఆనందంగా ఆమె చేతులు పట్టుకుని ఊపేస్తూ అంది శ్రీమతి.

"మబ్బు లేని వాన అనాలి-" అంది సీరియస్‌గా నవ్య.

"మొగుణ్ణి వదిలించుకోవడానికి ఇన్ని పాట్లు పడుతున్నావ్ గానీ-అతను మాట్లాడే ప్రతిమాటనూ ఇలా కరెక్ట్ చేసుకుంటూపోతే-రెండ్రోజుల్లో నమస్కారం పెట్టి మరీ పారిపోతాడు" చిన్నగా ఆమెకే వినిపించేలా అంది.

"ఆ సమస్య గురించే వచ్చాను-" అంది

ఇంతవరకూ సాగినకథ -: 10 పెళ్లయిన భార్యాభర్తలు ఆనందలోకాల్లో విహరించే మధురాతి మధురమైన తొలిరోజు అనుభవాలను చవిచూడాలనుకున్న స్వాగత్‌కు భార్య నవ్య నుంచి ఊహించని వ్యతిరేకత ఎదురవుతుంది. తన స్నేహితురాలు శ్రీమతి సహాయంతో స్వాగత్‌ను ఏడిపించాలనుకుంటుంది నవ్య. నవ్య బావ మన్మథరావుకు శ్రీమతి దేహశుద్ధి చేస్తుంది. శైలజతో స్వాగత్‌కు సంబంధం లేదని నవ్య తెలుసుకుంటుంది.

నవ్య నెమ్మదిగా.

"ఐసీ-ఏవిటా సమస్య?" అంది శ్రీమతి.

"ఇదన్యాయం మేడం. చెట్టంత మనిషిని ఇక్కడ పెట్టుకొని మీలో మీరు గుసగుసలాడుకోవడం సభ్యత అనిపించుకోదు-" రోషంగా అన్నాడు. సూర్యం.

"సారీ యంగ్ మన్! ఈరోజు మన ప్రోగ్రాం కాన్సిల్-" అంది శ్రీమతి నవ్వుతూ.

"మా అక్కను చూసినప్పుడే అనుకున్నాన్లెండి" నిరుత్సాహంగా అన్నాడు.

"ప్రోగ్రామేవిటి?" అడిగింది నవ్య.

చెప్పింది శ్రీమతి.

"పోనీ ఓ పని చేద్దామా-ముగ్గురం కలిసి వెళ్తే?" అంది శ్రీమతి.

"మా అక్కకు మనతో రావాల్సిన ఖర్మ పట్టలేదు. బావాగారున్నారుగా కార్లో కూర్చోబెట్టుకుని తిప్పడానికి?" అన్నాడు నవ్వుతూ-పది నిముషాలు కూర్చుని వెళ్లిపోయాడు సూర్యం.

"ఏవిటే చెప్పు... ఏం జరిగింది?" అంది శ్రీమతి.

నవ్య స్వాగత్ పార్టీ ఇస్తాననడం- తాను కాదనడం- మొత్తం చెప్పింది.

అంతా విన్న తర్వాత నిట్టూర్చి అంది శ్రీమతి.

"నువ్వు దారుణమైన తప్పు చేశావ్ స్టుపిడ్!"

"షాక్ తిన్నట్టు చూసింది నవ్య."

"అవునే మొద్దూ- పార్టీకి నువ్వు ఒప్పుకునుంటే అతను ఆనందంగా గర్వంగా- తన కొత్త పెళ్లాన్ని అందరికీ చూపించుకోవాలని -అందర్నీ వెంటబెట్టుకొచ్చేవాడు. అప్పుడు నువ్వు అతనూహించని విధంగా అతనితో కలిసి సరదాగా మాట్లాడుతూ కబుర్లు చెప్తూ తిరిగి...."

"షటప్!" ఆవేశంతో వణికిపోతూ అంది నవ్య.

"నీకప్పుడప్పుడు బుర్ర పనిచేయదని నా ఉద్దేశం శ్రీమతీ! ఎంత ఘోరంగా మాట్లాడుతున్నావో తెలుస్తోందా నీకు? నేను...నేను అతనితో సరదాగానా... ఛీ..." అసహ్యంగా అంది నవ్య.

"కూల్ డౌన్ మైడియర్ ఇడియట్! చెప్పేది పూర్తిగా విను. ఆవేశపడకు. అతనితో అలా నటించమన్నానేగానీ-నిజంగా నిన్ను మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా తిరగమని కాదు నా ఉద్దేశం..."

"ఏవిటట? అలా నటిస్తే ఏమవుతుంది?" విసురుగా అంది నవ్య.

"బైదిబై- అతన్ని ఏ విధంగా అవమానించాలని నీ కోరిక?" అడిగింది శ్రీమతి.



"పదిమంది ముందు చెప్పు తీసుకుని కొట్టి-అతని జాతకమంతా చెప్పాలని...." కసిగా అంది.

"వెరీగుడ్! ఆ అవకాశం నీకీరోజు వచ్చింది." నవ్వుతూ అంది శ్రీమతి.

ఆశ్చర్యంగా చూసింది నవ్య.

"అవును అతనితో అలా సరదాగా సంతోషంగా తిరిగినట్టు నటిస్తూ- అందరి ముందూ ఒక్కసారి హఠాత్తుగా చెప్పుతీసి నీకోరిక తీర్చుకోవచ్చు-" చప్పున లేచి ఆమె రెండు చేతులూ పట్టుకుని ఆనందంగా ఊపేస్తూ ఉత్సాహంగా అంది నవ్య.

"అబ్బ! ఎంత చల్లని మాట చెప్పావే... థాంక్యూ...థాంక్యూ వెరీమచ్!"

బాధగా నిట్టూర్చి అంది శ్రీమతి.

"కానీ ఇప్పుడేమీ చేయలేం. అతన్తో అంత ఖండితంగా చెప్పి ఇప్పుడు నటిస్తానంటే ఎలా కుదురుతుంది?"

నవ్య ముఖం ఒక్కసారిగా మ్లానమైంది.

"నిజమే. తాను తొందరపడి ఎంత అమూల్యమైన అవకాశాన్ని జారవిడుచుకుంది? అతను తన చేతుల్తో తవ్వుకోబోయిన తన గోతిని తానే పూడ్చివేసింది. అతని స్టాఫ్ అందరిముందు అతన్ని అవమానిస్తే సిగ్గుతో చితికిపోయి-తనకు శాశ్వతంగా దూరమయ్యేవాడు.ఈ రాత్రితో అతని పీడ తనకు శాశ్వతంగా వదిలిపోయేది."

"డోంట్ వర్రీ! ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు. నువ్వు వెంటనే ఇంటికెళ్లు. బహుశా- అతను స్వయంగా బతిమాలడానికి నీ దగ్గరకు రావచ్చు. కనీసం అప్పుడయినా కాస్త తెలివిగా ప్రవర్తించు-" అంది శ్రీమతి.

నవ్య చివాలున లేచి నిలబడింది.

"ఏవిటి వెళ్తున్నావ్?" ఆశ్చర్యంగా అంది శ్రీమతి.

"అవును. అతనొచ్చేసరికి నేను ఇంట్లో లేకపోతే-నీతో కలిసి షాపింగ్ కెళ్లిపోయానుకుంటాడు-"వేగంగా తలుపువేపు వెళ్తూ అంది.

"కాఫీ తాగెళ్లవే..."

లవ్ గేమ్

'నవ్య ఒక్కక్షణమాగి-ఆమెను మింగేలా చూసి-'

"ఇంకా నన్నాపితే-నీ రక్తం తాగుతాను" అంది నవ్య.

"పకాల్న నవ్వింది శ్రీమతి.

విసురుగా వెళ్ళిపోయింది నవ్య.

" శ్రీమతి లోపలికెళ్తుండగా-

శ్రీమతీ!" అని వినిపించి వెనక్కు తిరిగింది.

నవ్య కంగారుగా వచ్చి-

"నువ్వు కూడా రాకూడదూ? ఏవిటో నువ్వుంటే నాకు ధైర్యంగా ఉంటుంది. ఏ పొరపాటూ లేకుండా మన పథకం విజయవంతం కావాలంటే నువ్వూ రావాలి తప్పదు-" అంది.

"రెండు క్షణాలు ఆలోచించి -చిన్నగా నవ్వుతూ అంది శ్రీమతి."

"ఆల్ రైట్! సరిగ్గా ఓ అరగంటలో నేను వస్తాను. ఇద్దరం కలిసి వెళ్తే అతని కనుమానం రావొచ్చు. నువ్వెళ్లు... కంగారుపడకు-ఆల్ ది బెస్ట్-"

** ** ** ** **

"నమస్తే! నా పేరు శైలజ-"

ఇంట్లోకి రాగానే హాల్లో కూర్చునున్న ఆ యువతి లేచి చేతులు జోడించింది.

నవ్య ఆశ్చర్యంగా చూసిందామెను.

ఆమె నింతకు ముందే ఎక్కడో చూసినట్లుగా అనిపించింది నవ్యకు.

శైలజ కూడా అదేఫీలింగ్‌తో చూస్తోంది.

కొద్ది క్షణాల తర్వాత ఇద్దరికీ ఒకేసారి గుర్తొచ్చి-

"లీనా బ్యూటీ పార్లర్!" అన్నారు ఇద్దరూ ఒకేసారి.

"చప్పున తలదించుకుని అంది శైలజ."

"సారీ మేడమ్ ఆరోజు బ్యూటీ పార్లర్‌లో మీరెవరో తెలీక తల బిరుసుగా జవాబిచ్చాను. అయాం ఎక్స్‌ట్రీమ్‌లీసారీ-"

శైలజ ఇంటికెందుకొచ్చిందో అర్థంకాలేదు నవ్యకు.

స్వాగత్ వేసే కొత్త పథకానికిది నాందా? తాను పార్టీకి అటెండ్ కానని చెప్పిన తర్వాత అతను తనను అవమానించడానికి ఏదైనా ప్లాన్ వేసి ఈమెను పంపించాడా? అదే నిజమైతే తాను చాలా జాగ్రత్తగా ఉండాలి. తాను వేసే ప్రతి అడుగు-మాట్లాడే ప్రతి మాటా-చాలా ఆలోచించి మరీ మాట్లాడాలి.

"కూర్చోండి" అంది నవ్య నవ్వుతూ.

శైలజ కూర్చుంది.

ఆమె కెలా ప్రారంభించాలో అర్థం కాలేదు. నవ్యను అపరిచితురాలిలా ఊహించుకుని -ఆమె అలకతీర్చి-ఒప్పించడానికి ఏవేవో ఆలోచిస్తూ వచ్చింది. కానీ తీరా చూశాక ఏం చేయాలో పాలుపోక ఆలోచిస్తుండిపోయింది.

"కాఫీ తాగుతారా?" అంది నవ్య నవ్వుతూ.

"నో థాంక్స్! " అంది శైలజ.

ఈవిడ ముఖం చూస్తుంటే అలిగిన లక్షణాలే కనిపించడం లేదు. పైగా ఎంతో సౌమ్యంగా సంస్కారవంతంగా మాట్లాడుతోంది. తన బాస్ ఎక్కడో పొరపడి ఉంటారు.

"చెప్పండి-ఏవిటి విషయం?" అంది నవ్య.

"ఏం చెప్పాలో తెలీక-ఆమెని చూసి ఓ వెర్రి నవ్వు నవ్వింది శైలజ.

"ఆయన పంపించారా?" నవ్వుతూ అడిగింది.

"అవును మేడం..ఈరోజు పార్టీ ఇస్తున్నారు. అంచేత మీకు సహాయం చేయమని పంపించారు."- అంది శైలజ గబగబా.

శ్రీమతి మాటలు గుర్తొచ్చాయి నవ్యకు.

అవును. వచ్చిన అవకాశాన్ని తాను

జారవిడుచుకోకూడదు.

అందంగా సిగ్గుపడి అంది నవ్య.

"ఆయనెప్పుడూ ఇంతే-నన్ను కాలు కింద పెట్టనివ్వరు.మీకు తెలీదేమో-అతి ప్రేమను భరించడం కూడా చాలా కష్టం సుమండీ-"

శైలజకు మతిపోయింది.

"అవునవును...అవును మరి..." అంది.. బలవంతాన నవ్వుతూ.

"ఆయన రాలేదా?" ఓరగా ఆమెను చూస్తూ అంది నవ్య.

"లేదు మేడం. జీడిమెట్లలో ఏదో పనుండి వెళ్తున్నానన్నారు. అందుకే నన్ను పంపించారు.-" అంది శైలజ తడబాటుగా.

"అవును మీరు ఆయన పర్సనల్ సెక్రటరీ కదూ... ఆయన కష్టాల్లో సుఖాల్లో భాగం పంచుకుని-ఏలోటూ రానివ్వకుండా చూసుకోవడం మీ కర్తవ్యం కదా-"

"పార్టీ ఎన్ని గంటలకు?" అడిగింది నవ్య.

"అది చెప్పలేదు మేడం.... సాయంత్రం అన్నారు..." అంది.

ఆయనంతేనండీ! నేను గుర్తొస్తేచాలట. ఆఫీస్‌లో ఓ ఫైల్ రాయబోయి ఇంకో ఫైల్ రాస్తారట. డిక్టేషన్ ఇవ్వబోయి డిటెక్షన్ మొదలుపెడతారట. సంతకం చేయబోయి వాళ్ళూర్లో సంతను గూర్చి ఆలోచిస్తారట. ముసిముసిగా నవ్వుతూ మురిపెంగా చెప్తోన్న ఆమెను చూసి-ఈ మనిషేనా అలిగిందని చెప్పి-అలక తీర్చమని తనను పంపించాడు? ఇప్పుడు తనిక్కడుండి చెయ్యాల్సిందేమిటో అర్థం కావడం లేదు. ఈ విడైనా ఏదైనా పని చెప్పి సహాయం కోరుతుందనుకుంటే-భర్త ప్రేమను తన్మయంగా పైమరచిపోయి వల్లిస్తోంది. పోనీ ఈ విషయం బాస్‌కి ఫోన్ చేసి తననేం చేయమంటారో అడిగితే-

క్షణం కూడా ఆలోచించకుండా ఫోన్ అందుకుని-నవ్యను చూసి అంది.

పార్టీ ఎన్ని గంటలకో కనుక్కోమంటారా మేడమ్?

"అలాగే-పాపం...మీకిబ్బంది కలిగిస్తున్నాను. అసలాయన చేసే పనులన్నీ ఇలాగే వుంటాయి సుమాండీ-మొన్నటికి మొన్న మల్లెపూలు తీసుకొచ్చి...." శైలజ వినదల్చుకోలేదు.

నెంబర్ డయల్ చేసి అంది.

"సర్ నేను శైలజను-"

"శైలజా-హౌఆర్యూ-ఏమైంది. ఏమంటుంది- ఏం జరిగింది? ఏం జరగబోతోంది? ఏం జరిగితే బావుంటుంది?"

శైలజకు చెమటలు పట్టాయి.

అలకలేదు. గాడిదగుడ్డు లేదు. అని చెప్పడానికి తనవే పరీక్షగా చూస్తున్న మేడం...

"హలో శైలూ-ఎనీథింగ్ రాంగ్?" ఆదుర్దాగా అడుగుతున్నాడు స్వాగత్.

"నో...నోసర్ ఎవ్రీథింగ్ ఈజ్ ఓకే-"

"అంటే మా ఆవిడ అలక తీరిందా?"

"అలకా? అలకేవిటి సర్?" భయంగా నవ్యను చూస్తూ అంది.

"అదేవిటి? అసలు నువ్వు నా సెక్రటరీ శైలజవేనా?"

"యస్ సర్...మీ శైలజనే-" కంగారుగా అంది.

చురుగ్గా చూసింది నవ్య.

అదన్నమాట విషయం. అలకతీర్చమని ప్రియురాల్ని రాయబారం పంపించాడు.అందరిలో పరువు పోతుందన్న భయంతో కాళ్లబేరానికి దిగాడు. కసిగా పళ్లు నూరింది నవ్య.

"అలకేవిటంటావేం? నిన్ను పంపించింది దేనికి?" కోపంగా అడిగాడు.

"కానీసర్..బట్...." వణికిపోతూ భయంగా చూస్తోంది నవ్యను.

"హెల్-వాటీజ్ రాంగ్ విత్‌యూ-అవతల పార్టీకి టైమైపోతుంది. మాట్లాడవేం?"

"ఎవ్రీథింగ్ ఈజ్ ఓకేసర్... ప్లీజ్..." ఆమె కంఠం రుద్ధమైంది.

ఆమెను ఆశ్చర్యంగా చూస్తున్న నవ్య నెమ్మదిగా లేచి ఆమె భుజం మీద చెయ్యివేసి ఆమె చేతిలోని ఫోనందుకుని వినసాగింది.

"షిట్! ఎవర్నీ నమ్మని నేను-నిన్ను నమ్మాను శైలూ-నీ మీద నమ్మకంతో విశ్వాసంతో-మా ఆవిడ మనసు మార్చుతావనీ-ఒప్పిస్తావనీ- నిన్ను పంపించాను. ఒక్కరోజు-ఈ ఒక్కరాత్రి ఆమె సరిగ్గా ఉంటే-ఆ తర్వాత ఏ దిగులూ భయమూ ఉండవనే విషయం అర్థం చేసుకుంటావని నా పరువు నిలబెడతావనీ నిన్ను నమ్మి..."

ఉవ్వెత్తున లేచిపడుతున్న ఆవేశపు తరంగాల్ని అతికష్టంమీద నిగ్రహించుకుంటూ-ఇంకేం వినాలోనన్న భయంతో.

"హలో-" అంది.

"హలో చెప్పు శైలూ-మా ఆవిడ నిన్ను తిట్టిందా? సారీ శైలూ- ఆరోజు బ్యూటీ పార్లర్‌లో నిన్ను చూసి అపార్థం చేసుకుంది. ఆమెను ఒప్పించే సరికి నాకు తాతలు దిగొచ్చారు. ఆ విషయం మర్చిపోయినా ఆత్రతలో ఆలోచించకుండా నిన్నక్కడికి పంపాను. నువ్వేమైన హర్టయితే క్షమించు-ప్లీజ్...."

ఫోన్ మీద చేతివేళ్లు బిగుసుకుపోతుంటే-

"హలో-నేను నవ్యను-" అంది.

రెండుక్షణాల నిశ్శబ్దం తర్వాత రెండు తాటిచెట్ల లోతున్న బావిలోంచి మాట్లాడుతున్నట్లుగా-

'నవ్వా....ను...వ్వా....' అన్నాడు స్వాగత్.

"అవును...మీ శైలూను కాను- కరకుగా ఉందామె కంఠం"

శైలజ భయంతో వణికిపోతోంది.

హఠాత్తుగా నవ్యకు శ్రీమతి మాటలు గుర్తొచ్చి ఎలర్ట్ అయింది.

"అద్సరే....పార్టీ ఎన్నిగంటలకు?" అంది నవ్వుతూ.

శైలజ కడంతా పిచ్చాసుపత్రిలా అనిపించి



టీ.వి. మహాభారత్‌లో కర్ణుడి కంటికి దెబ్బ తగిలిందట. యుద్ధంసీను షూటింగ్ జరుపుతుండగా ఒక బాణంవచ్చి కర్ణుడి పాత్రధారి పంకజ్‌ధీర్ కుడికంటికి తగిలింది.

కర్ణుడి కంటికి దెబ్బ!

గోరేగావ్‌లోని ఫిలింసిటీలో ఈ ప్రమాదం జరిగిన వెంటనే షూటింగ్ ఆపేసి పంకజ్‌ను ఆస్పత్రికి తీసుకు వెళ్లారు.

ఆ బాణందెబ్బ ఏడుకుట్లకు దారి తీసింది. ప్రసారం కాబోయే భాగాల్లో కౌరవ సేనాధిపతి బాధ్యతను స్వీకరించ పోతున్న తరుణంలో ఈ ప్రమాదం చోటు చేసుకోవటం అందరికీ బాధ కల్గించిందట.

ఈ భారతగాథలో ముఖ్యమైన పాత్రల్లో ఒకటైన కర్ణుడికి తగిలిన ఈ గాయం పెద్దదేం కాదని, దీనివల్ల షూటింగ్ షెడ్యూల్‌కి ఏ విధంగాను అంతరాయంకాదని సీరియల్ నిర్మాత బి. ఆర్. చోప్రా సన్నిహిత వర్గాలు తెలిపాయి.

భూకంపాలను ముందే పసిగట్టగల మూడు ఉపగ్రహాల వ్యవస్థ

భూమికి ఇరవై నాలుగువేల కిలో మీటర్ల ఎత్తున గల మూడు ఉపగ్రహాలు మధ్యధరా, సముద్ర జలాలలో ముందుకు దూసుకు పోతున్న అమెరికన్ నౌకాదళపు విమాన వాహక నౌకకు సంకేతాల మీద సంకేతాలను అందజేస్తున్నాయి. నౌకలోని ఒక అత్యాధునిక గ్రహణ పరికరం ఆ సంకేతాల నుంచి సందేశాలను గ్రహించి అక్షాంశ, రేఖాంశ వివరాలను; ఆఖరికి విమానం ప్రయాణ వేగాన్ని కూడా వెల్లడిస్తోంది.

నౌకలు, ట్యాంకులు, విమానాలు, నేల మీద సాగే సైనిక దళాల ఉనికిని తెలుసుకునేందుకు అమెరికన్ రక్షణ వ్యూహకర్తలు అభివృద్ధి చేసిన "నవ్‌స్టార్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్" (జి. పి. ఎస్.) ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా ఇదంతా సాధ్యమైంది.

కాగా 'జి. పి. ఎస్.' ఉపగ్రహాలు భూమి లోపలి పొరల కదలికలను అంచనా వేసి ముందు ముందు భూకంపాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించడంలో కూడా శాస్త్రవేత్తలకు ఎంతగానో ఉపయోగపడుతుండడం గమనార్హం. కొలరాడో యూనివర్సిటీ భూభౌతిక విభాగం ప్రొఫెసర్‌గా వున్న రోజెర్ బిల్‌హామ్ భూకంపాలను పసికట్టడానికి ఇప్పటికే 'జి. పి. ఎస్.' ఉపగ్రహాలను వినియోగిస్తున్నారు. దీనివల్ల భూకంపాలను ముందుగానే పసిగట్ట గలగడమనే ప్రక్రియను తాము త్వరిత గతిని మెరుగుపరచ గలుగు తున్నామని బిల్‌హామ్ అన్నారు.

'జి. పి. ఎస్.' ఉపగ్రహాలు అందించే సమాచారం వల్ల భూభౌతిక విషయాలను ఎంతో ఖచ్చితంగా తెలుసుకునే వీలు ఏర్పడుతోంది. ఉదాహరణకు భూమి పైన 480 కిలో మీటర్ల ప్రాంతంలోని భూమి లోపలి పొరలలో... ఏ ఒక్క సెంటీ మీటరు ప్రదేశంలో మార్పు సంభవించినా శాస్త్రజ్ఞులు దానిని. తెలుసుకో గలుగుతారని బిల్‌హామ్ వివరించారు.

బిల్‌హామ్, ఆయన బృందంలోని ఏడుగురు సభ్యులు తమ 'జి. పి. ఎస్.' గ్రహణ పరికరాలతో హిమాలయాలను సందర్శించి భారత ఉపఖండానికి, ఆసియా ఖండంలోని ఉత్తర భాగానికి నడుమ భూగర్భంలో ఢీకొంటున్న 'టెక్టానిక్ ప్లేట్స్' పై పరిశీలన జరపాలని భావిస్తున్నారు. హిమాలయాలలో ఈ విధంగా జరిపే పరిశీలనలో తెలుసుకునే విషయాలు ప్రపంచంలోని ఇతర పర్వతశ్రేణులకు సంబంధించిన పరిశీలనకు ఉపకరిస్తాయని బిల్‌హామ్ చెప్పారు.

వచ్చే 30 సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా 'సూపర్ సిటీ' లలో నివసిస్తారని భావిస్తున్న ఎనభై కోట్ల మందిలో సగానికి పైగా ప్రజలు తీవ్ర స్థాయిలో భూకంపాలు సంభవించే అవకాశాలున్న ఏడు ప్రదేశాలకు 192 కిలో మీటర్ల లోపలే వుంటారని, ఈ కారణంగా 'జి. పి. ఎస్' ఉపగ్రహాలను భూకంపాల అంచనాకు ఉపయోగించడమనేది పలువురి ప్రాణాలను కాపాడడంలో తోడ్పడు తుందని బిల్‌హామ్ అన్నారు.

ఆశ్చర్యంగా చూస్తోంది.

"పార్టీ....పార్టీ...ఈ రోజే..." కంగారుగా అన్నాడతను.

"అదే ఎన్నిగంటలకు?"

"ఏడు గంటలకు. లేదా ఎనిమిది... కాకపోతే పది.. నీయిష్టం నువ్వే చెప్పు...?

ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతూ అన్నాడతను.

"అయితే ఏడింటికి! సరేనా?" తీయగా అంది.

"వెరీగుడ్! ఏడేమిటి నాన్సెన్స్... నువ్వు ఊ అంటే పదిహేడు గంటలకైనా నేను రెడీ-" పట్టరాని సంతోషంతో వెర్రిగా నవ్వుతూ అన్నాడతను.

"పదిహేడొద్దు-ఏడు చాలు."

"వెరీ గుడ్-వెరీగుడ్-ఏడు చాలు కరెక్ట్-"

"ఉంటాను మరి" నవ్వుతూ అంది.

"తప్పకుండా ఉంటావుగా-థాంక్యూ-"

ఫోన్ పెట్టేసి కొయ్యబారి నిల్చున్న శైలజను చూసి నవ్వి-

"ఏడు గంటలకు పార్టీ-" అంది.

హాయిగా ఊపిరి పీల్చుకుంది శైలజ.

** ** **

ఆ ఇంటి ఆవరణంతా-

లవ్ గేమ్

అందంగా-ఖరీదుగా వెలిగిపోతోంది.

రంగు రంగుల లైట్ల తోరణాలతో అందంగా అమర్చిన టేబుల్స్‌లో తెల్లటి యూనిఫాం వేసుకుని- తిరుగుతున్న సప్లయర్స్‌తో హడావుడిగా ఉంది. స్వాగత్ డార్క్ బ్లూకలర్ సూట్‌లో -తెల్లటి చీర -జాకెట్‌లో అద్భుతంగా మెరిసిపోతున్న నవ్య చేయిపట్టుకొని ఉత్సాహంగా అందరి మధ్యా తిరుగుతున్నాడు.

ఇంతటి అద్భుతానికి కారకురాలు శైలజ అని అతని నమ్మకం.

అందుకే -నవ్యకు తెలియకుండా రెండు మూడుసార్లు నెమ్మదిగా అన్నాడు.

"థాంక్యూ శైలూ-థాంక్యూ వెరీ మచ్-"

అతనంతగా ఎందుకు ఎగ్జైట్ అవుతున్నాడో అర్థంకాని శైలజ బిక్కముఖంతో నవ్యను చూసింది.

అది గమనించిన నవ్య కోపంతో వణికిపోతూ -ఇంకా కొద్ది క్షణాల్లో తాను బజారు కీడ్చబోతున్న అతని పరువును గూర్చి ఆనందంగా నవ్వుకుంది.

శ్రీమతి నవ్యను ఓ కంట గమనిస్తోంది.

ఎవరో యాభైఏళ్ల వ్యక్తి వచ్చి స్వాగత్‌కీ-నవ్యకీ చెరో గులాబీపూల దండ ఇచ్చి వేసుకోమని కోరాడు.

మేఘాల మీద తేలిపోతూ-అందుకున్నాడు స్వాగత్.

తేళ్లూ జెర్రులూ ఒంటినిండా అంగుళం కూడా ఖాళీ లేకుండా పాకుతుంటే - బలవంతాన నవ్వాల్సి వచ్చినట్టు-అందుకుంది నవ్య.

స్వాగత్ ఆమె మెడలో వేశాడు.

ఆ పూలదండ ఉరితాడైతే ఎంత బావుండునమకుంటూ అతని మెడలో వేసింది నవ్య.

అంతా ఆనందంగా చప్పట్లు కొట్టారు.

ఓ యువతి కూల్‌డ్రింక్ సీసాలో రెండు స్ట్రాలు పెట్టి నవ్యకిచ్చింది.

ఆ సీసాతో ఆమె తల బద్దలుకొట్టాలనిపించింది నవ్యకి.

"ప్లీజ్ మేడం....మా తృప్తికోసం-" అర్థించిందా యువతి.

నవ్య చిన్నగా నవ్వి బాటిల్ అతనికిచ్చింది.

స్వాగత్ మేఘాలుదాటి-ఇంకా పైకెళ్లాడు.

ఓ స్ట్రాని పెదవుల మధ్య పెట్టుకుని-

ఆమెని చూశాడు.

నవ్య అవస్థ చూస్తున్న శ్రీమతికి నవ్వూ జాలీ రెండూ కలిగాయి.

నవ్య కూడా స్ట్రా అందుకుంది.

ఇంకెంత? ఓ పది నిముషాల్లో వీణ్ణి కసిదీరా ఎడమకాలి చెప్పుతో కొట్టబోతున్నాను, పాపం- సంతోషపడనీ!

వాళ్ళిద్దరూ కూల్ డ్రింక్స్ తాగుతుంటే నలుగురైదుగురుతమ కెమెరా ఫ్లాష్‌లను క్లిక్ మనిపించారు.

బాటిల్ ఖాళీ అయింది.

స్వాగత్ ఆ ఖాళీ బాటిల్ని తన బ్యాగీ ప్యాంట్ జేబులో పెట్టుకోవడం ఎవరూ గమనించలేదు.

ఒక్క నవ్య తప్ప.

ఎవరో పిలిస్తే అటువేపు వెళ్లాడు స్వాగత్.

ఆ అవకాశం కోసమే చూస్తున్న శ్రీమతి వేగంగా వచ్చి నవ్యతో అంది.

"ఎందుకలా ముఖం ఎత్తిపెట్టుకుంటావే- కొంచెం సేపు సంతోషం నటించలేవా? కొంచెం ఓవర్ యాక్షన్ చేయితల్లీ! నీమొగుణ్ణి థ్రిల్ చెయ్- అప్పుడే మన పథకంగ్రాండ్ సక్సెస్ అవుతుంది-"

భయంగా చూసింది నవ్య.

ఆమె భుజం తట్టి-

"డోంట్ వర్రీ ఇంకెంత? కొద్ది నిముషాల్లో ఇప్పటి వరకూ నువ్వనుభవించిన చిత్రవధకు రెట్టింపు ప్రతీకారం తీర్చుకుందువుగానీ-" అంది.

ఉత్సాహంతో నవ్య ముఖం వెలిగిపోయింది.

అవును తనెందుకు బాధపడాలి?

అతన్ని సంతోషపెట్టి మరింత-మరింత -అతనూహించనంత ఆనందపెట్టి ఒక్కసారిగా పాతాళానికి దించివేయాలి.

శ్రీమతి మరోసారి ఆమె భుజం తట్టి- వేరే టేబుల్ దగ్గరకెళ్లి నిల్చుని గమనిస్తోంది.

నవ్య తలెత్తి చూసింది.

స్వాగత్ ఎవరో నలుగురు వ్యక్తులమధ్య నిల్చుని -ఆనందంగా కబుర్లు చెప్తున్నాడు.

"నవ్య వేగంగా అక్కడికెళ్లి-"

"ఎక్స్‌క్యూజ్ మీ...." అంది నవ్వుతూ.

"ఆశ్చర్యంగా వెనక్కి తిరిగాడు స్వాగత్"

"నవ్యా..." అంటూ దగ్గరకొచ్చాడు.

"ప్లీజ్-ఒక్క నిముషం ఇలావస్తే- ఆ డిన్నర్ ఏర్పాట్లేవో చూసొద్దాం-' ' అంది నవ్వుతూ అతని చేయిపట్టుకుని.

స్వాగత్ దాదాపు నక్షత్రాల దగ్గర విహరిస్తున్నాడు.

ఆమె చేయి పట్టుకుని- కలలో నడుస్తున్నట్టు నడుస్తున్నాడు. ఇంతలో కాలు మెలికపడి పడినట్టు తూలి-

"ఓ" అంటూ అతని భుజంమీద తల వాల్చింది.

పసిపిల్లాడు బొమ్మను పట్టుకున్నంత అపురూపంగా ఆమెను పట్టుకుని "ఏమైంది నవ్యా-" అన్నాడు కంగారుగా.

"ఏం లేదు చెప్పు స్లిప్ అయిందంతే-" అంది నవ్వుతూ అతని కళ్లలోకే చూసి-

"థాంక్స్ టు దట్ హై హీల్!" అన్నాడు అల్లరిగా ఆమెను చూస్తూ.

ఇంకో ఐదు నిమిషాల తర్వాత అందరిముందూ చెప్తాదువులే-

తొందరపడకు-అనుకుంది నవ్య.

"మేడ్ ఫర్ ఈచ్ అదర్"

"ఎంత అన్యోన్య దాంపత్యం?!"

"చిలకా గోరింకల్లా ఉన్నారు-"

వాళ్లిద్దర్నీ చూస్తూ బాహాటంగా కామెంట్ చేస్తున్నారు చాలా మంది. స్వాగత్ మైమరచిపోతున్నాడు.

నవ్య ఆనందంతో కసిగా నవ్వుకుంది.

డిన్నర్ సర్వ్‌చేస్తున్నారు.

అంతా ఉత్సాహంగా -ఆనందంగా కబుర్లు చెప్పుకుంటూ-నవ్వుతూ తుళ్లుతూ-ఆ వాతావరణాన్ని ఆహ్లాదంగా చేస్తున్నారు.

స్వాగత్ తన సహజ ధోరణిలో అందర్నీ

రవిశాస్త్రి పెళ్లి!



భారత క్రికెట్ జట్టులో ఆల్‌రౌండర్‌గా పేరొందిన రవిశాస్త్రి నటీమణులు అమృతాసింగ్, మాధురీదీక్షిత్‌లతో చక్కర్లు కొడ్తుంటాడన్న ఆరోపణలు ఎంతమాత్రం వాస్తవమో తెలియదు కాని, ఆ ఆరోపణలను పటాపంచలు చేస్తూ యిటీవల రవిశాస్త్రి ఓ యింటివాడయ్యాడు.

ఎటూ యిప్పుడు క్రికెట్ రంగంలో తన ప్రతిభను నిరూపించుకోలేక పోతున్న రవిశాస్త్రి ఓ ఇంటివాడయి తన ప్రతిభను 'అక్కడ' నిరూపించుకోవాలనుకున్నాడు కాబోలు ఢిల్లీకి చెందిన రీతూసింగ్‌ను వివాహం చేసుకున్నాడు.

బొంబాయిలో జరిగిన ఈ వివాహానికి సునీల్ గవాస్కర్, స్థానిక క్రికెటర్లు, కొంతమంది మిత్రులు హాజరయ్యారు.

1980-81లో భారత జట్టులోకి ప్రవేశించిన శాస్త్రికి కల్నల్ పి.ఎస్. అహ్లూవాలియా కూతురైన రీతూసింగ్‌తో గవాస్కర్ ద్వారా పరిచయమేర్పడింది. ఆ పరిచయం యిప్పుడు వివాహానికి దారితీసింది. ఇంతకూ రీతూసింగ్ గవాస్కర్ అభిమానిట!

లవ్ గేమ్

నవ్విస్తూ- ప్రతిచోట- నవ్య చేయిపట్టుకొని కనిపిస్తున్నాడు.

సరిగ్గా ఐదు నిముషాల తర్వాత టేబుల్స్ మధ్య కొచ్చి అంది శ్రీమతి.

"ఫ్రెండ్స్! అయాం శ్రీమతి-మిసెస్ స్వాగత్ ఫ్రెండ్‌ని!"

అందరూ మాటలాపి ఆమెనే చూస్తున్నారు.

ఎరుపు రంగు చుడీదార్‌లో అందంగా ఆకర్షణీయంగా ఉన్న ఆమె ఏం చెబుతుందోనని ఉత్సాహంగా చూస్తున్నారంతా.

"మిసెస్ స్వాగత్- మిస్టర్ స్వాగత్‌కి ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని-ఓ అమూల్యమైన బహుమతిని ఇవ్వాలనుకుంటున్నట్లు నాతో చెప్పింది. అంచేత ఆ అవకాశాన్ని ఆమెకిప్పుడు మనం ఇద్దాం-"

అంతా ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు.

అంత అపురూపమైన బహుమతి ఏమైయుంటుందా అని అందరూ ఉత్కంఠతతో చూస్తున్నారు.

నవ్య ఓసారి తన ఎడమ కాలి చెప్పును చూసుకుంది.

నెమ్మదిగా స్వాగత్ చేయిపట్టుకొని శ్రీమతి దగ్గరకొచ్చింది.

శ్రీమతి మాటలతో స్వాగత్ ఉలిక్కిపడ్డాడు. .తాను నవ్య మైకంలో పడి-అంతా మర్చిపోయి పిచ్చివాడిలా ప్రవర్తించాడు. కొంపదీసి- ఇది వాళ్ళిద్దరూ కలిసి ఆడుతున్న నాటకం కాదుకదా?

చిన్న బీజంలా మనస్సులో పడిన అనుమానం క్షణాల్లో మొక్కలు వృక్షమై....

అతని వెన్నులో చలి మొదలైంది.

ఇప్పుడు తనేం చేయడానికీ వీలులేని పరిస్థితి. తనను తానురక్షించుకోలేని వాతావరణాన్ని సృష్టించారిద్దరూ.

నుదిటి మీద చిరుచెమటలు పడుతుండగా అప్పుడు గుర్తొచ్చిందతనికా సంభాషణ.

శైలజకీ తనకీ ఏ సంబంధమూ లేదని తాను రుజువు చేయకపోతే- తనను చెప్పుతో కొట్టమన్నప్పుడు -ఆమె కళ్ళలో కనిపించిన కసితో కూడిన తృప్తి-ఆనందం.

ఇప్పుడు అదేపని- ఇంతమందిలో చేస్తే!?-

"బహుశా ఏ భార్య -తన భర్తకు- ఇలాంటి అమోఘమైన బహుమతిని ఇంతవరకూ చరిత్రలో ఇచ్చి ఉండదని నా ప్రగాఢ విశ్వాసం. ఇప్పుడు ఆ చరిత్రకెక్కి-చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోయే ఈ అపూర్వ బహుమతిని అందుకోబోయే మిస్టర్ స్వాగత్ నిజంగా అదృష్టవంతుడు-"

శ్రీమతి ఆనందంగా చెప్తోంది.

ఆమె పళ్ల మధ్య చూయింగమ్ కసిగా నలుగుతోంది.

స్వాగత్‌కు తన అనుమానం దృఢపడింది.

నవ్యను చూశాడు.

నవ్య అతన్ని చూసింది.

ఆకళ్లలో ఆనాటి కసితో గూడిన తృప్తి-ఆనందం.

అతని గుండె లయతప్పింది.

"ఇప్పుడు మీ అందరి సమక్షంలో-నవ్య తన భర్తకు బహుమతినిస్తుంది." అంది శ్రీమతి.

అంతా ఊపిరి బిగబట్టారు.

శరీరంలో రక్తాన్ని ఎవరో పీల్చివేసినట్టు తెల్లగా పాలిపోయాడు స్వాగత్.

నవ్య గట్టిగా ఊపిరి పీల్చి-

ఆనందం-తృప్తి-ఆవేశం-కసి-ఒకసారే ముప్పిరిగొని-ఎడమకాలిని కొంచెం ముందుకు జరిపి-నెమ్మదిగా వంగింది.

స్వాగత్ ఊపిరి పీల్చడం మర్చిపోయాడు.

(ఇంకా వుంది)

ఆంతర్యం

డాక్టర్ ఆర్వీయన్



మిట్ట మధ్యాహ్నం పన్నెండు గంటలు దాటింది. వైశాఖ మాసపు ఎండ నిప్పులు చెరుగుతోంది. పెద్ద పెద్ద చెట్ల మధ్య వున్న రెండంతస్తుల భవంతి నిశ్శబ్దంగా వుంది. భవంతి ఔట్ హౌస్ ముందున్న గున్నమామిడి చెట్టు కింద మంచం వాల్చుకుని పడుకున్న రేవతి మనసులో సుడిగుండాలు తిరుగు తున్నాయి. తుఫాను చెలరేగుతోంది.

రేవతి పాతికేళ్ళ వితంతువు. అందానికి మారుపేరు. ఆరు నెల్ల క్రితం తన నాలుగేళ్ళ కొడుకుతో లాయర్ గోపాలరావు గారింటికి హౌస్ కీపర్‌గా వచ్చింది. దగ్గరి వారెవరూ లేకపోవడంతో, భర్త పోగానే ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకుంది.

ప్రతి వారూ ఆమెలోని అందాన్నీ వయసునీ చూసేవారే గానీ, నిర్భాగ్యురాలయిన ఓ యువతిగా గానీ, దిక్కులేని ఓ తల్లిగా గానీ ఎవరూ చూళ్ళేదు.

అలాంటి సమయంలో గోపాలరావు గారి భార్యకి అనారోగ్యం అనీ, ఆమెకి సేవలు చెయ్యడానికీ, ఇల్లు చూసుకోవడానికీ బాదరబందీ లేని ఓ మనిషి కావాలని ప్రకటించిన ఓ పేపర్‌లోని మేటర్ ఆమెకంట పడింది.

అంతే! ఆమెకి పెద్ద నిధి దొరికినట్టయింది. వెంటనే గోపాలరావు గారింటికి వెళ్ళి తన పరిస్థితి చెప్పుకుని, తనకి, తన బిడ్డకి ఇంత ఆశ్రయం ఇమ్మని వేడుకుంది. వాళ్ళు పెద్ద మనసుతో అంగీకరించారు.

నలభై అయిదేళ్ళ గోపాలరావు జన్మతః స్థితి పరుడు. అతని భార్య పార్వతి హఠాత్తుగా ఏదో నరాల జబ్బుతో మంచం ఎక్కింది. దగ్గర వారెవరూ లేనందున మనిషి కావాలని పేపర్ ప్రకటన ఇవ్వడం,

మీ జి.కె. ఎంత?

1. 'విత్‌ఔట్ ఫియర్ ఆర్ ఫేవర్' అనే గ్రంథ రచయిత ఎవరు?
2. మహాత్మాగాంధీగారి ఆత్మకథను గుజరాతీ నుంచి ఆంగ్లంలోకి అనువదించినది ఎవరు?
3. ప్రపంచ కొకైన్ (మత్తుమందు) రాజధాని అని ఏ నగరాన్ని పిలుస్తారు?
4. భారతదేశపు మొట్టమొదటి ఎలక్షన్ కమీషనర్ ఎవరు?
5. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన సంస్థ ఏది?
6. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ ఎంత మంది భారతీయులకు లభించింది?
7. 1989వ సంవత్సరం కాళిదాస్ సమ్మాన్ అవార్డు (సంగీతంలో) ఎవరికి లభించింది?
8. 1989 సంవత్సరం డిశంబర్ 31న ప్రపంచంలోని అన్ని గడియారాలు ఒక 'సెకెను' వెనకకు సవరించారు. ఈ విధంగా యిప్పటి వరకు ఎన్నిసార్లు సవరించారు?
9. ప్రస్తుత ఒ. ఎన్. జి. సి. ఛైర్మన్ ఎవరు?
10. 'ఇక్రిశాట్'ని పూర్తిగా వ్రాయండి.

- జైకిరణ్

(జవాబులు ఈ సంచికలోనే)

రేవతి వచ్చి చేరడం జరిగి పోయింది.

గోపాలరావు గారికి పిల్లలంటే చాలా ఇష్టం. అయితే అతనికి సంతానం కలగలేదు. దానికి తోడు పార్వతి సంసార జీవితానికి పనికిరాదంటూ డాక్టర్లు ముద్ర వేశారు.

ఇది విన్న పార్వతి కృంగిపోయింది. భర్త ఓదారుస్తుంటే–

"నా వల్ల మీకు సుఖం వుండదు. మీరు ఇంకో అమ్మాయిని పెళ్ళి చేసుకోండి" అంటూ గొడవ చేసింది. అందుకు గోపాలరావు సీరియస్‌గా అయిపోయాడు.

"నాకే ఇలాంటి పరిస్థితి వస్తే, నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకుంటావా?" అంటూ ఆమెని మరి మాట్లాడనీకుండా చేశాడు.

ఇదంతా విన్న రేవతి వాళ్ళ అన్యోన్యానికి ఆశ్చర్యపోయింది. అలాంటి దంపతుల ఆశ్రయం దొరికినందుకు పొంగి పోయింది.

అయితే ఆమె ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు. కారణం గోపాలరావు మాటల్లో చూపుల్లో ఏదో మార్పు.

"ఈ పుణ్యాత్ముడిలో కూడా స్వార్థం ప్రవేశించిందా!" అన్న అనుమానం, "ఇంతై వటుడింతై" అన్నట్టు నానాటికీ పెరిగి పోతోంది.

ఓ రోజు రాత్రి బాబుకి కడుపు నెప్పని ఏడుస్తుంటే ఏదైనా మాత్ర ఇస్తారేమో అని గోపాలరావు గది దగ్గరి కొచ్చింది రేవతి.

తలుపు తట్టబోయి, లోపల్నించి సన్నగా మాటలు వినిపిస్తుంటే తక్కున ఆగిపోయింది.

"పార్వతీ.... రేవతికి ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు... ఒక వేళ చెప్పినా ఆమె ఒప్పుకుంటుందన్న నమ్మకం నాకు లేదు..." మెల్లగా అన్నాడు గోపాలరావు.

"అడిగి చూద్దాం. తనకీ అయిన వాళ్ళెవరూ లేరుగా...." అంది పార్వతి.

"నువ్వు అడుగుతావా?"

"వీలు చూసుకుని అడుగుతాను. మీరూ అడగండి..."

"ఇది.... పాపం అంటావా..." గోపాలరావు గొంతు ఒణికింది.

"ఏం కాదు. పరవాలేదు ఆమె కాదనదను కుంటాను. తనూ అందంగా వుంది. వయసులో వుంది. ఈ పరిస్థితిలో ఆమె ఒంటరిగా ఎలా బతగ్గలదు!.... కొడుకుని పైకి తీసుకు రావాలిగా" ఏదో ఆలోచిస్తూ అంది పార్వతి.

తర్వాత మరికాస్సేపు రేవతిని గురించే మెల్లగా మాట్లాడు కున్నారు దంపతులు.

ప్రతిమలా అయిపోయింది రేవతి. వాళ్ళ మాటలవల్ల ఆమెకి మరిన్ని అనుమానాలు చుట్టుముట్టాయి. మందు అడక్కుండానే తన ఇంట్లోకెళ్ళి, కొడుక్కి ఇంత పంచదార నీళ్ళిచ్చి పడుకోబెట్టింది.

ఆ రాత్రి ఆమెకి కనురెప్ప మూత పడలేదు. మర్నాడు ఒంట్లో బాగా లేదంటూ చెట్టుకింద పడుకుంది.

"అమ్మా" అంటూ వచ్చాడు బాబు. మామిడి చెట్టుకింద పరధ్యానంగా పడుకున్న రేవతి మెల్లగా లేచింది.

పది రోజులు భారంగా గడిచి పోయాయి.

ఎవరికి వారే ఆమెతో ఏదో చెప్పాలని ఆరాటపడుతున్నారు. కానీ ఎందుకో వెనకాడు తున్నారు.

ఆ రోజు రేవతి వంట చేస్తుండగా పిల్లిలా వచ్చాడు గోపాలరావు.

"ఏవిఁటి బాబుగారూ... ఏం కావాలి?" తన మనసులోని కంగారు కనిపించనీకుండా అందామె.

క్షణం తటపటాయించిన గోపాలరావు–

"పార్వతి నీకేమైనా చెప్పిందా రేవతీ!" అన్నాడు మెల్లగా.

"చెప్పలేదే... దేన్ని గురించి?" అమాయకంగా అంది రేవతి.

"రేవతీ!... నువ్వు అపార్థం చేసుకోనంటే ఒక్క మాట" గొణిగినట్టు అన్నాడతను.

రేవతికి కాలికింది భూమి కదిలినట్టయింది.

"ఏవిఁటి బాబుగారూ?" అంది మెల్లగా.

"చిన్న తనంలోనే ఆ దేవుడు నీకు తీరని అన్యాయం చేశాడు...." విషయాన్ని కొస్తున్నట్టు అని క్షణం ఆగాడతను.

"చెప్పండి".

"నీ కభ్యంతరం లేకపోతే.... అతని మాట పూర్తి కాకుండానే–

"అమ్మా" అంటూ వచ్చాడు బాబు.

గోపాలరావు మాటతో గుండె క్షణం ఆగినట్టయి, కొడుకు రావడంతో కాస్త తేరుకుంది రేవతి.

గోపాలరావు మొహంలో అంతులేని నిరాశ కనిపించింది.

"ఏవిఁటి బాబుగారూ... ఏదో చెప్ప బోయారు?" కొడుకుని పొదివి పట్టుకుంటూ అంది.

"ఏం లేదులే" అంటూ ఎవరో తరుముతున్నట్టు అవతలికెళ్ళి పోయాడు గోపాలరావు.

అప్పటికి తేలిగ్గా వూపిరి తీసుకుంది రేవతి. అతనడగబోయేది వూహించిందామె. ఆమె మనసులో సుడిగుండాలు సుళ్ళు తిరుగుతున్నాయి.

అదేం గమనించని పార్వతి ఆ రాత్రి రేవతి భోంచేస్తుంటే వచ్చి ఎదురుగా కూర్చుంది.

ఏదో అడగడానికే వచ్చిందని గ్రహించిన రేవతి గుండె దడదడలాడింది.

"ఏం కావాలమ్మా?" అంది బలవంతంగా నవ్వుతూ.

"చెప్తాను. నువ్వు భోజనం అదీ సరిగ్గా చేస్తున్నావా?.... నేను కనుక్కోవడమే లేదు. నా రోగానికి స్వంత చెల్లెల్లా దగ్గరుండి చూసుకున్నావ్. కాబట్టే ఈ మాత్రం నడవగలుగుతున్నాను" అభిమానంగా చూస్తూ అంది పార్వతి.

"అలా అనకండమ్మా! మీలాంటి ఇల్లు, మీలాంటి అంత నాకెక్కడ దొరుకుతుంది! మీదీ, బాబుగారిదీ కూడా పెద్ద మనసు కాబట్టి... మమ్మల్ని స్వంత మనుషుల్లా చూసుకుంటున్నారు...." అంది రేవతి.

"స్వంత మనుష్యులకిందే లెఖ్ఖ" నవ్వింది పార్వతి. రేవతి తృప్తిపడింది.

"రేవతీ.... బాబుగారు విషయం నీకు చెప్పారుగా!" మెల్లగా అంది పార్వతి.

"దేన్ని గురించి?" అమాయకంగా అంది రేవతి.

క్షణం తటపటాయించింది పార్వతి.

"చెప్పండమ్మా! పొద్దున ఏదో చెప్పాలని వచ్చి చెప్పకుండానే వెళ్ళిపోయారు. మీకు తెలిస్తే మీరు చెప్పండి."

"నన్ను.... నన్ను రాక్షసి అనుకోవుగా?" పార్వతి గొంతు ఒణికింది.

"ఛ! ఛ! మీరు రాక్షసేమిటి. చెప్పండి" బలవంతంగా నవ్వింది రేవతి.

పార్వతి గొంతు సవరించుకుని ఏదో చెప్పబోతుంటే, గోపాలరావు పిల్చాడు హాల్లోంచి.

"ఏవిఁటి?" కదలకుండానే అంది పార్వతి.

"కల్పనా వాళ్ళొచ్చారు" అన్నాడు గోపాలరావు వంటింట్లో కొస్తూ.

గభాల్న లేచింది పార్వతి. కల్పన పార్వతి ఫ్రెండ్. పక్క వూళ్ళో వుంటారు. పార్వతి లేచి హాల్లో కెళ్ళిపోయింది.

అప్పటికి వూపిరి అందింది రేవతికి.

కానీ మర్నాటి నించీ హడలి పోతోంది ఏక్షణాన ఏం మాటలు వినాల్సొస్తుందో అన్నట్టు.

ఎదురు చూస్తున్న పిడుగు ఏక్షణానైనా పడచ్చు. ఆ పిడుగు పడితే తనేమై పోతుంది? ఏమౌతుంది? మళ్ళీ వీధిన పడుతుంది. ఈ గండం గడిచేదెలా? ఇదే ఆలోచన రాత్రింబవళ్ళు ఆమెని వేధించ సాగింది. రానురానూ గోపాలరావు ప్రవర్తన ఆమెని మరింత కంగారు పెడుతోంది.

ఆమెతో ఒంటరిగా మాట్లాడాలని తహతహలాడి పోతున్నట్టు స్పష్టంగా తెలిసి పోతోంది. అంతేగాక గోపాలరావు, పార్వతి ఏదో గుసగుస లాడుకోవడం, తను వచ్చేసరికి తక్కున ఆపెయ్యడం ఆమె గమనిస్తూనే వుంది.

ఆ ఇల్లొదిలి పోవడం తప్ప మరో మార్గం కనిపించ లేదామెకి. అయితే బాబుకి వాళ్ళ దగ్గర చాలా చనువు ఏర్పడింది. వాళ్ళు కూడా వాణ్ని అపురూపంగా చూస్తున్నారు. వాడి మంచి చెడ్డలు చూడ్డమే గాక వాణ్ని స్కూల్లో కూడా

అంతర్యం

చేర్చాలనుకుంటున్నారు. వాళ్ళ ఔట్‌హౌస్ ఇచ్చినా బాబు ఎప్పుడూ పార్వతమ్మ దగ్గరే వుంటాడు కబుర్లు చెప్తూ.

"ఇలాంటి ఇల్లు మళ్ళీ తనకి దొరుకుతుందా దొరకదు.కానీ ఎలా?" ఇలా ఆలోచిస్తోందామె రాత్రిం బవళ్ళు.

ఆ రోజు గోపాలరావు ఆకలిగా లేదని భోజనానికి రాలేదు. ఒకో సారి అందర్నీ తినెయ్య మనీ తనకోసం టేబిల్ మీద ప్లేటు అదీ పెట్టి ఆమెని వెళ్ళి పొమ్మనీ చెప్పడం ఆయనకలవాటే.

అలాగే భోజనాలయ్యాక టేబిల్ మీద అన్నీ అమర్చి, ఇల్లంతా సర్దుకుని బైటికొచ్చింది రేవతి.

అప్పుడు రాత్రి పది గంటలు దాటింది. పార్వతి గదిలో ఏదో పుస్తకం చదువుకుంటోంది. రేవతి ఆమెకి చెప్పడానికి గదికేసి నడిచింది.

"రేవతీ!... అన్నం పెడతావా? సయించినంత తిని వెళ్తాను" అన్నాడు గోపాలరావు. రేవతి గుండె దడదడలాడింది. అయినా ధైర్యం తెచ్చుకుని "రండి బాబుగారూ" అంటూ వంటింటికేసి నడిచింది.

కంచం ముందు కూర్చున్న గోపాలరావు అన్నంలో చెయ్యి పెట్టి కలుపుతున్నాడు తప్ప ముద్ద నోట పెట్టలేదు.

రెండు నిమిషాలు భయంకర నిశ్శబ్దం ఆవరించిందా ప్రాంతమంతా.

"రేవతీ" మెల్లగా అన్నాడు గోపాలరావు.

అతను మెల్లగా పిల్చినా ఆమెకి పిడుగు పాటే అయింది.

"రేవతీ! ఎన్నాళ్ళనించో నిన్నో మాట అడగాలనుకుంటున్నాను.... కానీ ... సందర్భం కుదరలేదు... ఇన్నాల్టికి నువ్వు ఒంటరిగా కనిపించావ్... అందుకే ఆకలి లేక పోయినా భోజనం ముందు కూర్చున్నాను" అతని గొంతు మార్దవంగా వుంది.

"చెప్పండి బాబుగారూ!...." అతి ప్రయాసగా అంది రేవతి.

క్షణం సంకోచించాడతను.

"మా ఆవిడ కోరిక నీకు తెలుసుగా...!" నేల చూపులు చూస్తూ అన్నాడు.

ఆమె మాట్లాడలేదు.

నీకూ ఎవరూ లేరు. నీ బాబుని చదివించి ప్రయోజకుణ్ని చెయ్యడం నీ వల్ల అవుతుందనుకోను. నువ్వు అంగీకరిస్తే....."

"బాబుగారూ!"

"అపార్థం చేసుకోకు రేవతీ!... నువ్వంటే నాకు....."

"క్షమించండి బాబుగారూ" పడబోతున్న పిడుగుని ఆపాలన్నట్టు అరిచింది రేవతి.

"నీ కిష్టం అయితేనే.... బలవంతం ఏం లేదు. నా మనసులోని మాట చెప్పాను. బాబుని నా కన్నబిడ్డలా చూసుకుంటాను... వాడి మంచి చెడ్డలన్నీ......

అతని మాట పూర్తి కాకుండానే ఆమె కింద కూలబడి వెక్కి వెక్కి ఏడవ సాగింది.

గోపాలరావు కంగారు పడిపోయాడు.

"రేవతీ! ఏవిఁటిది!... నీ అంగీకారం అయితేనే ఏం జరిగినా! లే! లేచి కళ్ళు తుడుచుకో" అన్నాడు ఆమె దగ్గరగా వెళ్తూ.

ఆమె లేచి కళ్ళు తుడుచుకుంది. అప్పుడే పార్వతి వచ్చిందక్కడికి. ఇద్దర్నీ మార్చి మార్చి చూసి-

శతృఘన్‌తో సాయుధులు



ప్రధానమంత్రికో, రాష్ట్రపతికో, పెద్ద పెద్ద రాజకీయ నాయకులకో వారి నంటిపెట్టుకొని బాడీగార్డు లున్నారంటే అసహజం కాకపోవచ్చును కాని సినీనటులు కూడా బాడీగార్డుల్ని పెట్టుకుంటున్నా రంటేనే విచిత్రంగా వుంటుంది. శతృఘన్‌సిన్హా యింట్లో ముగ్గురు సాయుధుల్ని ఏర్పాటు చేసుకున్నాడట. ఒకడు టెరేస్ మీద, రెండవ వాడు లోపల, మూడవ వాడు బయట. వీళ్ళుగాక శతృఘన్ స్వయంగా పిస్తోలు పట్టుకు తిరుగుతుంటాడుట. అతని అనుచరుడు కూడా ఒక తుపాకీ చేత బట్టుకొని వుంటాడు. ఇంతమందిని శతృఘన్ ఎందుకు పెట్టుకున్నాడో ఎవ్వరికీ అంతు చిక్కటంలేదు. ఎవరైనా ప్రాణహాని తలపెడతా నన్నారేమో!

"ఏమిటి?" అంది.

జవాబుగా మరింత బావురుమంది రేవతి.

"నా మనసులోని మాట చెప్పాను. కానీ... ఆమెకిష్టం వున్నట్టు లేదు." తడబడుతూ అన్నాడు గోపాలరావు

"మీరు భోంచెయ్యండి" గంభీరంగా అంది పార్వతి. కానీ అతను భోంచెయ్యలేదు. చెయ్యి కడుక్కుని తన గదిలోకెళ్ళిపోయాడు.

"నీకిష్టం లేకపోతే ఇష్టం లేదని చెప్పు. అంతేగాని ఏడవడం దేనికి?.... నువ్వెళ్ళు" అనేసి తనూ బైటికి నడిచింది పార్వతి.

రేవతి మొహం వెలవెలబోయింది.

ఇంక ఆ ఇంట తనకి స్థానం లేదనుకుంది. అయితే ఆమె వూహ తప్పని త్వరలోనే తేలిపోయింది.

గోపాలరావు మళ్ళీ ఆమె దగ్గరికి రాలేదు. ఆమెని పలకరించలేదు. కానీ బాబుని మాత్రం ప్రాణంగా చూస్తున్నాడు. వాణ్ణి స్కూల్లో చేర్పాడు. ఖరీదైన బట్టలు కుట్టించాడు.

వాళ్ళ మంచితనం రేవతిని ఆలోచింపజేసింది. ఆలోచించింది. రోజుల తరబడి నెలల తరబడి ఆలోచించింది. చివరికి ఓ నిర్ణయానికొచ్చింది.

"ఆ బలహీనత తప్పితే గోపాలరావుగారు దేవుడు. భర్త మీది ప్రేమ ఆమెనలా మాట్లాడించింది గానీ. నిజంగా పార్వతమ్మగారు తనని తల్లిలా చూడ్డంలేదూ? వాళ్ళే ఆదుకోకపోతే తనేమైపోయేది. తన బిడ్డ ఏమైపోయేవాడు?

పార్వతమ్మగారు సంసార జీవితానికి పనికిరారు. కానీ ఆయన ఆరోగ్యంగా వున్నాడు. ఎవర్నో చేసుకుంటే ఆ వచ్చినామె పార్వతమ్మగారిని సరిగా చూడక పోవచ్చు. అందుకే ఆయన తనని చేసుకోవాలనుకుంటున్నాడు. తెగిన గాలిపటంలా అల్లాడుతున్న తనని దరికి చేర్చి తన జీవితానికో పరమార్థం చూపించిన ఆ దంపతుల పట్ల తనెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలి! ఆయన కోరిక తీర్చడం ద్వారా కాస్త రుణభారం తగ్గుతుందేమో".

అలా నిర్ణయించుకున్న తరువాత ఆమె మనసు కాస్త కుదుటపడింది.

మర్నాడు పొద్దున్నే పార్వతి దగ్గరకెళ్ళి తల దించుకుని మౌనంగా నిల్చుంది.

బాబు పార్వతమ్మ మెడ చుట్టూ చేతులు వేసి వూగుతూ ఏవో కబుర్లు చెప్తున్నాడు.

"బాబూ! నువ్వు వెళ్ళి ఆడుకో" అంది రేవతి. వాడు పార్వతమ్మకేసి చూశాడు.

"ఏమిటి!" వాణ్ణి తన పక్కన కూర్చో పెట్టుకుంటూ అంది పార్వతి.

"వాడు...."

"పరవాలేదు. చెప్పు... డబ్బేమయినా కావాలా?".. ఆమెనే పరిశీలనగా చూస్తూ అంది పార్వతి.

"ఉహూ" అంది రేవతి. ఆమెకెలా చెప్పాలో అర్థం కావడంలేదు.

"పరవాలేదు చెప్పు... ఎలాంటి విషయమైనా నేనేం అనుకోను" అనునయంగా అంది పార్వతి. రేవతి తన బిడ్డతో కలిసి వెళ్ళిపోతాననదు కదా అన్న

అంతర్యం

అనుమానం ఆమెనో క్షణం కలవరపరిచింది.

"ఆనాడు బాబుగారు...."

"ఆ విషయాలు ఇప్పుడెందుకు?"

"ఆ రోజు మీ కోరికని కాదన్నాను..."

"అది నీ ఇష్టం...." క్లుప్తంగా అంది పార్వతి.

"కానీ.... ఇప్పుడు ఒప్పుకుంటున్నాను"

"పార్వతీ!"

"అవునమ్మా! ఇప్పుడు మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను".

"ఎందుకు.... బాబు భవిష్యత్తుని దృష్టిలో వుంచుకునా?"

"....."

"అలా అయితే నీ నిర్ణయాన్ని మార్చుకో నక్కర్లేదు. బాబుకు మేం చదువు సంధ్యలు చెప్పించాలనే అనుకుంటున్నాం...." అంది పార్వతి గంభీరంగా.

"లేదు. నా బాబుని కంటికి రెప్పలా చూస్తారని నాకు తెలుసు. కానీ మీ మంచితనం నా నిర్ణయాన్ని సడలించింది. అన్నీ మీరు కోరినట్టే జరుగుతాయి" అంది రేవతి స్థిరంగా.

పార్వతమ్మ మొహం వెలిగిపోయింది. పెద్దగా పిల్చింది భర్తని.

అతను కంగారుగా పరిగెత్తుకొచ్చాడు.

"మన రేవతి ఒప్పుకుందండీ" ఆనందంగా అంది పార్వతి.

"నిజమా?" అతని కళ్ళు కూడా తళుక్కుమన్నాయి. అవునన్నట్టు తలూపింది రేవతి.

"ఓహ్! చిరకాల వాంఛ ఈనాటితో తీరిపోతోంది. నిజంగా నువ్వెంత మంచిదానివి రేవతీ. నా వంశం నిర్వంశం అయిపోదు. రేపే ఫంక్షన్ అరేంజ్ చేసి వీడు నా బిడ్డగా అనౌన్స్ చేస్తాను. నువ్వు నా కూతురువని చెప్తాను...." తనని తాను మర్చిపోయి పసివాడిలా ఆనందపడి పోతున్నాడు గోపాలరావు.

అతని చివరి మాటకి ఉలిక్కిపడింది రేవతి. "బాబుగారూ" అంది అప్రయత్నంగా.

బాబుగారు కాదమ్మా! బాబాయ్ అను. ఇకనించీ నువ్వూ నా బిడ్డవే. ఒకే కొడుకైనా, నా అంటూ ఎవరూ లేకపోయినా నీ బిడ్డని నాకు ఇచ్చేస్తున్నావ్! నిజంగా ఇది చాలా పెద్ద త్యాగం." బాబుని ఎత్తుకుని గిరగిర తిప్పేస్తూ అన్నాడు.

రేవతి మొహం వెలవెల పోయింది. అదేం గమనించని పార్వతి లేచి ఆమె తల నిమురుతూ-

"అవును రేవతీ! బాబుని చూసిన వెంటనే "వీడు మా బిడ్డయితే బావుండు" అనుకున్నాం. వీణ్ణి దత్తత చేసుకోవాలని ఎంతో ముచ్చటపడ్డాం. కానీ నిన్నడగడానికి జంకాం. చాలా రోజులు తర్జన భర్జనపడి చివరికి అడిగేశారాయన. అప్పుడు నువ్వు ఇష్టపడలేదు. ఇంక ఆ విషయం ఎత్తకూడ దనుకున్నాం. బాబుని మాకు దత్తత ఇవ్వక పోయినా వాడి మంచి చెడ్డలు చూడాలనే నిర్ణయించుకున్నాం. కానీ ఆ దేవుడు నీ మనసు మార్చాడు. ఇంక నువ్వు కూడా నా బిడ్డవే!" మురిపెంగా బాబుకేసి చూస్తూ అంది.

రేవతి కళ్ళు సిగ్గుతో వాలిపోయాయి.

"ఛ! ఛ! నేనెంత దారుణంగా వూహించాను? తల్లిదండ్రుల్లాంటి వాళ్ళ మాటల్లోని అర్థాల్ని గ్రహించలేక పాపపుటాలోచన చేశాను. నా పాపానికి నిష్కృతి లేదు.... నా కన్నీటితో ఈ దంపతుల కాళ్ళు కడిగినా నా పాపపు వూహకి పరిష్కారం కాదు" అనుకుని అమాంతం గోపాలరావు కాళ్ళ మీద పడి బావురుమంది.

"రేవతీ" కంగారుగా ఆమెని లేవదీశాడు గోపాలరావు.

"రేవతీ! నీకిష్టం లేకపోతే...." తన ఆనందానికి ఆనకట్ట వేస్తూ అంది పార్వతి.

ఇష్టం లేక కాదమ్మా! తల్లిదండ్రుల ప్రేమ ఎలా వుంటుందో ఎరగని నాకు తల్లిదండ్రుల్లాంటి మీరు దొరికి అనునయంగా మాట్లాడుతుంటే ఆనందం ఆపుకోలేకపోయాను. ఇంక నించి బాబు నా బిడ్డ గాదు. మీ బిడ్డ" మనస్ఫూర్తిగా అంది రేవతి.

లోకంలో వున్న ఆనందమంతా గోపాలరావు దంపతుల మొహాల్లో చోటు చేసుకుంది.

"ఆది దంపతుల వంటి ఈ దంపతులకి సేవలు చేసి నా రుణం రవంతైనా తీర్చుకుంటాను" అనుకుంది రేవతి.

వాళ్ళ మాటలకి పూర్తి అర్థం తెలియని బాబు కిలకిల నవ్వుతూ గోపాలరావు కాళ్ళని చుట్టేశాడు.

"ఎవరు కన్నారెవరు పెంచారూ నవనీత చోరుని ఎవరు కన్నారెవరు పెంచారూ" అన్న పాట రేడియోలోంచి మృదు మధురంగా వినిపిస్తోంది. ●

న్యాయచట్టం ప్రశ్నలు - జవాబులు



అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ., ఎల్.ఎల్.బి.

కె. సరోజాదేవి

ప్రశ్న:- ....?

జవాబు:- మీ ఎడ్రస్ వ్రాయలేదు. కనుక మీ ప్రశ్నకు సమాధానం ఇవ్వటానికి సాధ్యంకాదు.

యంద్ర రామారావు, రంగంపేట (తూర్పుగోదావరి జిల్లా)

ప్రశ్న:- నేను, నా మిత్రులు కొంత మంది బి. ఇడి. వ్యాసయి సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగాలు చేస్తున్నాము. మేము బి.ఇడి. స్కేలు కోరుతూ ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయగా మాకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. అయితే తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ వారు సదరు ఉత్తర్వును ఖాతరు చెయ్యలేదు. మేము తదుపరి చర్య ఏ విధంగా తీసుకోవలయునో తెలియజేయ ప్రార్థన.

జవాబు:- ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఏమిటో వివరంగా మీరు వ్రాయలేదు. ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు పెట్టుకున్నారేమో మీకు తెలియదు. లేనప్పుడు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు జిల్లా ప్రజా పరిషత్ అమలు పర్చాలి. ఇప్పుడు ప్రభుత్వం కలక్టర్లకు., జిల్లా అభివృద్ధి అధికార్లకు నియామకములు, బదిలీలకు అధి కారాలు ఇచ్చినట్లు పేపర్లలో వార్తలు వచ్చాయి. కనుక అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు కాపీ జతపర్చుతూ కలక్టర్‌కు, జిల్లా అభివృద్ధి అధికారికి లాయర్ నోటీసు పంపించండి. 15 రోజులలో ఉత్తర్వులు అమలు చేయనట్లయితే కంటెంప్ట్ ఆఫ్ కోర్టు చట్టము క్రింద ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ పెట్టండి. మల్లేశం కేసులో కోర్టు ధిక్కార నేరం క్రింద హనుమకొండ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌కు 15 రోజులు కారాగార శిక్ష మరియు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1986లో తీర్పు చెప్పారు. ఆ తీర్పు వివరాలు ఇవి:

వరంగల్ జిల్లాలోని హనుమకొండ పంచాయితీ సమితులలో ఉద్యోగం చేస్తున్న 7గురు ఉపాధ్యాయులను బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహమ్మద్ యూసఫ్ బదిలీ చేశాడు. ఆ ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ పెట్టుకొనగా వారిని 1986-87 విద్యా సంవత్సరంలో మరల వారి పాఠశాలలకు బదిలీ చెయ్యవలెనని హైకోర్టువారు 1986 మార్చి 19 తేదీన ఆదేశాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు హైకోర్టు ఆదేశాల ప్రకారం బదిలీ చెయ్యమని మే నెలలో పిటిషన్ పెట్టుకొన్నప్పటికి చెయ్యలేదు. జూన్ 4 తేదీన లాయర్ నోటీస్ పంపినప్పటికీ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బదిలీ చెయ్యలేదు. జూన్ 12 తేదీన బదిలీలపై ప్రభుత్వం విధించిన నిషేధం తొలగించునంతవరకు కోర్టు ఆదేశాలు అమలు చెయ్యడానికి వీలు లేదని సమాధానం పంపించారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యూసఫ్ హైకోర్టు ఆదేశాలు అమలు పర్చడం గురించి జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్‌కు వ్రాయగా, అతడు ప్రభుత్వానికి లేఖ వ్రాసెను. హైకోర్టు ఆదేశాలు అమలు పర్చడానికి నిషేధం అడ్డు రాదని జూన్ 30 తేదీన ప్రభుత్వం జవాబు పంపించారు. కాని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యూసఫ్ హైకోర్టు ఆదేశాలు అమలు పర్చకుండా జూన్ 7వ తేదీన ప్రమోషన్ మీద వెళ్ళిపోయాడు. అతని తర్వాత వచ్చిన ఆఫీసర్ హైకోర్టు ఆదేశాలు అమలు పర్చాడు. కోర్టు ధిక్కార నేరము క్రింద బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యూసఫ్‌మీద హైకోర్టులో ఉపాధ్యాయులు పిటిషన్ పెట్టారు. తన కౌంటర్ అఫిడవిట్‌లో కూడా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యూసఫ్ బదిలీలపై ప్రభుత్వం నిషేధం తొలగించినప్పుడే హైకోర్టు ఆదేశాలు అమలు పర్చడం గురించి పరిశీలించడం జరుగుతుందని హైకోర్టుకు తెలియపర్చాడు. హైకోర్టువారు ఈ వాదనను అంగీకరించలేదు. బదిలీలపై ప్రభుత్వం యొక్క నిషేధం వున్నప్పటికీ హైకోర్టు ఆదేశాలు అమలు పర్చాలని తీర్పు చెప్పారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహమ్మద్ యూసఫ్ బుద్ధిపూర్వకంగా హైకోర్టు ఆదేశాలు అమలు పర్చలేదు. కనుక కంటెంప్ట్ ఆఫ్ కోర్టు చట్టము (1971) లోని సెక్షన్ 12 ప్రకారం కోర్టు ధిక్కార నేరము క్రింద 15 రోజులు కారాగార శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ 4-8-1986 తేదీన హైకోర్టు తీర్పు చెప్పారు. ○

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

యువతా! కవితా!

బుక్కులు

పొయెట్రీ,
జామెట్రీ,
కెమిస్ట్రీ-
దీనంగా చూడకు దేన్నీ!
అయోమయమేనోయ్ అన్నీ!
ఫిజిక్సూ,
సివిక్సూ,
ఎకనమిక్సూ-
నీ వేపేచూస్తూ ఉంటాయ్!
తమ లోతు కనుక్కోమంటాయ్!
ఫైనల్సూ,
సెషనల్సూ,
ప్రాక్టికల్సూ-
రావేవీ నీకు సాయం!
ఔనౌను కావా లుపాయం!
ఉండాలోయ్ సిప్పల కోశం!
కావాలోయ్ ధైర్యం లేశం!
దొరకదటోయ్ ఓ అవకాశం?
కళ్ళంటూ ఉంటే చూసి,
పెన్నుంటే వ్రాసి!
పరీక్ష లొక పద్మవ్యూహం!
తప్పడమొక తీరనిశాపం!
(శ్రీశ్రీ గారి "మహాప్రస్థానం"లోని
"బుక్కులు" కవితకు పేరడీ.)

-భానుప్రసాద్

ఆహుతి


చిన్నది చిరుకోర్కెలతో అడుగెట్టింది
అత్తింట
అత్తసాధింపులకు రగిలింది ఆమె గుండెల్లో
మంట
ఓర్పు వహించి చూసింది కొన్నాళ్లు
చావన్నది వచ్చేది మరెన్నాళ్లకో
వెనుకనే వున్నది అత్తగారన్న అగ్నిగుండం
అనుకోలేదు అదే తనకు గండమని
అత్తగారు వేసిందొక అస్త్రం
చేసింది కోడలిమీద ప్రయోగం
పెట్టింది వెనుకగా కోడలి కొంగుకు నిప్పు
రగిలాయి ఆమె నిలువెల్లా అగ్నిజ్వాలలు
ఆహుతయింది ఆ మంటల్లో ఆమె శరీరం
విన్పించలేదెవరికీ ఆమె ఆర్తనాదం !

-మోదుకూరు లలితాప్రసాద్

అప్పుడు...

మనిషికి
తియ్యనిద్రాక్షపళ్లు
పుల్లగా అనిపించేదెప్పుడు?
అవి
తనకందనప్పుడు!
నాయకునికి
ప్రభుత్వపక్షం
ప్రతిపక్షమయ్యే దెప్పుడు?
అతనికి
పదవి లభించనప్పుడు!

-పి. ప్రశాంతి



తెలుసుకో!

చమురు ఉన్నంతవరకే దీపంవెలిగేది
వెలుగుఉన్నంతవరకే చీకటిభయపడేది
భయం ఉన్నంతవరకే మనిషి మాట
వినేది
మాట నిలకడున్ననాడే మనిషిగా గుర్తిం
చేది
గుర్తింపు ఉన్ననాడే విలువతోడయ్యేది
విలువకన్ననాడే మనిషి కీర్తింపబడేది
అందుకే తమ్ముడూ
చెడుచెప్పకు,చేటు తలవకు
మనిషిని కలుసుకో... మేలునుకోరుకో
అవేనిన్ను నడిపిస్తాయి తెలుసుకో!

-బత్తుల అప్పలరాజు

మనసు-మనిషి

మనసు, 'కోతి'అయితే
మనిషి అవుతాడు 'పశువు'!
మనసు 'నీతి' అయితే
మనిషి, 'అవుతాడు', 'వసువు'!
మనసులో 'మానవత్వం' ఉంటే
మనిషి, అవుతాడు 'శిశువు'
మనసులో 'దానవత్వం' ఉంటే
'ఇంకో మనిషి' అవుతాడు 'బలిపశువు'
మనసులో 'అవినీతి' ఉంటే,
మనిషి చెప్తాడు 'నీతిసూక్తుల ఆశువు'!

వి.జె. ప్రసాద్

రెండు నడకలు

మనిషి జీవితం
రెండు నడకల ప్రయాణం...
ఒకటి కాళ్లతో
రెండు వయసుతో!
మొదటి నడక గమ్యపు
దూరాన్ని తగ్గిస్తుంది!
రెండో నడక మృత్యువుకి
దగ్గర చేస్తుంది!
మొదటి నడక ఆపితే
ముందుకు సాగదు
రెండో నడక ఆపలేము
అదిఆగక ముందుకుసాగుతునేవుంటుంది.

-మానస

ఓ మనిషీ!

విలాసాల మేడల్లో
నివసించే ఓ మనిషీ!
ఒంటిపైన జానెడు బట్టలేని
ఆడకూతురు నీ మేడలోకి వస్తుంటే
ఆమె ఒంటినిండా బట్టలతో
తిరిగి బయటకు వస్తుందని
కలలు కన్నాను.
నీ ఔదార్యాన్ని తలచుకుని
మురిసిపోయాను.
కానీ,
వున్న జానెడు బట్ట
పీలికలై పోగా
సర్వమూ నీచేత దోచుకోబడి
ఏడుస్తూ వస్తున్న ఆమెని చూసి
జాలిపడ్డాను
నీ వెప్పటికీ మారవని
నీమీద బెంగ పడ్డాను...
ఓ మనిషీ!

-దగాని సుధ


కమల్, విజయశాంతి ఉత్తములుగా 1989 నంది అవార్డులు!



ఉత్తమనటుడు



ఉత్తమ నటి



ఉత్తమ సహాయనటుడు



ఉత్తమ సహాయనటి

ఉత్తమ చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా నంది అవార్డులను అనవాయితీగా యిస్తున్న విషయం తెలిసినదే.

1989 సంవత్సరానికి ఉత్తమ చిత్రాలను, ఉత్తమ నటీనటులను ఎంపిక చేసేందుకు జస్టిస్ జి. రామానుజులు నాయుడు అధ్యక్షతన కమిటీ ఏర్పాటైంది.

ఆ కమిటీ '89 సంవత్సరానికి ఉత్తమ నటుడిగా పద్మశ్రీ కమల్ హాసన్ (ఇంద్రుడు-చంద్రుడు)ను, ఉత్తమ నటిగా విజయశాంతి (భారతనారి)ని నంది అవార్డులకు ఎంపిక చేసింది.

మొదటి ఉత్తమ చిత్రంగా ఎన్నికైన 'గీతాంజలి' చిత్రం ఆరు అవార్డులను గెలుచుకొని బంగారు నందిని దక్కించుకుంది.

రెండవ ఉత్తమ చిత్రంగా ఎన్నికైన 'మౌనపోరాటం' రజత నందిని, మూడవ ఉత్తమ చిత్రంగా ఎన్నికైన 'సూత్రధారులు' కాంశ్య నందిని స్వీకరించాయి.

కాగా 'సీరాజనం' చిత్రంలో నటించిన శరత్ బాబు ఉత్తమ సహాయనటుడిగాను, 'స్వాతి చినుకులు' చిత్రంలో నటించిన జయసుధ ఉత్తమ సహాయ నటిగాను, 'గీతాంజలి' చిత్రంలో నటించిన వేలు ఉత్తమ హాస్య నటుడిగాను ఈ అవార్డులకు ఎంపికయ్యారు.

ఉత్తమ విలన్‌గా 'అంకుశం' రామిరెడ్డి అవార్డునందుకున్నారు. ' ఉత్తమ సంగీత దర్శకుడి అవార్డు ఒ.పి.నయ్యర్ (నీరాజనం) దక్కించుకోగా ఉత్తమ నేపథ్యగాయనిగా పి. సుశీల (గోదావరి పొంగింది), ఉత్తమ దర్శకుడిగా రాంగోపాల వర్మ (శివ), ఉత్తమ నేపథ్య గాయకుడిగా ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం (నీరాజనం) ఎంపికయ్యారు.

ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డు సత్యానంద్ (అడవిలో అభిమన్యుడు)కు, ఉత్తమ సంభాషణాల రచయిత అవార్డు ఎం.వి.ఎస్. హరి నాథరావు (భారతనారి)కు, రెండవ ఉత్తమ కథారచయిత అవార్డు శ్యాంప్రసాద్ రెడ్డి (అంకుశం)కు, ఉత్తమ గీత రచయిత అవార్డు మల్లెమాల (అంకుశం)కు దక్కాయి.

'గీతాంజలి' చిత్రం ఉత్తమ చిత్రం అవార్డుతోపాటు ఉత్తమ కథా రచయిత (మణిరత్నం) అవార్డును, ఉత్తమ సినిమాటోగ్రఫీ (శ్రీరాం), ఉత్తమ కళాదర్శకత్వం (తోట తరణి), ఉత్తమ హాస్యనటుడు (వేలు), ఉత్తమ నృత్య దర్శకత్వం (సుందరం) అవార్డులను కూడా చేజిక్కించుకుంది.


ఈసారి కొత్త దర్శకుల ఉత్తమ చిత్రం అవార్డు 'శివ' చిత్రం దర్శకుడు శ్రీ రాంగోపాల వర్మకు లభించింది.

ఉత్తమ ఆడియోగ్రఫీ అవార్డుకు స్వామినాథన్ (సూత్రధారులు)ను, ఉత్తమ ఎడిటింగ్ అవార్డుకు గౌతం రాజు (భారతనారి)ను, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ అవార్డుకు కొండయ్య (మౌనపోరాటం)ను కమిటీ ఎంపిక చేసింది.

ఉత్తమ జ్యూరీ అవార్డులు-వి.గజపతిబాబు (అడవిలో అభిమన్యుడు), కె.ఆర్.విజయ (సూత్రధారులు), సీత (ముత్యమంత ముద్దు) లకు లభించాయి.

○

ఆకాశంలో తొలకరి మబ్బులు తొంగి చూస్తున్నాయి. చల్లగా మెల్లగా సాగిపోతున్న పిల్లగాలి మల్లె, మాలతుల పరిమళాన్ని క్రమం తప్పక ఇంటింట పంచుకు పోతున్నది. దూరాన రేడియో తీయగా హాయిగా పాడుతున్నది. వీధులలో విద్యుద్దీపాల వరుసలు తీరి బారులుగా కూర్చిన ముత్యాల తోరణాలలా మెరసి పోతున్నాయి.



చక్కని పరిసరాలు, ఆనందకరమైన ప్రకృతి ఆకాశంలో మబ్బులతో దోబూచులాడే జాబిల్లి ఇవన్నీ కలిసి కూడా డాబా గోడ కానుకుని తదేకదీక్షతో దేనికోసమో ఎదురు చూస్తున్న రాధ మనోభావాలని కదల్చలేక సిగ్గుతో తలవంచాయి.

జ్ఞాపకాల పుటలలో, కాలంతో కలిసి పయనించి, చివికి జీర్ణించిన పంక్తులతో, అక్షరాలను ఆతృతగా ఎన్నుకొంటున్నది రాధ, కన్ను చెమర్చే, మనసు వోదార్చే మాటల కోసం. నేడు శూన్యమయితే, నిన్నతలచి సంతోషించు, రేపు కోసం నిరీక్షించు అంటారు ఆశావాదులు. నేడు, నిన్న, రేపులలో భేదమే లేకుంటే, అన్నీ కలసి సమిష్టిగా ఎదురు దెబ్బతీస్తే తట్టుకొనే మార్గం ఏమిటి? వీటి నుండి తప్పుకొనగల్గేవారు ఎంత మంది?

"చిన్నప్పటి నుంచి నీ తత్వమే ఇంత! ఏదో కారణ కార్యాల నూహించి అనవసరంగా నువ్వు బాధ పడ్తావు, ఇతరులను బాధ పెడ్తావు" అంటుంది అమ్మ.

బాధపడడం, సుఖించడం అన్నవి మనుష్యుల మనస్తత్వాలపై ఆధారపడి ఉంటాయి. ఎంతటి కష్టాలలో నైనా మనసు నరికట్టి చిరునవ్వు నవ్వగల్గేవారు లేకపోలేదు. అలాగే ఏ చిన్న తాకిడికి తట్టుకోలేక, చిగురాకులా అల్లల్లాడిపోయేవారు కోకొల్లలు. కష్టాలు అన్న దానికి నిర్వచనం చెప్పబోవడం అంత సులువైన పనికాదు. ఒకరి దృష్టిలో వేదనగా పరిణమించింది ఇంకొకరికి అల్ప విషయంగా తోచవచ్చు. నిరుపేద తినేందుకు తిండి, ఉండేందుకు ఇల్లులేక కష్టపడుతూంటే, ధనవంతుడు తన ధనాన్ని ఖర్చు పెట్టే దారి తోచక బాధపడతాడు.

ఇంక చిన్న పిల్లల వేదనలు పెద్దలకి నవ్వు పుట్టిస్తూ వుంటాయి. వారి బుద్ధికి అందలి ప్రతి చిన్న కదలికా వారికి సమస్యే. ఎన్నో తీరని సందేహాలలో బాధపడు తుంటారు. అమ్మనో, అమ్మమ్మనో వేధించి, జవాబు పొందేవరకు వారికి తోచదు.

అది వేసవి కాలం. రాధ అమ్మమ్మ వొడిలో తలవుంచి ఆకాశం వైపు చూస్తున్నది.

"డాబాపై కూడ గాలన్న మాట లేదు. ఏం ఎండలు, ఏం ఎండలు" అంటూ అమ్మమ్మ విసనకర్ర అందుకుంది.

"ఉండమ్మమ్మా! కొంచెం సేపు విసరకు" అన్నది రాధ.

"ఏం ఉక్కగా లేదుటే" అని ప్రశ్నించింది అమ్మమ్మ ఆశ్చర్యంగా. అమ్మమ్మ మాట రాధకి



విన్పించలేదు. ఆ మేఘం లేడిలా ఎంత చక్కగా వుంది. కొమ్ములూ తలా తోకా, కాళ్ళు అచ్చు నిన్న సర్కసులో చూసిన లేడిలా వుంది. అలా తొందరగా ఎందుకు పారిపోతున్నది? వెనక నుంచి పులి వస్తున్నదా? లేదు చెవులపిల్లి వస్తున్నది. అదీ పరుగెడుతున్నది. ఎందుకో!

'అమ్మమ్మా!'

"ఏం రాధా?"

"మేఘాలన్నీ ఎక్కడికి పోతున్నాయి?"

"దేవుడి దగ్గరకమ్మా! దేవుడు వాటి నన్నింటిని కూడ బెట్టి మనకి వర్షం ఇస్తాడు."

"మనమే ఎందుకు కూడబెట్టుకో కూడదు అమ్మమ్మా! చక్కగా నా బుల్లి పెట్టినిండా పోసుకుని ఆడుకొందును కదా!"

"ఆ మేఘాలు మనకి అందవమ్మా. అవి అలా దూరంగా మనల్ని వూరిస్తూ ఆకాశం మీద పరుగులు తీస్తాయి. దగ్గరికి వస్తే అంతా ఆవిరి పొగ. ఏముంటుంది అందులో!"

అనాడు అందని మేఘాల గురించి బాధ పడింది రాధ. ఒక్క మేఘాలేకాక జీవితంలో దూరంనించి ఊరించి అందీ అందకుండా తప్పుకుపోయేవి అనేకం వుంటాయని ఆమెకి తెలియదు.

* * * * *

సుబ్బయ్య ఇంటిలోంచి హార్మోనియము సరిమాగరి' అంటున్నది. పంకజం బొంగురు కంఠంతో 'లంబోదర' అంటున్నది ఏమాత్రం సంగీత పరిచయమున్న వాళ్ళయినా. ఆ అపస్వరం. ఆ గొంతూ వినలేక చెవులు మూసుకోవలసినదే. సుబ్బయ్య మాత్రం తన కూతురి పాట విని పొంగిపోతాడు.

"అమ్మా! నాకు సంగీతం చెప్పించవే" రాధ ప్రాధేయంగా అడిగింది తల్లిని. అంత చిన్న వయస్సులో నుండి తన కోర్కె తీరేదికాదేమో అన్న సంశయమే ఆమెను తల్లి దగ్గర ప్రాధేయపడేలా చేసింది. రాధకి తమ సంసారం గురించి కొంతవరకు తెలుసు. తండ్రికి వచ్చే కొద్దిపాటి జీతంతో సంసారం గడవాలి. తల్లి ఎంత కప్పుకుందామన్నా ఆ వెలితి కనిపిస్తూనే వుండేది. పండగలకి తోటి పిల్లలు కొత్త పరికిణీలు, 'ఫ్రాకులు' తొడుక్కుని తిరుగుతుంటే, ఇంటిలో వుతికిన పరికిణీ కట్టుకుని 'నాదీ కొత్తదే' అని దబాయించేది తోటి పిల్లలను.

రామనాధంగారి సంసారం గురించి ఆ చుట్టు ప్రక్కల అందరికీ తెలుసు. రాధ మాటలకి తోటి పిల్లలు పగలబడి నవ్వి ఇప్పుడే దర్జీ దగ్గరనుంచి మీ నాన్న తెచ్చాడుకదూ! అనేవారు. ఆటలు మాని కళ్ళనీళ్ళతో రాధ ఇంటికి తిరిగి వచ్చేది.

"అమ్మా! ఏమంటావమ్మా!" రాధ హెచ్చరించింది.

"అలాగేనమ్మా! వచ్చే నెల నుంచి నేర్చుకొందువు గాని" అన్నది తల్లి. ఆ వచ్చేనెల ఎప్పటికీ ఈనెలగా మారదని రాధ తల్లికి తెలుసు.

చిన్నారి రాధ మాత్రం తాను వచ్చే నెల నుంచి సంగీతం నేర్చుకుంటానని. తన నేస్తురాళ్ళకి చెప్పింది. అంతా మరొకసారి గుసగుసలాడేవారు.

(డిశంబర్21, 1962 ఆంధ్రసచిత్రవారపత్రిక నుంచి)

ఈసారి రాధ కళ్ళనీళ్ళు నింపుకోలేదు.

"నేర్చుకొన్నప్పుడు చూస్తారుగా" అంది వుక్రోషంతో.

★ ★ ★ ★ ★

'పెళ్ళి పీటల మీదున్న కూతుర్నీ, అల్లుణ్ణీ చూసి కళ్లొత్తుకున్నారు రామనాథం దంపతులు.

"నువ్వు అదృష్టవంతురాలివి రాధా!" అన్నది తల్లి.

"నీ మొగుడు దేవుడిలాంటి వాడమ్మా" అన్నాడు తండ్రి.

"చదువుకున్న కుర్రాళ్లంతా ఇలా కట్నాలు తీసుకోమంటే!" అనుకొన్నారు అమ్మలకన్న అయ్యలు.

"అల్లుడేం చదువుతున్నాడమ్మా?" ప్రశ్నించిందో ముత్తయిదువు.

"ఇంటరు పాసయాడు. డాక్టరు చదువుతాడుట" అన్నది రాధ తల్లి గర్వంగా.

ఒక్క క్షణం తల పైకెత్తి చూసింది రాధ "నిజంగానా" అన్నట్లు.

"మరేమనుకొన్నావు" కళ్లతో నే జవాబు చెప్పాడు పెళ్లికొడుకు.

రాధ మనసు ఆనందంతో నిండిపోయింది. డాక్టర్లంటే అందరిలాంటి వారు కారని రాధకి చిన్నతనం నుంచి ఓ అభిప్రాయం.

ఆపత్సమయాలలో వాళ్ళు దేవుళ్లలా కన్పిస్తారు. అందరికీ డబ్బుంటుందా వైద్యం చేయించుకోను? డాక్టరు నిర్దయుడైతే ఎంతోమంది పేదలు తమ ఆత్మీయుల్ని కోల్పోవలసి వస్తుంది. తన రాజా అలాటివాడు కాడు. అతను ఉచితంగా మందులిస్తాడు. తాను రోగులకి సేవ చేస్తూ అతనికి సహాయపడుతుంది. తనకి చదువే వుంటే....

"ఒదినా నువ్వు ఏం చదువుకున్నావు?" మరదలు పిల్ల ప్రశ్నకి రాధ సిగ్గుతో బుర్రవంచుకుంది.

"అన్నయ్య నిన్ను చదివిస్తాడుట. అమ్మతో చెప్తున్నాడు."

అందని మేఘాలు

"అంత అదృష్టమా" అనుకొంది రాధ తనలో.

★ ★ ★ ★

"మెడిసిను చదువుతానన్నారుగా" అని ప్రశ్నించింది రాధ.

"నిజమే. అనుకొన్నాను కాని నాన్న వొప్పుకోవటం లేదు. దూరం పోవద్దంటుంది అమ్మ. ఏం చెయ్యడం? పోనిద్దూ నా మట్టుకి ఏదైనా ఒకటే, రాణించగల్గితే దేనిలోనయినా రాణించవచ్చు. ఇంతకీ నీకే పట్టింపు లేదు కదా?" అన్నాడు రాజా.

"నాకేం పట్టింపు వుంటుంది" అన్నది రాధ.

"ఏమో డాక్టరుగారి భార్యనవాలని ఉందేమో అని" అన్నాడు నవ్వుతూ.

నిజానికి తను అనుకొన్నట్లు జరగకపోయేసరికి బాధపడింది రాధ. కాని తన మనోభావాలను మనసులోనే నిల్పుకొనే అలవాటు రాధకు ఉగ్గుపాలతో పుట్టింది. ఏ విషయంలోను వెలితి పడకపోవడమే రాధ ప్రత్యేకత.

ఆ వెనుక రెండేళ్లనాడు, పరీక్షకి వెళ్లవద్దని అత్తగారు అన్ననాడు కూడ రాధ నోరెత్తలేదు.

"చదువు చెప్పించావు బాగానే వుంది కాని, ఈ సమయంలో దానిని పరీక్షకి పంపటమేమిటిరా? ఎవరేనా ఏంటే నవ్విపోగలరు. ఏదో నెల వచ్చిందాయె. వాళ్లమ్మ వచ్చి నేడో, రేపో పురిటికి తీసుకు వెళ్తానంటూంటే" అన్నది రాధ అత్తగారు.

"అత్తయ్య- మాటే కానిద్దురూ. ఇప్పుడు మించిపోయిందేముంది. చదివిన చదువు పుత్తనేపోదు. పరీక్ష ప్యాసయ్యే యోగముంటే ఇంకోనాడు వెళ్లొచ్చు". అన్నది నిర్లిప్తంగా.

★ ★ ★ ★

"చూడమ్మా రాధా! పాప ఎంత బాగుందో". అన్నది తల్లి.

రాధ బరువుగా కళ్ళు తెరిచింది.

"అబ్బాయా! అమ్మాయా!" అమ్మమ్మ ప్రశ్నించింది.

"అమ్మాయే! ఏ పిల్లయితే నేమి. దాని బరువు చులకనపడింది" అన్నది అమ్మ సంతోషంతో.

నిజానికి ఏ పిల్లయినా తల్లికి వొక్కటే. అందులోనూ ప్రథమ సంతానం కూతురా, కొడుకా అని ఆలోచించరు. అందంగా, ఆరోగ్యంగా పిల్ల వుంటే చాలు.

కాని, రాధ విషయంలో అలా కాదు. తాను తల్లి కాబోతున్నానని తెలిసిన దగ్గర నుండి తనకి కొడుకే పుడ్తాడనుకునేది. రాజాతో ఆ విషయంలో పందాలు కూడ వేసేది. మరి కొన్ని నెలల్లో పుట్టబోయే కొడుకు రూపురేఖలు తల్చుకు మురిసిపోయేది. తన ఆలోచనలన్నీ తారుమారు అయ్యాయని తెలిసి నిట్టూర్చింది రాధ.

నామకరణం చేస్తూ "నీ కొడుక్కి ఏం పేరు పెట్టేది రాధా" అన్నాడు కొంటెగా.

రాధ కోపంగా చూసి, ఇంకెవరు వినలేదు కదా అని సర్దుకొంది.

★ ★ ★ ★

రాధ నలుగురు పిల్లల తల్లి అయింది. పెద్ద కూతురు మాధవికి ఎనిమిది ఏళ్ళు. తరువాతవాడు రవి. రవికి బాబుకి 'మూడేళ్ల తేడా. కడసారపు ముద్దుల పట్టి సీత.

సాయంకాలం అయిదు గంటలకి రాజారావు కాలేజి నుండి ఇంటికొచ్చేసరికి, ఇంట్లో వయొలిన్ సరిగమలు పల్కుతున్నది. ఏమిటో విశేషం అని గదిలోకి తొంగి చూశాడు రాజా. ఒక చాప మీద మాధవి, ఎదురుగా నలభై, ఏభై ఏళ్ల వయస్సులో వున్న నూతన వ్యక్తి కన్పించాడు.

వెనుక నుంచి కాఫీ కప్పుతో వచ్చిన రాధ రాజ ఆలోచనలను ఆపు చేసింది.

"మాధవి సరదాపడుతూంటే రామయ్యగార్ని పిలిపించేను.

'ఏదో చిన్న పిల్ల నేర్చుకుంటుంది. ఇంతకీ మహా ఎంత అయిపోతుంది కాబట్టి; నెలకి పదిహేను రూపాయిలిస్తే చాలన్నారు ఆయన. వయొలిను కూడ ప్రస్తుతం కొనక్కరలేదుట. తనది తెస్తానన్నారు" అన్నది.

"మంచి పనే చేశావు. ఈ రోజుల్లో ఆడపిల్లలకి చదువు, పాట అన్నీ వుండవలసిందే". అన్నాడు రాజా.

"అయిదారు నెలలు గడిచిపోయాయి. ఆ రోజు సాయంకాలం రామయ్యగారు కొంచెము ఆలస్యంగా వచ్చారు. మాధవి ఏ సందు నుంచో చల్లగా జారుకుంది ఆటలకి.


"అమ్మా! మాధవీ!" అని పిల్చారు రామయ్యగారు.

రాధ కూడా పిల్చి చూసింది. మాధవి అలికిడి లేదు.

"అమ్మా! మీరు ఏమి అనుకోనంటే ఒక్క మాట చెప్తాను" అన్నారు రామయ్యగారు.

"చెప్పండి బాబూ!" అన్నది రాధ వినయంగా.

"మీ డబ్బుని వ్యర్థపుచ్చుటం నాకిష్టం లేదమ్మా.



మాధవికి సంగీతమంటే అభిరుచి లేదు. చిన్న పిల్ల. కొంత కాలం అయితే అదే కుదురుతుందని చూశాను. ఇంతకీ ఇది పుట్టుకతో రావలసిన విద్యమ్మా" అన్నారు నమ్రతగా.

"అంతే అంటారా మాస్టారూ" అంది రాధ బాధగా.

ఆమె ముఖం చూస్తూనే రామయ్యగారు ఆశ్చర్యపోయారు. "మీకు కులాసాగా లేదా అమ్మా? అలా మంచం మీద కూర్చోండి" అన్నారు ఆతృతగా.

"మరేం ఫర్వాలేదు బాబూ! నిన్న కార్తీక పూర్ణిమ కదా. ఉపవాసమున్నాను. కాస్త ముఖం తిరిగింది. ఇప్పుడు బాగానే వుంది. మీరు వెళ్ళి రండి బాబూ" అన్నది.

* * * *

పిల్లలు పెద్ద వాళ్ళయారు. మాధవికి మంచి వరుని చూసి వివాహం చేశారు. రవి బి. యస్సీ పూర్తి చేశాడు. బాబు పి. యు. సి. చదువుతున్నాడు. సీత ఎనిమిదో క్లాసులోకి వచ్చింది.

నిండు కుండలా జీవితం వొడుదుడుకులు లేకుండా సాగిపోతున్నది. ఆ ఇంట్లో రాధ మాటంటే రాజు దగ్గర నుంచి చిన్న పిల్ల సీత దాకా అందరూ మన్నిస్తారు. అదృష్టం అంటే రాధదే అనేవారు తెలిసిన వారంతా. నిజానికి రాధకి ఏ విషయంలోను కొరతలేదు. తన ప్రాణం కన్న అధికంగా చూసుకునే భర్త, అభిమానంతో అలరించే పిల్లలు, అన్నోదకాలకి లోటులేని సంసారం, ఏ ఆడదానికైనా అంతకన్నా కావలసిందేమిటి?

అయినా ఏదో వెలితి రాధని ఏనాడూ వదలి పెట్టలేదు. అది కొన్ని సమయాల్లో వెనుకపడినా తిరిగి తిరిగి పైకి లేచేది. తను వూహించిన దానికి ఏమాత్రం భిన్నంగా జరిగినా బాధపడేది రాధ. తొందరగా వచ్చేస్తానన్న రాజు రావటం ఒక గంట ఆలస్యమయితే ఆరాటపడేది. వస్తానన్న వేళకి రాకపోవటంలోనే, తమ స్వతంత్రత తెలియజేసుకోవాలనుకుంటారు ఈ మగవారు. ఇంట్లో ఇల్లాలు పడే ఆరాటం వారికి తెలిసి రాదు" అనుకొనేది. వయస్సు ముదురుతున్న కొద్దీ సంసారం పట్ల నిర్లిప్తంగా వుండి, కృష్ణా, రామా అనుకోక ఈ అకారణ అహంకార మమకారాలు దేనికి? అందరూ తన మాటే వినాలని, అన్నీ తను ఆశించిన రీతిగానే జరుగాలని ఎందుకనుకోవాలి. ఎవరి వ్యక్తిత్వం వారికుంటుంది. అందరూ తన ఇష్ట ప్రకారమే ఎందుకు నడవాలి" అని తనని తాను సముదాయించుకో చూసేది.

రవి బి. యస్సీ ఫస్టు క్లాసులో ప్యాసయాడు.

"మెడిసిన్ చదవకూడదురా రవీ" అన్నది రాధ.

"ఎమ్మెస్సీ చదువుదామనుకొంటున్నానమ్మా" అన్నాడు రవి.

"ఎమ్మెస్సీ చదివి ఏం చేస్తావు? మళ్ళా అయ్యవారి పనే కదా! చక్కగా డాక్టరువవుతే ఎంత పేరు, ఎంత ప్రఖ్యాతి, ఎంతమందికి సహాయపడొచ్చు". అంది తాయిలం చూపించి చిన్న పిల్లాడిని ఊరిస్తున్నట్లు రాధ.



బాపు దర్శకత్వంలో మాధురి

మాధురి ఫోటోగ్రాఫ్‌లు చూసి ఉబ్బితబ్బిబ్బై బోనీకపూర్ తన స్వంత సినిమాలో బుక్ చేశాడట. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న బాపు ఆ అమ్మాయి అందానికి మురిసి సరేనని 'బజ్‌రంగి' చిత్రానికి సంతకం చేశాడు. స్క్రీన్ టెస్టులు లేకుండానే రెండు చిత్రాల్ని మాధురి సంపాదించ గలిగిందట. కాని విశేషమేమంటే ఆ రెండు చిత్రాలు యింకా తయారవలేదట. తయారు కాకుండానే పబ్లిసిటీ ఎందుకో మరి?!

"అయ్యవారి పనంటే అంత చులకనన్న మాట నీకు. మరి ఆ అయ్యవారితో ఇంత కాలం ఎలా వేగుకు వచ్చిందో పాపం" అన్నాడు రాజు.

"చాల్లెద్దురూ! ఏళ్ళు ముందుకు పోతుంటే మరీ చిన్నవారవుతున్నారు. ఎదురుగా పిల్లలున్నారనేనా లేదు." అంది విసుగ్గారాధ.

రవి మాట్లాడక పోవడంతో "ఏమంటావు రవీ" అని తిరిగి తనే ప్రశ్నించింది రాధ.

"నాకు మెడిసిన్ చదవాలని లేదమ్మా" అన్నాడు రవి నిశ్చలంగా.

రాధ భారంగా నిట్టూర్చింది.

రాధ ముఖంలోని మార్పును రాజు గమనించాడు. "ఇంకా టైముంది కదా. వాడిని ఆలోచించుకోనీ". అన్నాడు ఆ ప్రసంగాన్ని అంతటితో ఆపు చేస్తూ.

రవి కాలేజిలో చేరవలసిన రోజు వచ్చింది. అతడికి మెడిసిన్‌లో కూడ సీటు వచ్చింది. బండిలో కాలు పెట్టే వరకు రాధ బోధిస్తూనే వుంది. మెడిసిన్‌లో వున్న మంచి చెడ్డలు. రాధ ఆవేదన రాజు గమనించకపోలేదు. "నేను వాడికి నచ్చ చెప్తాగా" అన్నాడు వోదార్పుగా...

స్టేషనుకు వెళ్ళిన రాజు తిరిగి వచ్చేవరకు రాధ అలానే బొమ్మలా గోడనానుకొని నిల్చింది. అలా ఎంతసేపు నిల్చిందో ఆమెకే తెలియదు.

* * * *

రాజు మృదు హస్తం ఆమెను ఈ లోకంలోకి తెచ్చింది "రాధా" అన్నాడు రాజు ఆప్యాయంగా. ఆ స్వరంలోని ఆవేదనా, నిస్సహాయతా మిళితమయి వున్నాయి. రాజు ముఖంలోకి ఒక్కసారి చూసింది రాధ.

ఆకాశంలో మబ్బులు పలుచనై, దూది పింజల్లా దూర దూరంగా పరుగులు పెడుతున్నాయి. మానవ జీవితంలో ఆ మేఘాల్లాగే కన్పించి, ఊరించి, దూర దూరంగా తొలగిపోయే అవకాశాలు అనంతం. వాటినన్నిటిని వుపయోగించుకోగలమను కోవడం, మన అవివేకాన్ని మాత్రమే తెలియజేస్తుంది.

అనంతాకాశంలో తేలియాడే తెలి మబ్బులను అందుకోలేక పోయామని బాధపడడం ఎంత అసమంజసమో, ఆశించినవన్నీ సమకూరలేదని మధనపడడం కూడ అంత అవివేకమే.

ఆరేళ్ళ రాధ అందని మేఘాలను తన పెట్టెలో నింపుకొందామని ఆశించింది. నలభై ఏళ్ళ రాధ తన తీరని కోర్కెలను తన బిడ్డల ద్వారా తీర్చుకుందామని తలచింది. రెండూ ఆమె దృష్టిలో అందని మేఘాలే అయ్యాయి.

ఆ మేఘాలు మనకి అందవు. అవి అలా దూరంగా మనల్ని ఊరిస్తూ ఆకాశంలో పరుగులు తీస్తాయి. దగ్గరికి వస్తే అంతా పొగా. ఆపైని ఏముంది అందులో? అనుకొంది రాధ.

●

పిల్లి కూత వస్తుంది...ఏంచేయాలి?

హలో! డాక్టర్ నేనేం చేయాలి?



డా. కొత్త రవీంద్రబాబు

లక్ష్మణరావు, సికింద్రాబాద్.

మా అమ్మాయికి బహిష్టు సమయంలో విపరీతమైన కడుపునొప్పి వస్తుంది.

వివాహమై సంతానం కల్గాక నొప్పి తగ్గిపోతుంది. ఈలోపల మెఫ్టాల్ స్పాస్ గొళ్ళాలు రోజు రెండు గాని మూడు గాని నొప్పి వచ్చినప్పుడు వాడండి.

టి. లక్ష్మీప్రభాకర్, విజయవాడ.

మి శీర్షిక ద్వారా చాలా విషయాలు తెలుసుకుంటున్నాము. నేత్రదానం చేయాలంటే ఏం చేయాలి.

సిద్ధార్థ మెడికల్ కాలేజి కంటి విభాగంలో కనుక్కోండి.

రంగారెడ్డి, గుత్తి.

నాకు 21 సంవత్సరములు. నాకు గేదెతో సంబంధం వుంది. ఇప్పుడు అంగస్తంభన సరిలేదు.

పశువులతో సంపర్కం (జూఫీలియా) మానుకోండి. వివాహం చేసుకోండి. అప్పటికీ ట్రబుల్‌వుంటే అప్పుడు మందుయిస్తాను.

ప్రసాద్, రేపల్లె.

పురుషాంగం చుట్టు దురద.

డాక్టారిన్ అయింట్‌మెంట్ రాత్రి రాసుకోండి. టిండాకాప్స్ 500 మిల్లీగ్రాములు ఉదయం సాయంత్రం అయిదు రోజులు వాడండి.

పి. వినోద్‌కుమార్

సుంతీ ఆపరేషన్ వివరాలు తెలపండి.

సుంతీ అంటే అంగం చివర వుండే చర్మాన్ని కత్తిరించి వేయండి. వారం రోజులలో పుండుమానుతుంది. సున్నితచర్మభాగం వుండదు గనుక తర్వాత ఎక్కువసేపు రతిలో పాల్గొన వీలుకలుగవచ్చు. ఖర్చు ఎక్కువ వుండదు.

కె. పద్మారావు.

పొడుగు పెరగాలి.

రాక్సినరోజుకు రెండు చొప్పున రెండేళ్ళపాటు వాడండి.

పోలోజు వెంకటాచారి, బోడుప్పల్.

మా బాబుకు తరచు పిల్లికూత వస్తుంది.

రక్త పరీక్షలో ఈసినోఫిల్స్ శాతం మామూలుగా వుంటే టిర్బ్యుటలిన్ 2.5 మిల్లీగ్రాముల బిళ్ళ ఉదయం సాయంత్రం వాడండి.

ఈసినోఫీలియా వుంటే హెట్రజాన్ 50 మిల్లీగ్రాములు బిళ్ళలు ఉదయం సాయంత్రం పదిహేనురోజులు వాడండి.

షేక్ అబ్దుల్‌హమీద్, ఖమ్మం.

మీ అడ్రస్ చెబుతారా.

డా. కె. రవీంద్రబాబు, కొత్తపేట, తెనాలి, గుంటూరు జిల్లా.

ఎన్. సుధాకర్, పార్లపూడి,కడప.

వ్యాయామం చేసాక మూడు రోజులపాటు నొప్పులతో బాధపడి ఆపివేసాను.

వ్యాయామం తర్వాత వచ్చే నొప్పులకు వ్యాయామమే చికిత్స. నొప్పులవే పోతాయి కొద్ది రోజుల్లో. బ్రెన్ బిళ్ళలు ఉదయం సాయంత్రం వాడండి.

కె. వి. రావు, ఇబ్రహీంపట్నం.

నెల రోజుల క్రితం గొంతునొప్పివచ్చి తగ్గింది. అప్పట్నుంచీ ఏదో అడ్డం వున్నట్లుంది. కాన్సరా.

ఇ. ఎన్. టి. స్పెషలిస్టుకు చూపండి.

కె. రవిబాబు, దోలాస్‌నగర్.

వయసు 20 సంవత్సరాలు. నల్లబడిపోతున్నాను. ముఖం పీక్కుపోతుంది. భుజాలు చేతులు సన్నగా వుంటాయి. చెమట ఎక్కువ. హస్తప్రయోగం అలవాటు, అజీర్తి, మలబద్ధకం.

హస్తప్రయోగానికి మి బాధలకు సంబంధం లేదు. వ్యాయామం చేయండి. సబ్బువాడకుండా రెండుమార్లు స్నానం చెయ్యండి. పళ్ళు పాలు కోడిగుడ్లు తీసుకోండి. వినోఫిట్ జిన్‌సింగ్ గొళ్ళాలు ఉదయం సాయంత్రం ఆరు నెలలు వాడండి.

వి. జె. వి. ప్రసాద్.

స్వరతికి అలవాటుపడ్డాను. అంగం చిన్నదయింది. ఏం చేయాలి?

స్త్రీ తృప్తి భర్త పురుషాంగం పొడుగుకి సంబంధంలేదు. చదువుమీద శ్రద్ధ వహించి ఈ అనవసరపు ఆలోచన మానుకోండి.

ఆరి రామారావు, శ్రీకాకుళం.

పొడుగు పెరగాలంటే విటమిన్లుంటాయా?

వుంచవు.

వాసూరావు, ఖమ్మం.

ఆహారం తీసుకోగానే విరోచనం అవుతుంది. భార్యతో కలిసాక వెంటనే వీర్యం బయటకు వస్తుంది.

మ్యుకెయిన్ మందు భోజనానికి అరగంట ముందు నీళ్ళు కలుపకుండా ఉదయం సాయంత్రం నెల పాటు వాడండి.

మెట్రొక్విన్ బిళ్ళలు రోజు మూడు పూటలా భోజనానంతరం పది రోజులు వాడండి. మెబెక్స్ రోజు రెండు చొప్పున మూడు రోజులు వాడండి.

దంపతు లిర్వురూ డాక్టరు గారికి చూపించుకోండి. ○

కాయా, పండా?

కాయా, పండా అనేది తెలియాలంటే రంగునుబట్టి అంచనా వేయడం, లేదా కొరికి రుచి చూడడం మినహా మరొక సరైన మార్గాంతరం మనకులేదు. అయితే ఇప్పుడు కూరగాయలు, లేదా పండ్లు ఎంత మేరకు పండిపోయాయనేది తెలుసుకోవడానికి అమెరికా వ్యవసాయ విభాగం శాస్త్రవేత్తలు ఇటీవల ఒక క్రొత్త పరికరాన్ని రూపొందించారు. ఈ 'ఇన్‌ఫ్రారెడ్ లైట్ డివైస్'ని ఉపయోగించి కేవలం ఒకే ఒక్క సెకను వ్యవధిలో కాయగూరలు, లేదా పండ్లు ఏ మేరకు పండిపోయాయనేది తెలుసుకోవచ్చు. ఒక కాయ, లేదా పండు ఈ పరికరం నుంచి "పీల్చుకునే" కాంతిస్థాయినిబట్టి ఆ కాయ, లేదా పండు ఎంత తియ్యగా వుంటుందనేది, అది ఏ మేరకు పండిందనేది అంచనా వేయడం సాధ్యమవుతుంది. 'ఇన్‌ఫ్రారెడ్' పరీక్షలో ఎంత ఎక్కువ కాంతిని పీల్చుకుంటే ఆ పండు అంత ఎక్కువ తియ్యగా వుంటుందన్నమాట.

ఈవారం లో మీ యోగం

6-4-1990 శుక్రవారం మొదలు
12-4-1990 గురువారం వరకు

★ **మేషం:-** పత్రికా ప్రకటనదారులకు, పంపిణీదారులకు, విద్యార్థి వర్గానికి, చలనచిత్ర రంగాన చాకచక్యం ప్రదర్శించు వారికి అనుకూల సమయంగా భావించాలి. యోగదాయకమైన వారమే. స్త్రీలకు : శుభదాయకం, ఆనందదాయకం, యోగదాయకం.

★ **వృషభం:** ప్రతి వ్యవహారంలో విలంబన, ఒక్క 'గురుడు' అనుకూలుడు కావటంతో, ధనలోపం లేకపోవటం, వృత్తి వికాసం, పదిమందిలో ప్రశస్తి చెప్పదగిన అంశం. రాజకీయ రంగాన ప్రతిభ రాణిస్తుంది. స్త్రీలకు: ఆదాయ వృద్ధి. ఆశించిన విధంగా కార్యాచరణ.

★ **మిధునం:** కళా సాహిత్య రంగాలందు, పత్రికా ప్రకటన యందు, గ్రంథ రచనమందు ప్రావీణ్యమున్న వారికి మేలే. 'గురుడు' ఏమాత్రం ఉపకరించడు. శుభ కార్యాలు సానుకూలం కావటం కష్టమే. పరుల చేజిక్కిన డబ్బు అందటం వార విశేషంగా భావించాలి. స్త్రీలకు: ధనవసతి, వృత్తి ప్రగతి.

★ **కర్కాటకం:** 'గురు, శనులు' అనుకూలురు. రాశియందు స్థితుడైన 'కేతు' గ్రహం తప్ప తక్కినవారు సామాన్యంగా అనుకూలురే. పత్రికా రంగాన, చలనచిత్ర రంగాన పని చేయువారికి లాభదాయకమే. బంధువర్గీయుల రాక చెప్పవచ్చు బహుశా శుభకార్య నిమిత్తం. స్త్రీలకు: ద్రవ్యలాభం.

★ **సింహం:** రాజకీయ రంగాన మీరు యత్నించిన విధంగా సర్వం సానుకూలం కాగలదు. ప్రచారంగావ ప్రసిద్ధి ఏర్పడగలదు. విద్యావేత్తల సహాయమున్నది. రాజకీయ వాదుల స్నేహం యోగదాయకం. స్త్రీలకు: కళా రంగాన సదవకాశాలు, వృత్తి యందు వృద్ధి, ధనలబ్ధి.

★ **కన్య:** 'శని' బాధా నివారణమైనది. సకల విధములా యోగదాయకం. నాల్గు నెలలపాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెప్పవచ్చు. వృత్తి యందు వికాసం చెప్పవచ్చు. శుభదాయకమైన వారంగా గ్రహించండి. స్త్రీలకు: ఉద్యోగ వసతి, కొందరకు ఆశించిన ప్రమోషన్లు.

★ **తుల:-** 'శని, గురు, రాహు' గ్రహాలు వారమంతా యోగప్రదులు. కాని ఆరోగ్యంలో మాత్రం కొలది లోపం ఏర్పడవచ్చు. అయిన వారి సంబంధం నిశ్చయం కాకపోవచ్చు. స్థిరాస్థి చిక్కులు రావచ్చు. స్త్రీలకు: సుఖానందం, ఆదాయ వృద్ధి.

★ **వృశ్చికం:** 'శని' తృతీయ స్థితి, యోగదాయకం, రాబడి వృద్ధి కానున్నది. మిత్ర సమాగమం. వ్యాపారానుకూల్యత. పదిమందిలో ప్రతిష్ఠ, సుఖానందం, అనుకూలురున్నారు. ప్రభుత్వపరంగా ఏదయినా లాభం పొందవచ్చు. స్త్రీలకు: వస్తు వాహన సేకరణ, వృత్తి పెంపు.


★ **ధనుస్సు:** వ్యవహార సంబంధమైన చిక్కులు రావచ్చు. రాశి నుండి 'శని' కదలుట, మకరంలో, కుజ రాహువుల సంబంధం, పెద్దగా మీకు యోగదాయకం గాదు. శుభ సమయమని అనుకొనరాదు. గృహ సంబంధ చిక్కులుంటాయి. స్త్రీలకు: ఆదాయ లోపం, పనులు జరగకపోవటం.

★ **మకరం:** మిధున గురుడు, కర్కాటక కేతువు, రాశిలో కుజ, శుక్ర, రాహువులు పెద్దగా యోగించరు. పూర్వార్థం మాత్రం యోగదాయకం. వృద్ధులు ఆరోగ్యరీత్యా జాగ్రత్తపడాలి. అప్పుసప్పులుంటే వసూలు చేసికొన యత్నించండి. స్త్రీలకు: ఆరోగ్య లోపం, అయిశ్వర్య లోపం చెప్పవచ్చు.

★ **కుంభం:** ప్రభుత్వ సంబంధంగా ఏదైనా జరగాలని ఉంటే సునాయాసంగా జరుగుతుంది. ఆదాయ వృద్ధి. శుభ సమయం. దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అగత్యం. ఆదాయ వృద్ధి. వస్తు సేకరణకు ఆస్కారం. స్త్రీలకు: అత్యంత శుభ సమయం. యోగదాయకం అని గ్రహించాలి.

★ **మీనం:** ముఖ్య గ్రహాలు అయిన గురునకు, మిధున స్థితి. 'శనికి' మకరస్థితి. మకరంలో కుజ, శుక్ర, రాహు గ్రహాలు మేలు చేయనున్నారు. యోగదాయక వారం, ప్రశాంతంగా, అధిక చిక్కులు లేకుండా కాలక్షేపం. స్త్రీలకు: అత్యంత లాభదాయకం. ఆరోగ్య వృద్ధి, నూతన మిత్ర సమాగమం.

- విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి



సీరియల్

వజ్రసంకల్పం

సాతవాహన

(గత సంచిక తరువాయి)

బెడ్ అంచున కూర్చుని చేతుల్లోని ప్యాకెట్ వైపు అపురూపంగా చూసుకుంది. ఏమిటి పంపివుంటాడు తనకు? ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా ఆత్రంగా చకచకా ప్యాకెట్ విప్పనారంభించింది.

ప్యాకెట్ తెరుస్తూనే అద్భుతమైన నగిషీ చెక్కి వున్న ఖరీదైన దంతపు పెట్టె కనిపించింది. దాంతో పాటే నీట్‌గా మడతలు పెట్టిన రోజారంగు కాగితం బయటపడింది.

పింకీ గుండె తీవ్రంగా స్పందిస్తుండగా తడబడుతున్న చేతుల్తో ఆ కాగితం మడతలు విప్పింది.

'నిన్నేమని సంబోధించాలో నాకు తెలీదు. డియర్ అని పిలవనా? ప్రియా అని సంబోధించనా? ఊహూ! ఆ పేర్లేవీ నీకు తగ్గట్టుగా లేవు. అందుకే నిన్ను నేను 'నువ్వు' అని తప్ప వేరుగా సంబోధించలేకపోతున్నాను. ఏదో కోరిక కోరుకుంటానన్నావు. కోరకుండానే ముద్దిచ్చిపోయావు. నీ ముద్దు ఈ జీవితాంతం వరకూ నా పెదవుల మీద నుంచి చెరిగిపోదు. మళ్ళీ ఈ జన్మలో మనం కలుసుకుంటామో లేదో నాకు తెలీదు. అందుకే నా జ్ఞాపకార్థం ఈ చిన్న కానుక పంపిస్తున్నాను. స్వీకరించు. ఈ కానుక నువ్విచ్చిన కానుకకు సమానం మాత్రం కాదు సుమా!

నీ
శక్తిధర్'

ఆమె కళ్ళనుంచి కన్నీరు ఆమెకు తెలియకుండానే మళ్ళీ ధారాపాతంగా జారిపోసాగింది. కన్నీళ్ళతోనే ఆమె నెమ్మదిగా ఆ దంతం పెట్టె తెరిచింది.

అంతే!

పెట్టె తెరవగానే ఆమె వులిక్కిపడి ఆ పెట్టెలో వున్న వస్తువు కేసి చాలాసేపు కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయింది. ఆ వస్తువులోంచి ప్రసరిస్తున్న కాంతి పుంజాలు ఆమె కన్నీళ్ళు తళతళా మెరిసిపోయేలా చేస్తున్నాయి.

అది వజ్రం!

చాలా పెద్ద వజ్రం!

ఇంకా సానపెట్టని ముడి వజ్రం!

పింకీ అపురూపంగా ఆ వజ్రాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. ఆ వజ్రంతో పాటే ఆమె కళ్ళుకూడా దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాయి.

అకస్మాత్తుగా ఆమె దృష్టి ఆ దంతం పెట్టెలో వున్న మరో వస్తువు మీద పడింది.

అదో చిన్న కాగితం!

పింకీ ఆ కాగితాన్ని తీసి చూసింది.

ఇందాక రాసిన వుత్తరం కాక మరో చిన్న నోట్‌రాసి దంతంపెట్టెలో పెట్టాడతను.

'ఇది ఇప్పటివరకూ నేను తయారుచేయగలిగిన అతి పెద్ద వజ్రం. మన పరిచయం దీనిలాగే సానబెట్టకుండా ఆగిపోయింది. అందుకే ఈ ముడివజ్రాన్నే నీకు కానుకగా సమర్పిస్తున్నాను. నువ్వు కోరదల్చుకున్న కోరికేదో తీర్చకుండానే నీకు గుర్తుతెలీని ఏదో ప్రపంచానికి నేను నిష్క్రమిస్తున్నాను.

-సెలవు.

శక్తిధర్'

ఆ వజ్రం ఆమె కన్నీళ్ళతో తడిసిపోయింది.

ఆమె నెమ్మదిగా దాన్నెత్తి మృదువుగా ముద్దుపెట్టుకుంది.

నాకు గుర్తు తెలీని ఏదో ప్రపంచానికి నిష్క్రమించిన ఓ ప్రియా! నీకెలా నేను తెలియజేయాలి? నా కోరిక తీర్చకుండా నువ్వు నిష్క్రమించలేదు. ఈ వజ్రమే నా కోరిక.

కానీ......, కానీ.....

దీన్ని నీ జ్ఞాపకార్థం నా దగ్గరే నేనుంచుకోబోవడం లేదు!

ఓ మహాకార్యం సాధించడానికి ఈ వజ్రాన్ని వజ్రాయుధంగా వుపయోగించబోతున్నాను!

నీ మాట మన్నించలేకపోతున్నందుకు నన్ను క్షమించు!

ఆమె రెండు చేతులూ అప్రయత్నంగా ఆ వజ్రం మీద బిగుసుకున్నాయి.

బిగుసుకున్న ఆ చేతులు ఆమె అంతరాంతరాల్లో రహస్యంగా రగులుతున్న వజ్రసంకల్పానికి ప్రతీకగా వున్నాయి.

19

"కౌసల్యా!"

ఆమె వులిక్కిపడింది.

"కౌసల్యా!" మళ్ళీ వినిపించిందా గొంతు.

ఏమిటి వింటోంది తను! ఎన్నాళ్ళకు! ఎన్ని యుగాలకు! ఎన్ని మన్వంతరాలకు! ఇది కలా నిజమా?!

"కౌసల్యా!"

ఆ కంఠస్వరం విన్న దిగ్భ్రాంతిలోనుంచి తేరుకుని తడబడుతున్న అడుగుల్తో వెళ్ళి తలుపు తెరిచింది.

ఆ కంఠస్వరాన్ని గుర్తుపట్టడంలో ఆమె పొరపాటు పడలేదు. గుమ్మంలో ఆజానుబాహువైన మూర్తి! కొన్ని యేళ్ళ క్రితం....., కొన్ని యుగాల క్రితం....., కొన్ని మన్వంతరాల క్రితం ఆయన్ని చూసినప్పుడు ఎలా వున్నాడో ఇప్పుడూ అలాగే వున్నాడు. అదే మూర్తి. అదే కంఠస్వరం. అదే ముఖం. అవే కళ్ళు. అదే తేజస్సు. వృద్ధాప్యం ఆయన కండల్ని కరగదీసింది. కానీ, వృద్ధాప్యం ఆయన్ని వృద్ధుడ్ని చెయ్యలేదు. ఆ ముఖకవళికల్లో అదే సంకల్ప బలం. ఆ కళ్ళల్లో

ఇంతవరకూ సాగినకథ -: 29 విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో దొరికిన అపురూప వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. వజ్రపాణిని దెబ్బతీసేందుకు విశ్వధరవర్మ ఎదురు చూస్తుంటాడు. మణిపురం కొండల్లో వున్న వజ్రపాణి హవేలీకి పయనమై వెళ్తున్న పింకీకి క్యూబిక్ జిర్కోనియా ఇండస్ట్రీస్ అధినేత శక్తిధర్ పరిచయమవుతాడు. అతని దగ్గర వున్న అపురూపమైన వజ్రాలను పింకీ చూస్తుంది. పింకీ శశిధర్‌పై మనసు పడుతుంది. ఆవిషయం అతనికి చెప్దామనుకొనేలోపల అతను ఊరెళ్ళిపోతాడు.

అదే తీవ్రత..... అదే తీక్ష్ణత. ఆ రూపాన్ని చూసిన దిగ్భ్రమలో చేష్టలు దక్కి కళ్ళప్పగించి వరమియ్యడానికి వచ్చిన భగవంతుడ్ని చూసినంత ఆర్తిగా ఆర్ద్రంగా రెప్పవాల్చకుండా చూస్తూ ఎక్కడ నిలబడ్డ మనిషి అక్కడే వుండిపోయింది. కొద్ది క్షణాలు వాళ్ళిద్దరి మధ్యా లోకమే స్తంభించిపోయినట్లైంది.

చివరికాయనే నెమ్మదిగా కదిలి కుడి చెయ్యి పైకెత్తి ఆమె శిరస్సు నిమిరాడు.

"బావున్నావా అమ్మా?" ఆ మాట అడుగుతుండగా అప్రయత్నంగా ఆయన గొంతు జీరవోయింది.

అంతే!

ఆయన నోటివెంట ఎప్పుడైతే ఆ మాట వెలువడిందో ఆమె గుండెల్లో గూడుకట్టుకున్న దుఃఖం ఒక్కసారిగా కట్టలు తెంచుకుని ప్రవహించింది.

"మావయ్యా!"

ఆమె ఒక్కసారిగా ఆయన పాదాల ముందు కుప్పలా కూలిపోయింది. అకస్మాత్తుగా ఆయన కళ్ళనుంచి కన్నీళ్ళు జలజలారాలిపోనారంభించాయి. చూస్తుండగానే ఆయన కళ్ళనుంచి జారిన కన్నీటిబొట్లు ఆమె శిరస్సు మీద అభిషేక జలంలా జారిపడ్డాయి. ఓ పెద్ద కొండచరియ ముందుకు వంగినట్టు ఆమె భుజాలు పట్టుకుని లేవదీయడానికి ముందుకు వంగాడు. అంతలోకి ఇంట్లోంచి మరో గొంతు వినిపించింది.

"ఎవరూ?"

ముందుకు వంగినవాడల్లా ఆ వృద్ధుడు చప్పున తలపైకెత్తిచూశాడు. వీల్‌ఛైర్ నడుపుకుంటూ పక్క గదిలో నుంచి అక్కడ ప్రవేశించాడు జైలర్ సత్యం. ఆ వృద్ధుడ్ని చూస్తూనే ఒక్కసారిగా నిశ్చేష్టుడైపోయినట్టుగా ఆగిపోయి మాట పడిపోయిన వాడిలా ఆయనవైపు చూశాడు.

ఆ వృద్ధుడు అతని కళ్ళలోకి సూటిగా చూసి గంభీరంగా చూపులు తన పాదాల ముందు కూలిపోయిన కౌసల్య వైపు తిప్పి రెండుచేతుల్తోనూ భుజాలు పట్టి ఆమెని పైకి లేవదీయాలని ప్రయత్నించాడు.

కానీ, హఠాత్తుగా ఆయన్ని చూసిన షాక్‌లో ఆమెకు స్పృహపోయింది. ఆ మాట



గ్రహించగానే ఆయన బరువుగా నిట్టూర్చి రెండు చేతుల్లోనూ అవలీలగా ఆమెను పైకెత్తి, ఇంట్లోకి నడిచాడు.

అప్పటివరకూ జైలర్ సత్యం షాక్‌లోంచి తేరుకోలేదు.

షాక్ లోంచి తేరుకున్న మరుక్షణం అతని పెదవులు అస్పష్టంగా కదిలాయి.

"మా... స్టా.... రూ.....!"

విశ్వధరవర్మ అతని వైపు చూడకుండా కౌసల్యని రెండు చేతుల్లోనూ మోసుకుంటూ వెళ్ళి ఓ మంచం మీద పడుకోబెట్టాడు. మంచానికి పక్కనే ఓ స్టూలు మీదున్న మంచి నీళ్ళ కూజా ఆయన దృష్టిని ఆకర్షించింది. ఆ కూజాని చేతుల్లోకి తీసుకుని చల్లటినీళ్ళు కౌసల్య మొహం మీద చిలకరించనారంభించాడు.

"మాస్టారూ!" జైలర్ సత్యం గబగబా వీల్‌ఛైర్ నడిపించుకుంటూ ఆయన పక్కకెళ్ళాడు.

విశ్వధరవర్మ ఆ పిలుపుకు సమాధానం చెప్పకుండా మౌనంగా ఆమె మొహం మీద మరికొన్ని నీళ్ళు చిలకరించి అరచేతుల్తో ఆమె నుదురు మృదువుగా తుడవసాగాడు. కొద్ది క్షణాల తర్వాత ఆమెలో చలనం వచ్చి నెమ్మదిగా కళ్ళు తెరిచి ఆయనకేసి అస్పష్టంగా చూసింది.

విశ్వధరవర్మ ఆర్తిగా చూస్తూ మౌనంగా తలూపేడు.

కౌసల్య చప్పున లేచికూర్చుని ఆయన రెండు చేతుల్లోనూ మొహం దాచుకుని వెక్కి వెక్కి ఏడవనారంభించింది. ఆయన ఓ చెయ్యి వెనక్కి తీసుకుని వాత్సల్యపూరితంగా ఆమె తలనిమిరాడు.

"అంత ధైర్యంగల దానివి! ఇంత బేలవై ఏడుస్తున్నావేం తల్లీ?"

ఆమె సమాధానం చెప్పలేదు.

వజ్రసంకల్పం

ఆయన చేతుల్లో మొహం దాచుకుని అలా రోదిస్తూనే వుంది.

విశ్వధరవర్మ జైలర్ సత్యం వైపు తిరిగి దగ్గరికి రమ్మన్నట్టు తలాడించాడు. జైలర్ సత్యం వెంటనే కదిలి వీల్‌ఛైర్ నడుపుకుంటూ ఆయనకు మరింత దగ్గరగా జరిగాడు. విశ్వధరవర్మ కౌసల్య శిరస్సు మీద నుంచి చెయ్యి తీసి అతని భుజం మీదవేశాడు.

"బావున్నావా సత్యం?"

సత్యం ఏదో చెప్పబోయాడు. కానీ, వెంటనే అతని గొంతు పెగల్లేదు. కళ్ళలోకి కన్నీళ్ళు ఎగదన్నుకొస్తుండగా దీనంగా తలూపేడు.

"నీకాలు పోయిందని తెలిసినప్పుడు కూడా నేను రాలేకపోయాను సత్యం- నన్ను క్షమించు!"

అప్పుడు పెగిలింది జైలర్ సత్యం గొంతు.

"ఎంతమాట మాస్టారూ!"

విశ్వధరవర్మ తలూపేడు.

"ఈ జీవితం ప్రతీకారసాగరంలో పడి ఎక్కడికో గుర్తు తెలియని తీరాలకు కొట్టుకుపోతోంది సత్యం. దీన్ని ఆపగల శక్తి నాకు లేదు. అందుకే ఆనాడు రాలేకపోయాను. కానీ, ఈనాడు.... ఈనాడు నా జీవితం ఎంతకాలం నుంచో నేనెదురుచూస్తున్న ఆ మధుర ఘట్టం ప్రారంభంలో నిలబడివుంది. యుద్ధం ప్రారంభం కానుంది సత్యం- మంచికీ చెడుకీ మధ్య యుద్ధం ప్రారంభం కానుంది. ధర్మానికి అధర్మానికి మధ్య యుద్ధం ప్రారంభంకానుంది.నాకూ వజ్రపాణికీ మధ్య యుద్ధం ప్రారంభం కానుంది. ఈ యుద్ధంలో నేను ప్రాణాలతో వుంటానో వుండనో! అందుకే ఒకసారి నా వాళ్ళని కళ్ళారా చూసుకోవడానికి ఇక్కడికొచ్చాను."

సత్యం గొంతు మళ్ళీ మూగవోయింది.

అయితే, అప్పటివరకూ విశ్వధరవర్మ చేతుల్లో మొహం దాచుకుని రోదిస్తున్న కౌసల్య చివాల్న తలపైకెత్తి చూసింది. ఆమె కళ్ళు దుఃఖంతో ఎర్రగా వున్నాయి.

"ఎందుకు మావయ్యా! ఎందుకు యుద్ధం? ఎవరి సర్వనాశనానికి?"

ఆ ప్రశ్న వింటూనే విశ్వధరవర్మ ఒక్కసారిగా నిశ్చేష్టుడైపోయాడు.

"నువ్వు... నువ్వేనా అమ్మా ఈ ప్రశ్న అడుగుతోంది?" అతి కష్టం మీద గొంతు పెగల్చుకుంటూ అడిగాడు.

కౌసల్య స్థిరంగా తలూపింది.

"అవును మావయ్యా! నేనే ఈ ప్రశ్న అడుగుతున్నాను. నా ప్రశ్నకు సమాధానం చెప్పండి. ఎందుకోసం ఈ యుద్ధం? ఎవరి సర్వనాశనం కోసం?"

విశ్వధరవర్మ మొహం హఠాత్తుగా కఠినంగా మారిపోయింది.

"వజ్రపాణి సర్వనాశనం కోసం!" ఆయన కంఠం ఖంగుమంది.

"అతని సర్వనాశనం వల్ల మనం సాధించేమిటి మావయ్యా? అన్ని రకాలుగానూ మన సర్వనాశనం! బహుశా మణిపురం సర్వనాశనం కూడా! అంతేనా మావయ్యా?"


విశ్వధరవర్మ కొద్ది క్షణాలేం మాట్లాడలేదు. తన మస్తిష్కంలో ఆమె అడిగిన ప్రశ్నని బేరీజు వేసుకుంటూ వుండిపోయాడు.

"ఏం సమాధానం చెప్పాలా అని ఆలోచిస్తున్నారా మావయ్యా? సరే, నా ప్రశ్నకు మీరు సమాధానం చెప్పనవసరం లేదు. కానీ, నేను చెప్పేది వినండి."

విశ్వధరవర్మ ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూశాడు.

కౌసల్య ఆవేశంగా చెప్పడం మొదలుపెట్టింది. ఒక వైపు నుండి ఆమె కళ్ళలోంచి కన్నీరు ధారాపాతంగా జారిపోతూనే వుంది.

"ఆనాడు..... నా గుండెల్లో రగులుతున్న ప్రతీకార జ్వాలను ఉపశమింపజేసే ప్రయత్నంలో నా కన్నబిడ్డని మీ యజ్ఞానికి హోమగుండంగా మీ చేతుల్లో పెట్టిన ఆనాడు నాకు తెలీదు- నాలో ఇలాంటి మార్పు వస్తుందని. నాలో ఇలాంటి ఆలోచనలు కలుగుతాయని. ఆనాడు ఏ మాత్రం నాకు తెలిసివుండినా నా కన్నబిడ్డని మీ కప్పగించి వుండేదాన్నే కాదు. ఈ మహాయుద్ధం కొనసాగక తప్పదన్న నమ్మకం ఆనాడు నాలో జీర్ణించుకునిపోయి వుండబట్టే నాకన్న బిడ్డని మీకప్పగించాను. ఆరోజు నుంచీ ఈ రోజు దాకా ఒక్కసారి కూడా వాడ్ని నా కళ్ళతో



చూడలేదు. మాతృహృదయం నన్నెంతగా చిత్రవధకు గురిచేస్తున్నా నా ప్రతీకారజ్వాల చల్లార్చుకోవడం కోసం, మీ ప్రతీకార జ్వాల చల్లార్చడం కోసం, మీరు సాగించదల్చుకున్న మహాయజ్ఞం కొనసాగించడం కోసం అన్నీ ఓర్చుకున్నాను. ప్రతీకారం.... ప్రతీకారం.... ప్రతీకారం... ఆనాడు ఈ ఒక్క పదమే నా అంతరాంతరాల్లో పాతుకుపోయింది. కానీ.... కానీ.... ఈనాడు నా పరిస్థితి వేరు.

"వయసుతోపాటే నాలో ఆలోచన కూడా పెరుగుతూ వచ్చింది. నా ఒంటరి జీవితానికి అర్థం వెతుక్కోవడం కోసం ప్రపంచ సాహిత్యాన్ని వేలకు వేల పేజీలు చదివాను. లోకకల్యాణానికి పునాదిరాళ్ళు వేసిన మహాపురుషులు చెప్పినవన్నీ ఆకళింపుచేసుకున్నాను. ఇన్నేళ్ళుగా ఈ ఒంటరి జీవితంలో నేనర్థం చేసుకున్న దొక్కటే ఒక్క సత్యం. ఈ లోకం కల్మషంతో నిండిపోయింది. హింసతో నిండిపోయింది. ప్రతీకార జ్వాలల్తో నిండిపోయింది. ఈ లోకాన్ని బాగుచేయాలంటే ప్రేమ ఒక్కటే మార్గం. హింసకు హింస సమాధానం కాదు. హింసకు ప్రేమ సమాధానం. హింసకు త్యాగం సమాధానం."

"వజ్రపాణి మన జీవితాలు నాశనం చేశాడు- నిజమే! ఇప్పుడు మనమేం చేయబోతున్నాం? హింసకు ప్రతిహింసతో సమాధానం చెప్పి మరికొందరి జీవితాలు నాశనం చెయ్యబోతున్నాం. మనం కొనసాగించదల్చుకున్న ఈ మారణహోమం వజ్రపాణి ఒక్కడ్నే దహించివేయడంతో ఆగిపోదు. మరికొన్ని ప్రాణాలు బలితీసుకుంటుంది. మరి కొంతమంది జీవితాలు నాశనమైపోతాయి. యుద్ధం ముగిసిన తర్వాత మరింతమంది విశ్వధరవర్మలు, మరింత మంది కౌసల్య లాంటివాళ్ళు మిగిలిపోతారు. మరింతమంది శక్తిధరవర్మలు పుట్టుకొస్తారు. ఇలా ఒక్కరి గుండెలో పుట్టిన ప్రతీకార జ్వాల నలువైపులకూ చెలరేగి చెలరేగి చివరికి లోకమంతా వ్యాపిస్తుంది."

"ఇప్పుడు చెప్పండి మావయ్యా! ఏ అధికారంతో మనం ఈ మారణహోమం సృష్టించాలి? ఏ అధికారంతో మనం మనలాంటి ఇతరుల జీవితాలతో ప్రాణాలతో ఆడుకోవాలి? ఏ అధికారంతో మనం ఈ యుద్ధం కొనసాగించాలి? చెప్పండి మావయ్యా-నా ప్రశ్నకు సమాధానం చెప్పండి."

ఆవేశంతో ఆవేదనతో ఆమె చెప్పకుంటూ వెళ్ళిన మాటలు ఆయన స్థాణువులా కూర్చుండిపోయి విన్నాడు. మధ్యలో ఆమె వాక్ప్రవాహాన్ని అడ్డగిస్తూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆమెనోటి నుంచి వెలువడుతున్న ఒక్కొక్క మాటతో ఆయన మొహం మరింత గంభీరంగా మారిపోసాగింది. కానీ, ఆయన కళ్ళలో మాత్రం ఏకోశానా క్రోధం గానీ, ఆమె ఉపన్యాస ధోరణికి విసుగుదలగానీ గోచరించలేదు.

ఆమె చెప్పడం ఆపగానే ఆయన ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు.

"చెప్పడం అయ్యిందా అమ్మా? ఇంకా చెప్పవలసిందేమైనా వుందా?"

"ఉంది! చాలా వుంది! కానీ, ముందు మీరు నా ప్రశ్నకు సమాధానం చెప్పండి. జీవితంలో ప్రతీకారానికీ ప్రతిహింసకీ తప్ప ప్రేమకూ, శాంతికీ అర్థమేలేదా? ప్రతీకారమే జీవనమార్గమైతే ఈ లోకం ఎక్కువ రోజులు మనుగడ సాగించగలుగుతుందా? చెప్పండి మావయ్యా! ముందు నా ప్రశ్నకు సమాధానం చెప్పండి!"

ఆయన కొద్ది క్షణాలు మౌనంగా కూర్చుండిపోయాడు. ఆయన నోటినుంచి

వెలువడే మాటకోసం కౌసల్య ఒక్కతేకాదు, జైలర్ సత్యం కూడా చెవులు రిక్కించి ఎదురుచూస్తున్నాడు. అంతలోనే ఆ గదిలో నిశ్శబ్దం భంగపరుస్తూ ఆయన కంఠం ఖంగుమంది.

"అవును- నీలో ఈ మార్పు రావచ్చునని ఈనాడు కాదు- నేను ఆనాడే వూహించాను. కానీ, అది మాతృహృదయ కవాటాలు ఛేదించుకుని బయటికొచ్చే మాటగా వూహించానే కానీ ఇలా శాంతి వచనాలు వల్లిస్తావని అనుకోలేదు. నీ కొడుకుని ఈ యుద్ధంలో సమిధగా ఈ చదరంగంలో పావుగా వాడుకోవద్దని కోరుతావనుకున్నాను. కానీ, నువ్వు శత్రువునే క్షమించమని అడుగుతావనుకోలేదు.

సరే, నీ ప్రశ్నకు నేను సమాధానం చెబుతాను!"

మరి కొద్ది క్షణాలు ఆ గదిలో మౌనం రాజ్యమేలింది.

"వజ్రాన్ని సానబెడితే ఏమౌతుంది?" అంతలోకి ఆయన కంఠం మళ్ళీ ఖంగుమంది.

"మరింత ప్రకాశిస్తుంది!" అంది కౌసల్య.

"మణిని వేడిచేస్తే ఏమౌతుంది?"

"మరింత ఎరుపెక్కుతుంది!"

"అవును, అది సృష్టి ధర్మం. కానీ, వజ్రాన్ని అవసరానికి మించి సానబెడితే ఏమౌతుంది? మరింతగా ప్రకాశించడం అటుంచి దాని రూపం చెడిపోతుంది. ముక్కలు ముక్కలైపోతుంది. అలాగే మణికూడా అవసరానికి మించి వేడిచేస్తే సర్వనాశనమైపోతుంది. అదే నీ ప్రశ్నకు సమాధానం!"

"అంటే?"

"వజ్రం రాపిడి పడడానికి ఒక హద్దుంటుంది. మణి వేడెక్కడానికి కూడా ఒక హద్దుంటుంది. సానబెట్టేకొద్దీ వజ్రం ప్రకాశించడానికీ విరిగి ముక్కలైపోవడానికీ మధ్యన అతి సూక్ష్మమైన లక్ష్మణరేఖ వుంటుంది. అలాగే మణి వేడెక్కేకొద్దీ మరింత ఎరుపెక్కడానికి తన అస్తిత్వమే కోల్పోయి నశించిపోవడానికీ మధ్య కూడా అలాంటి రేఖ వుంటుంది. ఆ రేఖ దాటనంతవరకే మంచి ఫలితాలు. ఆ రేఖ దాటిందంటే అంతా సర్వనాశనమే."

"శాంతి ఒక వజ్రం. ప్రేమ ఒక మణి. హింసా, స్వార్థమూ వాటిని సానబెడుతూ వుంటాయి. వేడి చేస్తూ వుంటాయి. ఆ లక్ష్మణరేఖ దాటనంతవరకూ అవి దేదీప్యమానంగా ప్రకాశిస్తూవుంటాయి. ఆ లక్ష్మణరేఖ దాటిందంటే ఏం జరుగుతుందో ఇందాకే చెప్పాను.' '

"హింసకు ప్రతిహింస సమాధానం కాదు. శాంతికి యుద్ధం ప్రత్యామ్నాయం కాదు. కానీ, హింసకు లొంగివుండడం కూడా హింసే అవుతుంది. ఒక నీచుడి దుర్మార్గాలకు లొంగి పడివుండడం శాంతి అనిపించుకోదు. ఒకడి దుర్మార్గానికి లొంగిపోయి సాధించుకునే శాంతికంటే యుద్ధమే మేలు. హింసకూ అహింసా, అశాంతికి శాంతి, ద్వేషానికి ప్రేమా లొంగిపోవలసిన రోజే వస్తే అది మానవచరిత్రలో దుర్భరమైన దుర్దినమే అవుతుంది. ఒక నియంత, ఒక దుర్మార్గుడు అరాచకాలు సాగిస్తుంటే ఎదురు తిరగకుండా శాంతివచనాలు వల్లించమని అహింసా సిద్ధాంతం బోధిస్తుందా- లేదే?"

"ఒక హిట్లర్, ఒక ముస్సోలినీ, ఒక యాహ్యాఖాన్ అమాయకులమీద బుల్లెట్ల వర్షం కురిపిస్తుంటే, విచక్షణారహితంగా బాంబులదాడి జరుపుతుంటే, జనాన్ని ఊచకోత కోస్తుంటే శాంతివచనాలు వల్లిస్తూ వూరు

కుంటే ఏమౌతుంది! నాశనం- అంతా సర్వనాశనం! ప్రతిహింస అహింసకు సోపానం. యుద్ధం శాంతికో మార్గం. అందుకే మానవచరిత్రలో యుద్ధం అనివార్యం. అందుకే మానవచరిత్రలో ఓ కురుక్షేత్ర సంగ్రామం జరిగింది. ఓ కర్ బలామహాయుద్ధం జరిగింది. రెండు మహాప్రపంచ యుద్ధాలు జరిగాయి.

"యుద్ధం నా మార్గం కాదు. హింస నా ఆయుధం కాదు. కానీ, హింసనీ, దుర్మార్గాన్నీ ఎదుర్కోవలసి వచ్చినప్పుడు యుద్ధానికి నేను జడవను. యుద్ధం అన్ని సమయాల్లోనూ సర్వనాశనానికి మార్గం కాదు. యుద్ధం శాంతికి మార్గం కూడా కావచ్చు. అదే ధర్మయుద్ధం. రామాయణం బోధించేది అదే. మహాభారతం బోధించేది అదే. టాల్‌స్టాయ్ బోధించింది అదే. గాంధీమహాత్ముడు బోధించింది అదే. నేతాజీ సుభాష్ చంద్రబోస్ బోధించింది అదే. గాంధీజీ సూత్రబద్ధంచేసి మాటల్లో చెప్పిందే నేతాజీ చేతల్లో చేసి చూపించాడు."

"శాంతి మార్గంలో సాగిపోవడానికి, ప్రేమమార్గంలో సాగిపోవడానికి, అహింసా మార్గంలో సాగిపోవడానికి మనిషికి పిరికితనం కాదు. దేనికైనా ఎదురొడ్డి నిలవగల సంకల్ప బలం కావాలి. వజ్రసంకల్ప బలం కావాలి."

"అగ్నిరథ చక్రాలు చలిస్తే,

అశ్రు పునీత నేత్రాలు జ్వలిస్తే,
నిద్రలేస్తుంది పర్జన్యశంఖం,
ఉద్భవిస్తుంది వజ్రసంకల్పం."
"కలియుగ క్రౌర్యం చేతులు చాస్తే
ధర్మక్షేత్రం స్మశానమైతే
కళ్ళు తెరుస్తుంది కర్మక్షేత్రం,
ఉదయిస్తుంది వజ్రసంకల్పం."

"ఇది తప్పదు. ముమ్మాటికీ తప్పదు."

"అంతేనా మావయ్యా?"

"అంతే తల్లీ! నువ్వు కేవలం నీ ఒక్కదానికి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో వుంచుకుని మాత్రమే వజ్రపాణిని క్షమించమంటున్నావు. కానీ, వజ్రపాణి క్షమార్హుడు కాదు. అతని దుర్మార్గం మితిమీరింది. అతని స్వార్థం విశృంఖలంగా విలయతాండవం చేస్తోంది. ఇప్పటివరకూ మణిపురాన్ని తన చెప్పుచేతల్లో వుంచుకున్నాడు. మణిపురం చుట్టుపక్కల వున్న ఆటవిక జాతుల్ని తన చెప్పుచేతల్లో వుంచుకున్నాడు. మన భూమిలో దొరికిన వజ్రాల గనుల్తో కోటీశ్వరుడై ఇప్పుడీ దేశాన్నే తన చెప్పుచేతల్లో వుంచుకోవాలనీ ఆ తర్వాత ప్రపంచాన్నే జయించాలనీ కలలు గంటున్నాడు. వాడిని ఇప్పుడు క్షమించి విడిచిపెడితే మామూలు నాగుపాము తక్షకరూపం దాల్చి గరళం కక్కుతుంది. దాని పడగ ఈ భూగోళమంతా వ్యాపిస్తుంది. అందుకే ఆదిలోనే ఆ పడగ తుంచెయ్యాలి. దానికోసం నా ప్రాణాలు ధారపోయాలని సంకల్పించుకున్నాను. ఈ సంకల్పం నుంచి నన్నెవరూ పక్కకు మళ్లించలేరు. ఈ సృష్టిలో ఎవరూ నన్నాపలేరు. ఇది మంచికీ చెడ్డకూ, ధర్మానికీ అధర్మానికీ జరిగే యుద్ధం. రంగంలోకి దూకిం తర్వాత జయమో అపజయమో విజయమో వీరస్వర్గమో తేల్చుకోకుండా వెనక్కిమళ్ళడం నా రక్తంలోనే లేదు."

కౌసల్య మాట్లడలేదు. ఆమె కళ్ళిప్పుడు ఆవేశపూరితంగా చూడడం మానేసి దీనంగా చూస్తున్నాయి. దీనంగా చూస్తున్న ఆ కళ్ళలోంచి కన్నీళ్ళు జలజలా జారిపోతున్నాయి.

హఠాత్తుగా విశ్వధరవర్మ గుండెకరిగిపోయింది. వాత్సల్య పూరితంగా ఆమె తల నిమిరాడు.

"సాక్షాత్తూ శక్తి స్వరూపిణివి. కన్నబిడ్డను ఆనాడు నా చేతుల్లో వుంచిన క్షణంలో లేని బేలతనం ఈ రోజెందుకు తల్లీ? ఆ రోజు నువ్వు కన్నకల ఈ రోజు ఫలించబోతోంది. నీ కొడుకు ఎంతటి శక్తివంతుడుగా రూపొందాడో నీకు తెలీదు. శక్తిధర్ అని నువ్వు పెట్టినపేరు అక్షరాలా సార్థకం



పర్వీన్ ట్రిక్కులు



పర్వీన్ బాబీ గురించి యీటీవల అనేక కథలు వెలుగులోకి వచ్చాయి. ఆమెకు మతిచలించిందన్న విషయం కూడా బాగా ప్రచారమైంది. నాలుగేళ్ల క్రితం నిర్మాతల దగ్గర పుచ్చుకున్న డబ్బులు తిరిగి యివ్వకుండా వుండేందుకు పర్వీన్ ఈ ట్రిక్కులు ఉపయోగిస్తున్నదట. ఆమెకు మతిస్థిమితం తప్పిందంటే ఆమె చేతి వ్రాత చూసిన వాళ్లెవరూ నమ్మటం లేదు కూడా. బాగా చదువుకున్న మనిషై వుండి మంచి నటిగా పేరు తెచ్చుకున్న పర్వీన్ స్వయంగా మతిస్థిమితం తప్పిందని ప్రకటించుకుంటే చేసేదేముంది! వెండి తెరకు దూరమైనా ఈ విధంగా నటిస్తున్నందుకు ఆమెకు ఆస్కార్ అవార్డు యివ్వాల్సిందే నంటున్నారు పరిశ్రమలోని పెద్దలు కొంతమంది.

చేశాడు. ఒక్క వజ్రపాణి కాదు- వెయ్యిమంది వజ్రపాణులైనా సరే అతన్ని ఎదుర్కోలేరు. నువ్వు నిశ్చింతగా వుండు. నీకొడుకు కారణ జన్ముడనుకో. ఏ కార్యం సాధించడానికైతే నువ్వుకన్నావో ఆ కార్యం సాధించిన మరు క్షణం నీ కొడుకు నీ పాదాల దగ్గరుంటాడు. ఆ ఘడియ వచ్చేందుకు ఇంతెంతో ఆలస్యం లేదు. ఇన్నేళ్ళు ఈ ఎడబాటు ఓర్చుకున్నావు. ఇంకొన్నాళ్ళు ఓపికపట్టు. ఆ తర్వాత నీ జీవితం వెలుతురు మయం చెయ్యడానికి నీ కొడుకు నీ దగ్గరికి తిరిగొస్తాడు."

"నా జీవితం వెలుతురు మయమే అవుతుందో మరింత అంధకార బంధురమే అవుతుందో మీరు చెప్పగలరా మావయ్యా?"

"చెప్పగలను. తప్పకుండా చెప్పగలను. నా మనవడి మీద- నా రక్తం మీద- నా శిష్యుడి మీద- నాకు నమ్మకం వుంది."

"రక్తం మీది. నమ్మకం మీది. శిష్యుడు మీ వాడు. కన్నతల్లిని నేనేమీ కానా మావయ్యా?"

"ఎందుకు కావు తల్లీ?"

"అయితే నా ఒక్క కోరిక తీర్చండి. ఒక్కసారి నా కన్న కొడుకుని నాకు చూపించండి. ఆనాటి పురిటికందును చూసిన ఈ కళ్ళు ఈనాటి నవయువకుడ్ని చూడడానికి తహతహలాడిపోతున్నాయి. ఒక్కసారి మావయ్యా- ఒక్కసారి వాడ్ని నాకు చూపించండి.' '

"అది అసాధ్యం!"

"మావయ్యా!"

"అవును తల్లీ, అది అసాధ్యం. నేను తన గురువునని తప్ప" తను నాకు మనవడౌతాడని వాడికి తెలీదు. తన కన్నతల్లి వుందని కూడా వాడికి తెలీదు. అలాంటి కఠినమైన వాతావరణంలో వాణ్ణి పెంచాను. ఎప్పడో ఒక సరి నీ మాతృహృదయం వాడ్ని వెనక్కిలాగుతుందని ముందుగా వూహించే ఆ పనిచేశాను."

"మావయ్యా!"

"అలాచేసి నేను పాపమే చేసి వుండవచ్చు. కానీ, నా ఈ మహాయజ్ఞ ఫలితం దక్కబోతున్న రోజున నీ మాతృహృదయం వాడ్ని వెనక్కిలాగుతుంటే చూసి వూరుకోవడానికి నేను సిద్ధంగాలేను. నా సంకల్పం నెరవేరిన రోజున వాడు పూర్తిగా నీ కొడుకు. కానీ, అంతవరకూ వాడు నా శిష్యుడు. అది గుర్తుంచుకో!"

"మావయ్యా!"

"నా మాటలు నీకు కఠినంగా వినిపించవచ్చు. నేను పాషాణం కంటే కఠినమైనవాడిగా నీకు అనిపించవచ్చు. కానీ, అంతకంటే ఇప్పుడు నాకు మార్గంలేదు. ఇప్పటికీ నా కఠినమైన పెంపకంలో పెరిగినవాడు ప్రేమగాలులు సోకుతుంటే ఆ వైపు మొగ్గుచూపిస్తున్నాడు. దానికి తార్కాణం నిన్నసాయంత్రమే నేను చూడగలిగాను. నేను చూశానని తెలిసి ముభావంగా వెళ్ళిపోయాడు. నేనతన్ని ఒక మాటకూడా అనలేదు."

"ఇలాంటి పరిస్థితుల్లో వాడు నీ మాతృప్రేమ చవిచూస్తే నాకు మళ్ళీ దక్కకుండా పోతాడు. నీ మాతృప్రేమవాడ్ని బంధించివేస్తుంది. నేను తయారుచేసిన వజ్రాయుధం ప్రభావం చూపకముందే తన ప్రభావం కోల్పోతుంది."

"మావయ్యా!"

"ఇక నేనేమీ వినదల్చుకోలేదు. ఇక్కడ నేనెక్కువ సేపు నిలబడిన కొద్దీ నీ మాతృహృదయాన్ని మరింత క్షోభపెట్టిన వాడినౌతాను, నేనిక్కడినుండి వెళ్ళక తప్పదు. కానీ, వెళ్ళే ముందు ఒక్కమాట చెప్పివెళ్తాను. నేను సాధించదల్చుకున్న కార్యం పూర్తయిన మరు క్షణం నీ కొడుకు నీ కళ్ళెదుట వుంటాడు. అలా జరగని నాడు నా శవాన్నే నువ్వు కళ్ళ జూస్తావు. నా ప్రాణాలు అర్పించి అయినా సరే నీ కొడుకుని నీకు సురక్షితంగా అప్పగిస్తాను. ఒకనాడు నాకిచ్చిన మాట తప్పడానికి నువ్వు సిద్ధపడ్డా నేను మాత్రం ఈ మాట తప్పను. వస్తాను"

"మావయ్యా!"

విశ్వధరవర్మ ఆ పిలుపు వినిపించుకోలేదు.

చరచరా ఆ గదిలోంచి బయటికి నిష్క్రమిస్తున్న ఆ మూర్తిని కళ్ళప్పగించి ఆ గదిలో మిగిలిన ఇద్దరూ చూస్తుండిపోయారు.

కొద్ది క్షణాలు ఆ గదిలో ఎలాంటి చైతన్యమూ లేదు.

కౌసల్య కన్నీళ్ళు నిండిన కళ్ళతో జైలర్ సత్యం వైపు తిరిగి ఏదో అనడానికి నోరు తెరవబోతూ గుమ్మంవైపు చూసి కొయ్యబారిపోయి అలాగే వుండిపోయింది.

హఠాత్తుగా ఆమెలో వచ్చిన మార్పు చూస్తూనే ఏం జరిగిందో. అర్థంకాక జైలర్ సత్యం తను కూడా ఆ గుమ్మం వైపు చూశాడు.

అంతే!

ఆ వైపు చూస్తూనే పక్కలో బాంబు పడ్డట్టుగా అదిరిపడ్డాడు.

గుమ్మంలో పింకీ నిలబడివుంది.

(ఇంకా వుంది)

క్రీడాకారుల కళ్యాణవైభోగం



క్రిస్ ఎవర్ట్, జాన్‌లాయిడ్

క్రీడారంగములో కీర్తి ప్రతిష్ఠ పొందినవారు తమనాటి వారిని వివాహము చేసుకొనుట అరుదు. ఒకే రంగంలో, వృత్తిలో వున్నవారు వివాహము చేసుకొనుట జరుగుచుండగా క్రీడారంగంలో మాత్రము ప్రత్యేక విషయము. ముఖ్యముగా మన జాతీయ క్రీడారంగంలో అనుకోని సంఘటన యిది. మన గజతగాడు, అనేక అంతర్జాతీయ ఈత పోటీలలో పాల్గొన్న విల్సన్ చెరియన్, నేటి మేటి అథ్లెట్, అంతర్జాతీయ అథ్లెట్ పోటీలలో పతకముల విజేత షైనీ అబ్రహంను వివాహము ఆడినప్పుడు క్రీడారంగం, ప్రజలు, పత్రికలు ఆశ్చర్యమువడ్డాయి. ఎందుకంటే యిద్దరు అగ్రగామి అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు, మనదేశస్థులు పెళ్ళి చేసుకొనుట ఎవరు అనుకోని సంఘటన. కాని వారు యితరులవలె తమ క్రీడా పోటీలలో పాల్గొనుచు, నిజ జీవితంలో సుఖముగాయున్నారు.

పాశ్చాత్య దేశాలలో యిటువంటి పెళ్ళిళ్ళు సామాన్యము. ఎందుకంటే వారు నిజజీవితంను అర్థము చేసుకొనగల ఆలోచన కలిగియుండుట. మనవలె సంకుచిత ఆలోచనలు వారిలో యుండకపోవుట. దూరపు పరుగులో ఒలింపిక్స్, వరల్డ్ రికార్డులు నెలకొల్పిన సంచలనాత్మక ఎథ్లెట్ చెకొస్లోవేకియావాసి ఎమిల్ జటోపక్ డానా వివాహం. 1952 ఒలింపిక్స్ ఎమిల్ జటోపక్ 'మారథాన్' విజయానికి డానాయిచ్చిన ప్రోత్సాహం వారిప్రేమ వివాహానికి దారితీసింది. 5000 మీ, 10000మీ, ఎమిల్ జటోపక్ గెల్చినప్పుడు డానా జావలిన్‌లో స్వర్ణపతకం సాధించినది. డానీ ఎమిల్ జటోపక్‌ను ఒలింపిక్ మారథాన్‌లో పాల్గొనమని ప్రోత్సహించినది. ఆమె ప్రోత్సాహముతో 1952 ఒలింపిక్స్‌లో మారథాన్ 'బంగారం' గెల్చి రికార్డు సృష్టించాడు.



షైనీ, విల్సన్ చెరియన్

స్ప్రింట్ పరుగు విజేత వెలిరీ బరోజోవ్, జిమ్నాస్టిక్స్ రాణి లుయిద్మిలా టురిషెవ్వ వివాహం అందరిని ఆశ్చర్య పరిచినది. అంతా కమ్యూనిస్టు సిద్ధాంతముల ప్రకారం జరిగినది.

అమెరికన్ హామర్‌త్రో వీరుడు కన్నోలీ పిల్లవానిగా యుండగా 12 సార్లు ఎడమ చెయ్యి ఎముక విరిగినది. దని ఫలితము కుడిచేతికన్న ఎడమ చెయ్యి చిన్నదిగా, మూడు వంతులు మాత్రము యుండినది. 1956 మెల్బోరన్ ఒలింపిక్స్‌లో కన్నోలీ

హామర్‌త్రోలో స్వర్ణపతకం గెల్చి ప్రశంసలు పొందాడు. అతనిలో మగసిరి చూచిన చెకస్లోవియాకు చెందిన ఒల్గఫికటోవా ప్రేమించినది. ఒల్గఫికటోవా డిస్కస్‌త్రోలో బంగారు పతకము గెల్చినది. అమెరికా, కమ్యూనిష్టు దేశం "చెక్"ల మధ్య అభిప్రాయ బేధాలు యున్నవి. కాని వీరిద్దరు మెల్బోరన్ ఒలింపిక్ గ్రామంలో జరిపిన ప్రేమాయణం రాజకీయము అయినది. కన్నోలీ ఒల్గఫికటోవాను పెళ్ళాడాలనే ధృడనిశ్చయముతో ప్రేగ్ వెళ్ళాడు. 'చెక్' అధినేతలు వీరి వివాహమునకు తిరస్కరించిరి. అమెరికా వారి ఆశీర్వచనములతో వారు వివాహము ఆడారు. ఎంతో కాలం కలసి యుండలేక పోయారు. 1975లో విడాకులు పుచ్చుకున్నారు. మూడు ఒలింపిక్స్‌లో పాల్గొన్న పాట్ డెనియల్స్‌ను తర్వాత కాన్నోలీ పెళ్ళాడాడు.

టెన్నీసు రంగ రాణి క్రిస్ ఎవర్ట్, ఒలింపిక్స్ స్కియర్ ఆండీ మిల్ ప్రేమ వార్త పేలన అయినది. క్రిస్ ఎవర్ట్ మొదటలో టెన్నీసు అగ్రగామి జేమ్సు స్కాట్ కానర్స్‌తో వివాహ ప్రకటన, అంతకు ముందు టెన్నీసు ఆటగాడు జాన్ లాయిడ్‌తో పెళ్ళి, విడాకులు ఆమె వింత ప్రవర్తన తెల్పినది. తన ప్రేమలు ఒక విధమైన ఉత్తేజము కలిగించి 1975, 78లో వింబుల్డన్ గెల్పు సాధించుటకు సహకరించాయి అంటుంది క్రిస్ ఎవర్ట్.



హెరాల్డ్ కానోలీ, ఓల్గా ఫికోటోవా

ఎమిల్, డానా జటోపెక్



అమెరికా క్రీడారంగములో సంచలనాత్మక క్రీడాజంట ఫ్లోజో, అలీజోయనర్. స్ప్రింటర్, లాంగ్‌జంప్‌లో అగ్రగామి ఫ్లోజో, లాంగ్‌జంప్ యోధుడు అలీ జోయనర్‌తో పెళ్ళికి పెద్దలు మొదట అంగీకరించ లేదు. మొదట్లో ఫ్లోరన్స్ గ్రిఫిత్ అలీ జోయనర్‌లో ప్రతిభ గుర్తించి ఆఖరికి పెళ్ళికి అంగీకరించినది. అలీజోయనర్ నేడు ఫ్లోజోకు భర్తయే కాదు 'కోచ్' కూడా. ఆమెను గత అయిదు ఏళ్ళుగా అన్ని విధాల ప్రోత్సహించి ఆమె విజయాలకు కారకుడు అయాడు.

ఏది ఏమైనా మన దేశంలోనే కాదు, ప్రపంచ దేశాలలో క్రీడాకారుల మధ్య వివాహాలు అరుదు. అంటే ఒకే రంగములో యున్న వారు కలసి జీవించుట అనేది క్రీడారంగములో సులభము కాదు అని తెలియు చున్నది.

– ముకరమ్

రాబందు

రాణీమోహన్

"ఓ లప్పో! ఎంకమ్మప్పో! కొంప మునిగిపోనాదే!"

అరుస్తూ కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చేదు అప్పలసూరి.

అప్పలసూరి వేపు ఆశ్చర్యంగా చూసేరు కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణీకులు. వాళ్ళంతా వ్యాపారస్తులు-

అప్పలసూరి నెత్తిమీదున్న గంపను సీటుకిందపెట్టి బరువుగా వూపిరి తీసుకున్నాడు. మూల సీట్లో కూర్చున్నాడు.

"ఏట్రా!......ఎదవా......ఎవుడి కొంప మునిగిపోనాద్రా!ఎదవగాబరా నువ్వూనూ!.. జారిపోయిన కొప్పు ముడిని చుట్టుకుంటూ అప్పలసూరిని ప్రశ్నించింది నూకాలు.

అప్పలసూరి అయాసపడ్తూ ఆమె వేపు చూసేడు-



"వోలే.....నూకాలప్పా! మన కొంప కాదే! అడి కొంపే అయుంటుంది..... ఏరా!" చుట్ట అంటించుకుంటూ అంది వెంకమ్మ.

"నాదికాదే యప్పా!" నెమ్మదిగా అన్నాడు అప్పలసూరి.

"మరెవర్దేటి....సెప్పు!" అరిచింది వెంకమ్మ.

"మనందర్దీనూ...."నవ్వుతూ అన్నాడు.

"ఆ...." అంతా ఒక్కసారి అన్నారు.

"ఈయాల పాసింజరు బండిలో టి.సి. కుమార్ గోడున్నాడే యప్పా!" నవ్వుతూ అన్నాడు అప్పలసూరి.

"వుణ్ణీరా... ఆడు మనలేటి సేత్తాడు. మనమంతా పేసులుకొన్నాం." ధీమాగా అంది నూకాలు.

ఆమె మాటకు- వ్యాపారస్తులంతా ఔనన్నట్టుగా (పడగవిప్పిన) పాముల్లా తలలూపేరు.

"ఒరే! అప్పిగా..... కుమార్‌గోడు రోజూనాగలేడు. యమా పోరుసుగా అగ్గితొక్కిన కోతినాగున్నాడు. అవతల పెట్టెలో పాసింజీరులమీద గంతులేత్తూ టిక్కెట్లు సెకింగ్ సేత్తూ.... లేనోళ్ళందరి కాడా తెగ డబ్బులు గుంజేసుకుంతున్నాడ్రోయ్" అన్నాడు అప్పలసూరి.

అప్పలసూరి అన్న మాటలు విని అంతా ఆశ్చర్యపోయేరు-

అనకాపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం మీద వున్న వాల్తేరు వెళ్ళే పాసింజర్.... నత్తలాగ ముందుకు కదిలింది. కంపార్ట్‌మెంట్‌లో వున్న వాళ్ళు ఎవరి మానాన్న వాళ్ళు మాట్లాడుకుంటున్నారు.

సర్వసాధారణంగా ఆ బండిలో ప్రయాణించేవాళ్ళంతా... కార్మికులు... కూరగాయలు.... బెల్లం.... చిల్లరసరుకులు అమ్ముకునేవాళ్ళూ.... రైతులూనూ..... వ్యాపారస్తులంతా రోజూ అనకాపల్లిలో సరుకులు కొనుక్కుని..... రైళ్ళలో వెళ్తూ వుంటారు.

వాళ్ళందరూ నెలసరి ప్యాసులు కొనుక్కుని ప్రయాణం చేస్తూ వుంటారు. మరి కొందరు టీ.సీ.కి "రెండు... మూడు"



రూపాయలు చదివించుకుని ప్రయాణిస్తూ వుంటారు. పాసింజర్‌లో డ్యూటీ చేసే టి.సి.లకు మాత్రం ఆ వ్యాపారస్తుల నుంచి దండిగా సొమ్ము లొస్తాయ్. వ్యాపారస్తుల్లో కొందరు గ్రూపులుగా వుంటారు. ఆ గ్రూపులకు ఒక నాయకుడుంటాడు, అతడు తోటివాళ్ళ నుంచి సొమ్ములు వసూలు చేస్తాడు. ట్రైన్ డ్రైవర్‌కు- గార్డ్‌కు.... టీ.సి.లకు యీ నాయకులు మంచి నేస్తాలు. ఇది ఒక అనవాయితీగా సాగుతూంది.

అందుకనే వ్యాపారస్తులకు కావలిసిన చోటుల్లో ట్రైనును ఆపుతావుంటారు... అలా ఆగిన ట్రైన్‌లోంచి టిక్కెట్లు కొనని చిల్లర వ్యాపారస్తులకు ప్రయాణీకులకు లాభం!

కూరగాయలు అమ్మేవాళ్ళ బృందంలో ఒక గ్రూప్‌కు నాయకుడు అప్పలసూరి. అతగాడు ఆ పదవిని గత పదేళ్ళనుంచీ నిర్వహిస్తున్నాడు. వ్యాపారంలో ఆర్జించిన లాభం బ్యాంకులో వేసేడు. చిల్లర వ్యాపారస్తులకు స్వల్ప వడ్డీల మీద అప్పులు యిస్తూ వుంటాడు. అప్పలసూరికి పెళ్ళి అవలేదు. అతడికి పెళ్ళాంకన్నా- డబ్బు అంటేనే ప్రేమ ఎక్కువ!

పాసింజర్... ఎడ్లబండిలా నడుస్తోంది-

బయటనుంచి శీతగాలి లోపలకు

వస్తోంది. వెలుతురు కరిగిపోయి చీకటి ప్రవేశించింది. కంపార్ట్‌మెంట్‌లో దీపాలు వెలిగేయ్....

అప్పుడే, కంపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించేడు టి.సి. కుమార్. కంపార్ట్‌మెంట్‌లో వున్న వ్యాపారస్తులంతా కుమార్‌ని చూసి తుళ్ళిపడ్డారు! భూతాన్ని చూసినట్టు బెదిరేరు.

"దండాలు కుమార్ బాబూ" అంది నూకాలు. కుమార్ తలవూపి అవతల బెంచీ మీద వున్న ప్రయాణీకుల వద్దకు వెళ్లాడు. కొందరు తమ వద్ద వున్న టిక్కెట్లు చూపించేరు. మరికొందరు జేబుల్లోంచి రెండేసి రూపాయలు తీసి యిచ్చేరు.

"వూ...... మిమ్మల్ని పోలీసులకు అప్పచెప్పాలి. దాంతో మీరోగం కుదురుతుంది." అన్నాడు కుమార్.

"వరే! అప్పారావు నీ పాస్ ఏది?" అప్పారావు ప్యాస్ చూపించేడు.

"వూ.... ఆ మూట నీదేనా?" కాలితో తోస్తూ ప్రశ్నించేడు కుమార్.

"నాదే బాబూ!"

"అందులో ఏముందిరా?"

"కూరలు బాబూ...."

"మూట విప్పు...?"

అప్పారావు మౌనంగా సీట్‌లోంచి లేచి మూట విప్పేడు. అందులో ఆకుకూరల మధ్య పెద్ద బెల్లం దిమ్మ వుంది. అది చూసి కుమార్ ఉగ్రుడయ్యేడు.

"ఏరా! నాకే మస్కా వేస్తావా? తియ్..... పదిరూపాయలు....ఫైన్ కట్టు...."

రాబందు

"బాబూ.... కుమార్.... తప్పైనాది.... నన్నీపాలికి వొగ్గేయ్....." భయంగా అన్నాడు అప్పారావు.

"నిన్ను వదలన్రా.... పది రూపాయలు కట్టు..... లేదా, వాల్తేరులో రైల్వే పోలీసులకు అప్పగిస్తా. వాళ్ళు నిన్ను వారం రోజులు బొక్కలో వుంచుతారు" అన్నాడు కుమార్.

అప్పారావు అప్పలసూరి వేపు దీనంగా మొహం పెట్టేడు. అప్పలసూరి తన సీట్లోంచి లేచి కుమార్ దగ్గరకు వచ్చేడు.

"కుమార్ బాబూ" నెమ్మదిగా పిల్చేడు అప్పలసూరి.

"ఏరా....."

"అణ్ణే.... యీపాలికొగ్గేయండి బాబూ...... ఆడి యాపారం బాగా డల్లైపోనాది" అన్నాడు అప్పలసూరి.

"ఏటీ? అణ్ణే వొగ్గేయాలా.... యీల్లేదు.... ఆడు ఫైన్ కట్టాల్సిందే.....!" వెటకారంగా అన్నాడు కుమార్.

విధిలేనట్టుగా అప్పారావు కాకీనిక్కరులోంచి నలిగిపోయిన పదిరూపాయల నోటు బయటకు తీసి కుమార్‌కు అందించేడు. కుమార్ ఆ నోటును నల్లబేగ్‌లో వేసుకుని అప్పలసూరి వేపు చూసేడు.

"వూ.... మీరేటి పట్టుకెల్తున్నారు... చూపండి?"

"ఏటి....కుమార్ బాబూ.... అట్టాగంతున్నావు...కూరలు....బాబూ..." అంది నూకాలు.

నూకాలన్న మాటలకు కుమార్ కోపంతో వూగిపోయేడు. బెర్త్‌మీదున్న మూట్లను తడిమిచూసేడు.

"ఈ మూటలన్నీ నీవేనా నూకాలూ!"

"ఏటీ? ఆ మూటలన్నీ నావా! కావు బాబూ.... యీళ్ళందరివీ!" అంది నూకాలు.

"మీ మూటలు అన్నీ యీ వేళ ఎక్కువగా వున్నాయ్... తలోవొక్కరూ ఆరేసి కేజీలు పట్టుకెళ్ళాలి!" అర్చేడు.

"అయినయం...మాకెరికే బాబూ!... అంత బరువు లేవీ నేవు...." అంది వెంకమ్మ.

"నూ వొల్లకోవే ఎంకమ్మప్పా.... నాను సెప్తా!" అన్నాడు అప్పలసూరి.

"బాబూ.... యీ మద్దినా మా యాపారాలు సానా ఈకైపోనాయి. నా బాలునేవు"(మామూళ్లు మాత్రం ఎక్కువైపోనాయ్)అన్నాడు అప్పలసూరి.

"అయితే నన్నేం సెయ్యమంటావురా! మీకందరికీ అప్పులు యిమ్మంటావా?" వెటకారంగా అన్నాడు కుమార్.

"అంతపని తమరు సెయ్యక్కర్లేదు... బాబూ... యీపాలికి మమ్మల్ని వొగ్గేయండి సాలు" అని లాల్చీ జేబులోంచి రెండు పదిరూపాయలనోట్లు తీసి కుమార్‌కు యిచ్చేడు అప్పలసూరి.

"నూకాలూ!"

"బాబూ..."

"నీ వంతు డబ్బు...యియ్యి....."

నూకాలు మౌనం వహించింది.

"ఏమే...యినపళ్ళేదా- చెవుల్లో చెట్లు మొలిచేయా?" అర్చేడు కుమార్.


"కుమార్ బాబూ.... మా అందరి వంతూ సూరిగోడు యిచ్చేడు కదా! మల్లా నానెందుకు ఇయ్యాల...." అంది నూకాలు.

"అది వాడొంతే.... నీ వంతు పది... వూ....యియ్యి" అర్చేడు కుమార్.

"అన్నాయం.....బాబూ.... మాకాడ డబ్బుల్లేవు" అంది వెంకమ్మ.

"పోనీ... ఏం చేస్తాం.... మిమ్మల్నందరినీ వాల్తేరు ఆర్పిఎఫ్ వాళ్ళకి లగేజిల్తో అప్పచెప్తాలే.... అప్పుడు మీ అందరికిలం వొదుల్తుంది. వంట్లో వున్న కొవ్వూ కరుగుతుంది." కోపంగా ఆమెవేపు చూస్తూ ముందుకు కదిలేడు.

టిక్కెట్లున్న వాళ్ళు తక్కువై....



లేని వాళ్ళు ఎక్కువగా వున్నారా కంపార్ట్‌మెంట్‌లో... వాళ్ళ వద్ద నుంచి డబ్బులు వసూలు చేసేడు కుమార్.

"వరే సూరిగా...." పిల్చింది నూకాలు.

ఆమె వేపు చూసేడు అప్పలసూరి.

"ఏటే నూకాలు.... ఏటి సేత్తావ్?"

"అదే అరదం కానేదురా.... మాకాడ అంతసొమ్ము నేదు... మాసరుకులు బజార్న సెల్లేక....నీకు యిత్తాం.... మా అంద రొంతు నువ్వే యిచ్చీరా...." బతిమాల్తు న్నట్టుగా అంది నూకాలు.

"నాకాడ అంత సొమ్ము నేదే.... నా బిగినెస్సూ మీ నాగే వుంది" తలగో క్కుంటూ అన్నాడు అప్పలసూరి.

"వరె.... అట్లాగ అనకరా... నీ మనసు ఎన్న... ఎలాగో నాగనువ్వే ఈ గండం నుంచి మిమ్మలిని కాపాడాలి..." అంది వెంకమ్మ.

"ఎంకమ్మప్పా... నీ మాటంతే నాకు మాసెడ్డ గురి... మీ అందరొంతు సొమ్ము నలభై అవుతుంది....." నసిగేడు అప్ప లసూరి.

అంతా ఆలోచనలో పడ్డారు....

"వాలే..ఎంకమ్మప్పా....ఏతంతావ్.... నాబంనేదే.... అకుమార్ గోడు పరమడా కూగోడు... మీరు ఆడికి నంచం యివ్వనే దన్న కసితో మీ సరుకులిని మిమ్మల్ని అర్పి ఎప్పోల్లకి వొప్పగిత్తాడు. అల్లు యీడిబా బులు. మీరు బయటికి వచ్చేసరికి వందరూ పాయలు కరుసు అవుతాయి... సరుకూ పోతాది. అంతే!" ఆగేడు అప్పలసూరి.

"అయితే ఏటి సేద్దాంరా... నువ్వే సెప్పు....." అంది వెంకమ్మ అసహ్యంగా.

"ఏటుంది... ఆ ఎదవ మొగాన్న నలభై పారేత్తే పీడ వదిలిపోతాది" సలహా యిచ్చేడు అప్పలసూరి.

"ఆ సొమ్ము మా కాడనేవురా... నువ్వే యిచ్చేయిరా..." అంది వెంకమ్మ.

వెంకమ్మ వేపు చూసేడు అప్పల సూరి. తలవూపేడు.

"వోవల్ రైట్.....యిత్తానప్పా.... కానీ ఆ నలభైకి వడ్డీ అయిదురూపాయలు అవుద్ది... .ఏతంతారు....?" వాళ్ళవేపు చూస్తూ అన్నాడు అప్పలసూరి.

అంతా కొద్ది క్షణాలు తర్కించుకు న్నారు. తలలు వూపేరు.

"ఏటి సేత్తాం....మాకా బేరాలు నేవు. నాబాల్లేవు..... మద్దినున్న ఎద వలకు మామూళ్లు మాత్రం యియ్యాల. వరే.... అప్పలసూరి ఆ ఎదవ మొగాన్ని నలభై పారేయ్. రేపుదయం నీకు నలభై అయిదు యిత్తాం..." అంది నూకాలు.

"అట్టాగేనే నూకాలు" అంటూ వేగంగా ముందుకు కదిలేడు అప్పలసూరి.

టి.సి. కుమార్ కంపార్ట్‌మెంట్ డోర్ వద్ద నిల్చుని వున్నాడు. ఏదో ఆలో చిస్తున్నాడు.

"బాబూ....." పిల్చేడు అప్పల సూరి.

కుమార్ ఆలోచనలోంచి తేరుకు న్నాడు. అప్పలసూరి వేపు తిరిగేడు.

"ఏరా....?"

"అల్లు యీ పాలికి యింతే యిచ్చేరు బాబూ.... అసలే బిగినెస్సు డల్లైపోనాది." అంటూ కుమార్‌కి యిరవైరూపాయల



నోటు అందించేడు అప్పలసూరి.

నవ్వుతూ ఇరవైరూపాయలనోటు అందు కున్నాడు కుమార్.

"రశీదులిస్తాలే అగుపడు" అన్నాడు.

*   *   *   *   *   *

"కుమార్! యిక తాగకు.... యివాళ నీ కోటా ఎక్కువైపోయింది" ప్రేమగా అంది మేనక....

తలపైకెత్తి ఆమె వేపు చూసేడు కుమార్. నవ్వుతూ అతడివేపు చూసింది మేనక.

-మేనక.

పేరుకు తగ్గ మనిషి!

ఆమె అంటే కుమార్‌కి అమితమైన ప్రేమ. వాల్తేరు వచ్చినప్పుడు అతడు ఆమె యింట్లోనే వుంటాడు. రాత్రుళ్ళు కుమార్‌కు మందుకు, పొందుకు లోటు వుండదు. ఆమె అడిగినంత సొమ్ము లేదనుకుండా యిస్తాడు. అందుకు ఆమె ఆనందంగా తగిన 'ప్రతిఫలం' యిస్తుంది.

కుమార్ గ్లాసులో వున్న విస్కీని ఖాళీ చేసేడు. మత్తుగా కళ్లు మూసుకున్నాడు. వెంటనే తలవిదిల్చేడు.

కళ్ళ ముందు అతని భార్య కాంతం రూపం ప్రత్యక్షమైంది.

"ఏమండీ..."నిమ్మళంగా పిల్చింది కాంతం.

"వూ...." వెనక్కి తిరిగేడు.

అతని వేపు దీనంగా చూసింది కాంతం.

"ఏం....?" కోటు సద్దుకుంటూ ప్రశ్నించేడు కుమార్.

"మీరు మళ్ళీ లైన్ మీదకెళ్తు న్నారా?"

"ఆ...."

"ఎప్పుడొస్తారు?" భయంగా అడిగింది కాంతం.

"ఎల్లుండి త్రీఅప్‌లో వస్తాను.... ఏమైనా వస్తువులు తేవాలా?"

"అమ్మాయికి నాల్గురోజుల్నుంచీ సాయం కాలం వేళ జ్వరం వస్తోందండీ.... మీరు ఎప్పుడూ డ్యూటీ మీదే వుంటారు. అందు కని ఈసారి శెలవుపెట్టి అమ్మాయిని డాక్ట ర్‌కి చూపించండి...." అంది కాంతం.

ఆమె మాటలకు కుమార్ ఆలోచిం చేడు. రెండడుగులువేసి ఆమెను చేరేడు.

"కాంతం.... నాకూ అమ్మాయి మీద ప్రేమ వుంది. డాక్టర్‌కి చూపించా లనే ఉద్దేశం వుంది.. .. కానీ శెలవు పెట్టాలంటే రిలీవర్ లేడు.... అందుకని నువ్వే అమ్మాయిని తీసుకెళ్ళి డాక్టర్‌కి చూపించు. ప్లీజ్!" అన్నాడు కుమార్.

"బాగుంది మీ సలహా.... మందు లకీ... డాక్టర్ ఫీజుకీ.... సొమ్ములేదు. మీరిచ్చేజీతం యింటి ఖర్చులకే సరిపో తుంది. అందరు టి.సి.ల్లా... పైరాబడి అనేది, మీకు లేదు... ఏమైనా అంటే.... నీతి.... నిజాయితీ అని లెక్చర్లు యిస్తారు. చేతిలో సొమ్ము లేందే.... అమ్మాయి జ్వరం ఎలా నయం అవుతుందండీ!" అంది కాంతం. హృదయంలోంచి తన్నుకొచ్చే బాధ వల్ల ఆమె కళ్ళ నుంచి కన్నీరు కారసాగింది.

కుమార్ ఆమె కన్నీళ్ళను రుమాల్తో తుడిచి రుమాలును జేబులో వుంచుకుని మరో జేబులోంచి వొక పదిరూపాయల నోటు తీసి ఆమెకందించి నల్లబ్యాగ్‌తో ముందుకు కదిలేడు మౌనంగా.

కాంతం వేగంగా అతన్ని చేరింది. అతడి పాదాలమీద పడిపోయి భోరున విలపించింది.

"కాంతం..ఏడుస్తే..అమ్మాయ్ జ్వరం తగ్గిపోదు. డాక్టర్ కి చూపించు. నేను ఎల్లుండి వచ్చి పెద్ద డాక్టర్ కి చూపిస్తా...లే!" కసురుతూ అన్నాడు కుమార్. ఆమె లేవలేదు. కుమార్ ఆమెను పక్కకు తోసి ఆమె మీద మరో పది రూపాయల నోటు విదిల్చేసి ముందుకు కదిలేడు.

వేగంగా వెళ్తున్న కుమార్ ను వారించబోయింది కాంతం.

అటుకూతురి ఆరోగ్యం-యిటు భర్త డబ్బు యిచ్చి వదిలించుకోవాలని చూసే నిర్లక్ష్య ధోరణికి- ఆ యిల్లాలు కంటి నుండి ధారలుగా కన్నీరు కారింది-

కుమార్ ఒక్కసారి తల విదిల్చేడు.

దృశ్యం ఫేడౌట్ అయింది-

ఎదురుగా మేనక వుంది.

గ్లాసులో మళ్లీ విస్కీ పోసుకుని అయిస్ నీళ్లు పోసుకుని గటగటా విస్కీని తాగేసేడు. మేనక అతడి చెయ్యి గట్టిగా పట్టుకుంది.

"కుమార్ యిక చాలు- లే- భోంచేద్దాగాని.. నీకోసం వేడి అన్నం, చేపల

రాబందు

పులుసు..కోడిమాంసం కూర వండాను.." గోముగా అంది మేనక. కుమార్ కళ్లు మూతలు పడ్డాయి. మంచం మీద వరిగిపోయాడు. మేనక మంచం పక్కనున్న స్టూల్ పై వున్న నల్ల బేగ్ అందుకుంది. బేగ్ తెరిచింది. లోపల వున్న నోట్లను చూసి ఆశ్చర్యపోయింది. మంచం మీద స్పృహ లేకుండా పడి ఉన్న కుమార్ ని ఓరగా చూసి చూపును నోట్లవైపు మళ్లించింది. ఆమె వేగంగా బేగ్ లో ఉన్న సొమ్మును లెక్క పెట్టింది. తృప్తిగా ఒక్కసారి ఊపిరి తీసుకొని వదిలింది.

"కుమార్ ఈ రోజు 'నీ కష్టార్జితం' అరువందలన్నమాట భేష్!" అనుకుంది మేనక-

ఆ సమయంలోనే-

కుమార్ యింట్లో.... పసిపిల్లకు ఒంటిమీద ధాన్యపు గింజవేస్తే పేలిపోతున్నట్టుగా వుంది- కుమార్ భార్య ఆ పిల్ల వంటి మీద తడిగుడ్డతో తుడుస్తోంది. ఆ గుడ్డ వేడెక్కగానే... మళ్ళీ తడిపి తుడుస్తోంది.

పిల్ల బరువుగా కళ్లు తెరచింది-

తెల్ల గుడ్డు బయటపడింది.

"అమ్మా...." నీరసంగా అంది.

"తల్లీ...." పిచ్చితల్లి గొంతు వణికింది. పసిపిల్ల ఆ మాత్రం అనడం ఆమెకు వరంలాగే వుంది.

"......నాన్న....గారే.....రమ్మా..?"

"వస్తారమ్మా" నిమ్మళంగా అంది కాంతం.

పిచ్చికూతురికి. ఆ మాట నమ్మకం లేనట్లుంది.

"నిజంగా!"

"నిజంగా నమ్మా.... అమ్మా.... నువ్వేమేనా తాగుతావా... రెండురోజులైంది. నువ్వు ఎంగిలిపడి...." ప్రేమగా అంది పిచ్చితల్లి.

"వద్దమ్మా.... నాన్నగారిని చూడాలమ్మా!"

పిచ్చితల్లి నెమ్మదిగా లేచి వెళ్ళి బార్లీ గంజి తెచ్చింది. పసిపిల్లను నెమ్మదిగా లేపి కూర్చోబెట్టి గంజితాగించబోయింది.

పసిపిల్లకు ఒక్కసారి పొలమారింది గిజ...గిజలాడింది-

అదేమీ తెలియని కుమార్ యింకా ప్రియురాలు మేనక వెచ్చని కౌగిట్లో 'తను వెతుక్కుంటున్న స్వర్గం కోసం' సతమతమౌతున్నాడు. ●

సరిక్రొత్త సీరియల్ పైవారం వివరాలు

రాజముద్రిక


చాళుక్య భూపతుల రాజముద్రిక వరాహలాంఛనం. కడు సొంపై, ఉభయ తలాలు అంచులు తీర్చబడి, కింది భాగం నాలుగు రేకుల పువ్వులా వుండి, కర్ణిక ఉండే చోట వలయంతో తాపడం చేసి వుంది. ఉపరితలం మధ్యలో 'త్రిభువనాంకుశం' అనే బిరుదాక్షరాలున్నాయి. శాసనభాష అయిన ప్రాకృత లిపి, వరాహ లాంఛనంతో పాటు చంద్రుడు, అంకుశం, శంఖం, ఛత్ర చామరం, దీపం శెమ్మెలు ముద్రిక మీద చోటు చేసుకున్నాయి. అడుగు భాగాన తామరపువ్వు వుంది. అతి ముఖ్యులు, పంచ ప్రధానులకు మాత్రమే ఈ ముద్రిక లభించేది. కోటలో ఎక్కడికైనా యధేచ్ఛా ప్రవేశానికి ఉపకరించేది ఈ ముద్రికే !



చాళుక్య రాజముద్రిక
(వరాహ లాంఛనం)

ఈ రాజముద్రికకి, మీరు త్వరలో చదువబోయే సీరియల్ కి చాలా దగ్గరి సంబంధం వుంది. ఏమా సీరియల్?

వచ్చేవారం చూడండి !



కాదేదీ చర్చ కనర్హం

రంగనాథ రామాయణ కర్తృత్వాన్ని
రంగనాథకవి కోన బుద్ధారెడ్డికి
ధారవోశాడని,
కన్యాశుల్కమను నాటకము
గురజాడ విరచితము గాదని,
ఎవరో వ్రాసిన రచనలను
షేక్స్పియర్ సొంతం చేసుకున్నాడని
కొందరు ప్రతిపాదించగా
చర్చా వేదిక కాగా
తాళ్ళ సత్తెయ్య టాల్‌స్టాయ్ అని
క్రిష్ణలంక ప్రాంతపు కీట్సే
కీట్స్ మహాకవి యని
పాత గుంటూరు షేక్‌పీర్
షేక్స్పియరు అని
నర్సరావుపేట వడ్డి వరదయ్యే
వర్డ్స్‌వర్త్ యని
నేను ప్రతిపాదించగా,
చర్చా వేదిక గాకపోతుందా?

-యస్. యస్. క్రొద్దిగడ్డ
(పిట్టలవానిపాలెం)

రసపట్టు-సిగరెట్టు

వాస్తవమగు విషయమొకటి
వచియింపగ వలెనంటి...
'పెసరట్టు- మినపట్టు'
పిండివంటలన్నిటి కంటె,
'కమ్మర్‌కట్టు- రవ్వలడ్డు' తెయ్యాని
తినుబండారాల కంటె,
కమ్మనైంది, ఘాటైనది- గరమ్, గరమ్ సిగరెట్టే!!
కవి బుఱ్ఱకు తగినంతక కాకను పుట్టించునది,
విద్యార్థికి పాఠాలను మెదడుకు పట్టించునది,
కార్మికోద్యోగుల కుత్సాహము సృష్టించునది,
యాక్టరు- డైరెక్టర్లకు 'ఐడియ' తట్టించునది,
సైంటిస్టుకు-ఆర్టిస్టుకు శక్తిని రెట్టించునది,
గాయక శ్రేష్ఠ కంఠాలకు రక్తిని కట్టించునది,
అమృతోపమానమైన అర్ధణా సిగరెట్టే!!
'పొగ తాగని వాడిలలో దున్నపోతుగా పుట్టు!'
అనే మాట అనేకుల కసహ్యమూ- ఎబ్బెట్టు
స్త్రీలకు సిగలో పువ్వులు సింగారము తెచ్చిపెట్టు!
అదే విధంగ మగవారికి నోటిలో సిగరెట్టే రసపట్టు!!

-'వజ్రపాణి', (తిరుపతి)

(ఏప్రిల్ '62 ఆం.స.వా.వ. నుంచి)

పాఠకులు కూడా ఈ శీర్షికలో పాల్గొనవచ్చు. -ఎ.



సౌందర్యారాధన

ఐదుగురు కాలేజి విద్యార్థులు నవీన రచయితలు ఒకే అమ్మాయిని ఏకగ్రీవముగా ప్రేమించారు. ఆమె కాలేజి నుంచి ఇంటికి వెడుతుండగా వెనకాల పడ్డారు పొగుడుతూ,

మొదటివాడు - మీ ముఖము చంద్రబింబం!
రెండవవాడు - మీ అందము ఒకని తీయని పాట!
మూడవవాడు - మీ పరికిణీ ఒక మరపురాని కావ్యం!
నాల్గవవాడు - మీ వోణీ ఒక సీరియల్ కథ!
ఐదవవాడు - మీ జాకెట్టు ఒక పొట్టి కథ! మీ రిబ్బను ఒక హమేషా తమాషా!

-గోపరాజు భరత్ అండ్ యజ్ఞన్న,
(నరసాపురం

ఇంగ్లీషు చదువు

టిని సన్ను పద్యాలు తెలియనే తెలియవు.
బైరన్ను కవనమ్ము బోధపడదు.
పర్సీ వరుస్తు కవి నాదు ఊహ లోకె రాదు.
బ్లేకు పోయం ఉత్త పీకులాట
కీట్సు నోట్సు చూడ ఫిట్సు వచ్చినట్లగు
షెల్లీ పీర్ తల్లు నావల్లకాదు
ఇలియట్టు కవి నన్ను ఇడియట్‌గా చేసె
హెచ్చ్‌ఫ్రక్కు అనగానే వెర్రెత్తునాకు
అనరేలేని ఈ లిట్రేచర్ స్టూడెంటు
అగచాట్లు ఇన్నివి ఎన్నతరమె
★ ఈశుకైన వలదు ఇంగ్లీషు చదువులు
వీనులార నీవు వినవె లేమ!

సుద, బెళదోణ (బళ్లారి)

కుమతీ శతకం

వాకాసుర దయచేతను
నారూడిగ సకల జనులు ఛ. ఛీ యనగా
ఘోరాళమైన కోతలు
నోరూరగ బెవులు కుట్ట నుడివెద కుమతీ.

అక్కరకు వచ్చు చుట్టము
డబ్బుకు వరమిచ్చు వేల్పు మోహరమునదా
నెక్కిన పర్వీడు గుఱ్ఱము
గ్రక్కున విడువంగ వలయు కదరా కుమతీ!.

-వి. ఆర్. నాధం (బెంగుళూరు)

(జనవరి '62 ఆం.స.వా.వ నుంచి)

సీరియల్

హాట్‌విస్ట్

జి.వి.అమరేశ్వరరావు



శివాజీ తన చేతిలోని ఇన్విటేషన్ కార్డు వంక పరిశీలనగా చూశాడు. అది కొద్ది రోజుల క్రితం షాలిమార్ థియేటర్ దగ్గిర కొట్టేసిన పర్సులో దొరికింది.

"సురభినాటకాలకి జనం విపరీతంగా వస్తారు..... మనకు అక్కడ బరువైన పర్సు దొరకవచ్చు.... వెళ్దామా?"

రజని తల ఊపింది.

వెంటనే శివాజీ అటుగా వెడుతున్న ఆటో ఆపి "సెవెన్ హిల్స్ ఆడిటోరియం" అన్నాడు.

* * * *

ఎలక్ట్రిక్ రంపంతో అరగంటసేపు పని చేశాడు ఎర్రతేలు. అక్కడి ప్రదేశం ఉక్కగా ఉండడంతో అతడి ఒళ్ళంతా చెమటతో తడిసిపోయింది.

అయినా ఏ మాత్రం విసుగుచెందకుండా దీక్షగా పనిచేయసాగాడు ఎర్రతేలు. నెమ్మదిగా 'హిస్' మనే శబ్దాన్ని సృష్టిస్తూ ఇనుపతాడును కట్ చేస్తోంది రంపం. మూడు వంతుల పైగా తాడు తెగిపోయింది. మరో పదినిమిషాల్లో తన పనిపూర్తి అయిపోతుంది. బహుశా షాండిలియర్ బరువుకు పూర్తిగా కట్‌చేసే అవసరం లేకుండానే తాడు తెగిపోవచ్చు.

ఎర్రతేలు ఆలోచిస్తూ పనిమీద దృష్టి కేంద్రీకరించాడు. రంపపు బ్లేడు కట్‌చేస్తున్న చోట వేలు పెట్టి చూశాడు. అక్కడి ప్రదేశం

(గతసంచికతరువాయి)

వేడిగా ఉండి చురుక్కుమనడంతో వేలు వెనక్కు తీశాడు. కర్చీఫ్‌తో ముఖానికి పట్టిన చెమట తుడుచుకుని రెండు క్షణాలు ఆగి తిరిగి 'ఎలక్ట్రిక్ సా' స్విచ్ నొక్కి పనిలో నిమగ్నమయాడు ఎర్రతేలు.

* * * *

ఆటో సెవెన్ హిల్స్ ఆడిటోరియం గేటు ముందు ఆగింది. అప్పటికే మాయా బజార్ నాటకం మొదలయింది.

శివాజీ ఆటో ఫేర్ చెల్లించి ఆడిటోరియంవైపు నడిచాడు. రజని అతన్ని అనుసరించింది. గేటు దగ్గరే నిలబడి ఉన్న వాలంటీర్లు శివాజీ చేతిలోని ఇన్విటేషన్ కార్డు పరిశీలించి,

"ఈ నెంబర్ ముందు వరసలో ఉంది సార్!" అని వినయంగా చెప్పారు.

శివాజీ ఆడిటోరియంలోకి నడిచాడు. తన సీటు నెంబరు స్టేజీకి చాలా దగ్గిరగా ఉంది. ఇద్దరూ పదిహేడు, పద్దెనిమిది నెంబర్ సీట్లు ఆక్యుపై చేశారు.

స్టేజిమీద ఘటోద్గజ పాత్రధారి చేతిలోకి మంత్రజలం తీసుకుని హోం..... హ్రీం.... ఫట్... . అంటూ గాలిలోకి విదిల్చాడు.

వెంటనే శూన్యంలో నుంచి మంటలు పుట్టుకువచ్చాయి.

దూరంగా నిలబడి ఉన్న అభిమన్య పాత్రధారి ఒక బాణం వేశాడు. వెంటనే వానజల్లుపడి మంటలు ఆరిపోయాయి!

ఈసారి కూడా ఘటోద్గజుడు మంత్రజలాన్ని గాలిలోకి విదిల్చాడు. మరుక్షణం రాళ్ల వానకురిసింది.

శివాజీ కనుకొనలగుండా తన ప్రక్క సీట్లో కూర్చున్న వ్యక్తి వైపు చూశాడు. ఆమె కాళీప్రసాద్ భార్య పార్వతి.

పార్వతి దీక్షగా స్టేజీవైపు చూస్తోంది.

ఆమె మెడలో మెరుస్తున్న వజ్రాల నెక్లెస్ శివాజీని ఆకర్షించింది. వెంటనే అతడు నాటకంలో లీనమయిన రజని తొడ మీద మెల్లిగా గిల్లాడు.

"ఛీ! ఇక్కడ కూడా వెధవ బుద్ధులేనా! మనల్ని నలుగురూ చూస్తున్నారు." రజని మెల్లిగా కోప్పడింది.

"నాక్కాదు.... నీకే వెధవ బుద్ధులు. అదుగో అటుచూడు."

రజని చెవి దగ్గిర మెల్లిగా రహస్యం చెప్తున్నట్టు చెప్పాడు. వెంటనే రజని పార్వతి వైపు చూసింది. మరుక్షణం ఆమె కళ్ళు మెరిసాయి.

"ఊఁ! త్వరగా కానీ వెళ్ళిపోదాం" రజని హెచ్చరించింది.

అదే సమయంలో-

సరిగ్గా వాళ్ళ ముగ్గురి తలలపైన, పైకప్పు నుంచి వేలాడుతున్న షాండిలియర్‌లో సన్నటి ప్రకంపన- షాండిలియర్‌కు కట్టిన 'ఐరన్ రోప్'ను ఎర్రతేలు మరింత ఉత్సాహంగా కట్ చేస్తున్నాడు. షాండిలియర్‌లో వచ్చిన సూక్ష్మమయిన కదలికను అతడు గుర్తించగలిగాడు.

రజని హెచ్చరిక వింటూనే శివాజీ లేచి నిలబడి మెరుపులా ముందుకు వంగి పార్వతి మెడలో మెరుస్తున్న డైమండ్ నెక్లెస్ దొరకపుచ్చుకుని ఒక్క గుంజుగుంజాడు. నెక్లెస్ అతడి చేతుల్లోకి ఊడివచ్చింది. మరుక్షణం రజని తనను వెంబడిస్తుండగా గుమ్మంవైపు పరుగుతీశాడు.

జరిగిందేంటో పార్వతికి అర్థం అవడానికి రెండు క్షణాలు సమయం పట్టింది. వెంటనే ఆమె సీటులోనుంచి లేచి,

"దొంగ... దొంగ...." అని అరుస్తూ శివాజీ, రజని పారిపోయిన దిశగా దౌడు తీసింది.

ఇంతవరకూ సాగినకథ -: 2 మారుపేర్లతో మోసాలకు అలవాటుపడి వచ్చినదాంట్లో సమానంగా పంచుకుంటూ కాలం గడుపుతుంటారు శివాజీ- రజని. మొదటి భార్యను స్వర్గానికి పంపి తనను భార్యగా స్వీకరిస్తానని బిజినెస్ మాగ్నెట్ కాళీప్రసాద్ ఉంపుడుకత్తె అయిన మోహినికి మాట యిస్తాడు. కాళీప్రసాద్‌భార్య పార్వతిని చంపేందుకు కురియన్-ఎర్రతేలు-నల్లముత్తు ఏర్పాట్లు చేస్తారు. అక్కడ పార్వతిని పరలోకానికి పంపేసమయంలో యిక్కడ కాళీప్రసాద్ మోహిని మత్తులో మునిగి తేలుతుంటాడు.

సరిగ్గా ఆ సమయంలో-

షాండిలియర్ కూలిపోయింది అతి పెద్ద శబ్దాన్ని సృష్టిస్తూ.

ముందు దొంగ దొంగ అన్న అరుపులు విని రియాక్ట్ అయిన జనం షాండిలియర్ కూలిపోగానే శివాజీ విషయం ఒదిలేసి ఎవరి దారి వాళ్ళు చూసుకున్నారు.

ఏదో పడిపోయిన శబ్దం వింటూనే అందరికన్నా ముందు గాభరా పడిన ఘటోత్కచ పాత్రధారి స్టేజీ మీది నుంచి జనం మీదికి దూకేశాడు. ముందు వరసలో కూర్చున్న జనం స్టేజీమీదకు పరుగుతీశారు. ఆడిటోరియం బయట నిలబడి ఉన్న మనుషులు ఏం జరిగిందో తెలుసుకోవడానికి లోపలివైపుకు దూసుకువచ్చారు. క్షణాల్లో అక్కడి ప్రదేశం తొక్కిసలాటలు, ఏడ్పులు, పెడబొబ్బలతో మార్మోగిపోయింది. పరిస్థితి తిరిగి మామూలుగా అయ్యేసరికి గంట సమయం పట్టింది. ఆ పాటికే శివాజీ, రజని పార్వతి మెడలోని గొలుసు చెరిసగం పంచుకుని ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

ఆ మర్నాడు "పగటి నిజం" డెయిలీ పేపర్ నాలుగోపేజీలో నిన్నటి గొడవకు సంబంధించిన ఒక వార్త శివాజీ చదివాడు.

ఆడిటోరియంలో తొక్కిసలాట...... ఇద్దరి మృతి

హైద్రాబాద్, మార్చి 25 : నిన్న సెవెన్ హిల్స్ ఆడిటోరియంలోకి ప్రవేశించిన ఒక దొంగ ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాళీప్రసాద్ భార్య శ్రీమతి పార్వతి మెడలోని గొలుసులాక్కుపోవడంతో గొడవమొదలయ్యింది. ఈ లోపు పై కప్పు నుండి వేలాడుతున్న షాండిలియర్ పడిపోవడంతో జనం భయభ్రాంతులయి ఎవరికి తోచిన దిక్కుకు వారు పరుగు తీయడంతో జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు మృతి చెందారు. వీరిద్దరిలో ఒకరు నలభై సంవత్సరాల వయస్సున్న స్త్రీ, మరొకరు పదిసంవత్సరాల వయస్సున్న పిల్లవాడు. జరిగిన సంఘటనల గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అతడి భుజాల మీదుగా న్యూస్ ఐటం చదివిన రజని అన్నది-

"అయితే మనం కాజేసిన గొలుసు కాళీ ప్రసాద్ భార్యదన్నమాట."

శివాజీ అవునన్నట్టు తల ఊపాడు.

అదే దినపత్రిక ఆరో పేజీలో ఒక ప్రకటన శివాజీని ఆకర్షించింది.

మోడల్ గర్ల్స్ కావలెను

ప్రతి సంవత్సరమూ జరుపుతున్నట్టుగానే ఈ సంవత్సరం కూడా ట్విన్ సిటీస్‌కు చెందిన డైమండ్, గోల్డ్, సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ ఫ్యాషన్ షో జరపబోతోంది. ఈ ఫ్యాషన్ షోలో మోడల్స్‌గా పాల్గొను యువతులకు మంచి పారితోషికం ఉంటుంది. ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది అడ్రస్‌కు స్వయంగా గాని, ఫొటోలతోగాని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు సంప్రదించగలరు.

-సెక్రటరీ

డి.జి.యస్. మర్చంట్స్ అసోసియేషన్,
లోఫర్ అలీలేన్,
హైద్రాబాద్-1


శివాజీ ఆ వార్తను రెండుసార్లు చదివాడు. అతడి మనస్సులో ఒక పథకం రూపు దిద్దుకోసాగింది.

"రజనీ"

"ఊ!"

"నాకో మంచి ఐడియా తట్టింది..... మొన్న బ్లూడైమండ్ హోటల్లో మన ప్లాన్ సక్సెస్ అయ్యింది కదా! అలాంటి పథకం ఇక్కడ కూడా పనికివస్తుంది."

ILLUSTRATED by CHALAM



శివాజీ తన ప్లాన్ గురించి చెప్పసాగాడు. అంతా విన్న తర్వాత రజని భయంగా గుండెమీద చేతులు వేసుకుంది. ఆ పథకం ఫలించాలంటే ముందుగా ఒక కారు దొంగిలించాలి.

"మనం హత్యలు చేయడంలేదు. మధ్య తరగతివాళ్ళను దోపిడీ చేయడంలేదు. మనం కేవలం రాబందుల్లాంటి మనుషుల్నే కొట్టడానికి చూస్తున్నాం.... నువ్వు ఇక తప్పు, ఒప్పు ఆలోచించకు. మనం అర్జంటుగా ఓ కారును సెటప్ చేయాలి. అంతకంటే ముందు నువ్వు డి.జి.యస్. మర్చంట్స్ అసోసియేషన్ సెక్రటరీని కలవాలి."

"నాది కోతి ముఖం కదా! నేనేం సెలక్ట్ అవ్వను."

రజని తన మాట తనకే అప్పచెపుతోందని శివాజీ గ్రహించాడు. రజనిని పావుగంటసేపు గడ్డం పుచ్చుకుని బ్రతిమిలాడాడు. చివరికి ఆమె లోఫర్ ఆలీలేన్ వెళ్ళడానికి ఒప్పుకుంది.

* * * * *

అదే రోజున చాలా స్ట్రిక్ట్‌గా పేరు తెచ్చుకున్న ఐ.పి.యస్. ఆఫీసర్ కౌండిన్య క్రైం డిపార్టుమెంట్ నుంచి ట్రాఫిక్ వింగ్‌కు బదిలీ అయ్యాడు. ఆయన కంట్రోల్ రూంలో తన గదికి వెడుతూనే ట్రాఫిక్ వింగ్‌లో పనిచేస్తున్న మిగిలిన అధికారుల్ని సమావేశపరిచి ఇప్పటివరకూ జనం ట్రాఫిక్ రూల్స్ సరిగ్గా పాటించడం లేదనీ ఇక నుంచి ట్రాఫిక్ రూల్స్ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలనీ, హెల్మెట్లు లేనివారికీ, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారికీ డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా ప్రయాణించే వారికీ భారీగా జరిమానాలు వడ్డించాలని నిర్ణయం తీసుకున్నాడు. ఆ మర్నాటి నుంచి నగరంలో ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా అమలు జరగసాగాయి.

* * * *

డి.జి.యస్. అసోసియేషన్ సెక్రటరీ హీరాలాల్ రజని వంక పరీక్షగా చూశాడు. సన్నగా, పొడుగ్గా, ఆకర్షణీయంగా కనపడుతున్న రజని అయనకు నచ్చింది.

"మీ పేరు?" హీరాలాల్ అడిగాడు.

"హిమబిందు"

"మీరు ఎక్కడ ఉంటున్నారు?"

"నారాయణ గూడా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటున్నాను. చిక్కడపల్లి బాలమందిర్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నాను."

"మీ అడ్రస్ చెప్పండి"

"రూమ్ నెంబర్ పదహారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్.... నారాయణగూడా"

హీరాలాల్ ఆ అడ్రస్ నోట్‌చేసుకున్న తర్వాత చెప్పాడు-

"గన్ ఫౌండ్రీలో ఉన్న మా అసోసియేషన్ హాల్‌లో వారం తర్వాత మా ప్రోగ్రాం జరుగుతుంది. అందులో మొత్తం ఇరవైమంది యువతులు పాల్గొంటారు. ప్రోగ్రాం జరిగే ముందు మీకు ట్రయినింగ్ ఇస్తాం. ట్రయినింగ్‌కి వచ్చేముందు మీరు మేము పంపించిన కాల్ లెటర్స్ పట్టుకురావాలి. ట్రయినింగ్ వివరాలు కాల్‌లెటర్‌లో ఉంటాయి.' '

"కాల్ లెటర్సా?"

"అవును. రేపు మధ్యాహ్నం వాటిని మీ అడ్రస్‌కు పోస్ట్ చేస్తాం. మీరు వచ్చేటపుడు కాల్‌లెటర్ మర్చిపోకుండా తీసుకురావాలి."

ఆ మాటతో రజని గుండెల్లో రాయి పడింది. నారాయణగూడాలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఉండడం నిజం... కాని అందులో రజని ఉండడం అబద్ధం... డి.జి.యస్. మర్చంట్స్ అసోసియేషన్ వాళ్ళు పంపించే కాల్‌లెటర్ ఎలా అందుకోవాలో రజనికి అర్థం కాలేదు.

మరో అయిదు నిమిషాల తర్వాత రజని ఇంటర్‌వ్యూ పూర్తి అయ్యింది. ఆమె బయట నిలబడి ఎదురు చూస్తున్న శివాజీని కలిసి పరిస్థితి వివరించింది.

* * * * *

తన ఎదురుగ్గా తల ఒంచుకుని నిలబడి ఉన్న కురియన్, ఎర్రతేలు, నల్లముత్తుల వంక కాశీప్రసాద్ కోపంగా చూశాడు. అతడు వాళ్ళను పావుగంటనుంచీ బండబూతులు తిడుతున్నాడు. నిజానికి జరిగిన విషయంలో వాళ్ళ తప్పేమీలేదని కాశీప్రసాద్‌కు తెలుసు. అయినా అతడు ఆగ్రహాన్ని పట్టలేకపోతున్నాడు. కాశీప్రసాద్ తిట్ల ప్రవాహం ఆగగానే అడిగాడు కురియన్-

"మీరు కనక ఒక్కసారి ఊ! అంటే మేం ఆవిడను ఇప్పటికిప్పుడే సఫాచేసి పారేస్తాం."

ఆ మాటకు రక్కున సమాధానం చెప్పాడు కాశీప్రసాద్.

"దాన్ని అయిదు లక్షల రూపాయలకు ఇన్సూర్ చేశా. ఒకసారి కనక మర్డర్ జరిగిందంటే పోలీస్ రిపోర్టులూ ఎంక్వయిరీలూ పూర్తయి డబ్బు మనచేతికి వచ్చేసరికి రెండు మూడేళ్ళ సమయం పడుతుంది. షాండిలియర్ లాంటి ప్లాన్లతో కనక మనం దాన్ని చంపగల్గితే జనం యాక్సిడెంటల్‌గా జరిగిన మరణం అనుకుంటారు. మనకూ్కడా రిస్క్ ఉండదు. మన ప్రయత్నాలు కనక ఫలించకపోతే అపుడు దాన్ని చంపిపారేసే విషయం ఆలోచిద్దాం"

కురియన్, ఎర్రతేలు, నల్లముత్తు సరే అన్నట్లు తలలు ఊపారు.

"కురియన్ ప్లాన్ సరిగ్గా పారలేదు. ఈసారి పార్వతిని చంపడానికి ఎర్రతేలు ఒక మంచి పథకం చెప్తాడు.... ఏం ఎర్రతేలూ నువ్వు ఏదన్నా ఆలోచించి ఉంచావా?"

ఆ మాటతో ఎర్రతేలు ఒక్క అడుగు ముందుకు వేసి తన ఆలోచన కురియన్‌కు చెప్పసాగాడు...

* * * * * *

ఉదయం పదిగంటల సమయం.

నారాయణగూడా బస్‌స్టాప్‌లో సిటీబస్ దిగిన శివాజీ, రజని రెడ్డి ఉమన్స్ కాలేజి సందులో ఉన్న పోస్టాఫీసు వైపు నడిచారు. ఆ పోస్టాఫీసు నుండే ఉత్తరాలు నారాయణగూడా ఏరియా అంతటికీ బట్వాడా అవుతాయి.

రజని పోస్టాఫీసు బయట నిలబడి ఉన్న ఒక పోస్ట్‌మేన్‌ను అడిగింది.

"నారాయణగూడా వర్కింగ్ ఉమెన్స్

మీ జి. కె. ఎంత? జవాబులు

(1) నీలం సంజీవరెడ్డి (2) మహదేవ్‌దేశాయి (3) కొలంబియా దేశంలోని 'మెడిలీన్' పట్టణం (4) సుకుమార్‌సేన్ (5) ప్రముఖ భారతీయ రైల్వే (16 లక్షల మంది) (6) అయిదుగురు (7) ప్రముఖ 'సితార' కళాకారుడు ఉస్తాద్ విలాయత్‌ఖాన్ (8) 14 సార్లు (9) పి. కె. చంద్ర (10) ఇంటర్నేషనల్ క్రాప్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమి ఆరిడ్ ట్రాపిక్స్.

చిత్రసీమలో ప్రాణ్‌కు 50 వసంతాలు!



చిత్ర పరిశ్రమలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత డెబ్బైఏళ్ల ప్రాణ్‌కు దక్కుతుందంటే అతిశయోక్తి కాదు. ఇటీవల ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమానికి అనేక మంది హాజరై అభినందించారు. అందరితోపాటు నిమ్మి, సంగీత బిజ్‌లానీ కూడా ఆయనకు శుభాకాంక్షలందజేశారట. మరో నటుడు దిలీప్‌కుమార్ ఈ కార్యక్రమానికి హాజరై ప్రాణ్‌ను ప్రముఖ వ్యక్తిగా కొనియాడారు. రాజీవ్ ప్రభుత్వాన్ని విమర్శించినట్లే జనతాదళ్‌ను కూడా ఈ సందర్భంలో ప్రాణ్ విమర్శించాడు. ఉగ్రవాదులకు లొంగిపోయిన హోంమంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నాడట. పక్షపాతం లేకుండా ప్రాణ్ చేసే విమర్శ మెచ్చుకోలుగా వుందంటున్నారు అనేక మంది.

హాస్టల్‌కి ఉత్తరాలు ఇచ్చేది మీరేనా?"

అతడు తల అడ్డంగా ఊపి చెప్పాడు.

"మొదటి అంతస్తులో తొమ్మిదో నెంబరు టేబుల్ ముందు కుటుంబరావు అనే అతను కూర్చుని ఉంటాడు... మీ హాస్టల్‌కి ఉత్తరాలు తెచ్చేది అతడే, అలా కుడివైపుకు వెడితే మెట్లు కనపడతై."

రజని తలూపి కుడివైపుకు నడిచింది. అక్కడ మెట్లున్నాయి. వాటిమీదుగా పైకి వెళ్ళింది. తొమ్మిదో నెంబర్ టేబుల్ ముందు కూర్చున్న వ్యక్తిని అడిగింది-

"నాకేమన్నా ఉత్తరాలు వచ్చాయా?"

పోస్ట్‌మాన్ కుటుంబరావు ఆమెను గుర్తుపట్టనట్టు చూశాడు.

"రూమ్‌నెంబర్ పదహారు వర్కింగ్ ఉమన్స్ హాస్టల్."

"రూమ్‌నెంబర్ పదహారు.... అంటే మీ పేరు భారతి కదూ."

"కాదు. నా పేరు హిమబిందు... వారంక్రితమే భారతికి రూమ్ మేట్‌గా చేరాను."

కుటుంబరావు తన ముందు డోర్‌నెంబర్ల ప్రకారం వరసక్రమంలో పేర్చి ఉన్న ఉత్తరాల్లోంచి ఒక పొడవాటి ఎన్వొలప్ తీసి రజనికి అందించాడు. అది డి.జి.యస్. మర్చంట్స్ అసోసియేషన్ నుంచి వచ్చిన కాల్ లెటర్. థాంక్యూ అంటూ అదందుకుంది.

రజని పోస్టాఫీసు బయట నిలబడి ఉన్న శివాజీని కలిసి కాల్ లెటర్ అందించింది. శివాజీ దాన్ని చించి లోపల్నుంచి ఒక కాగితం బయటకు లాగాడు. ఆ కాగితంతో పాటు రెండు గేట్‌పాస్‌లు కూడా పిన్ చేసి ఉన్నాయి. వాటిని చూడగానే శివాజీ చెప్పాడు.

"ఈ ఫ్యాషన్ షోను అందరూ చూడడానికి రాకూడదు. కేవలం కొందరికి మాత్రమే ప్రవేశం పరిమితం. ఈ పాస్‌లు ఉన్నవారే ఫ్యాషన్ షో చూడడానికి అవకాశం ఉంటుంది." శివాజీ పిన్‌చేసి ఉన్న గేట్ పాస్‌లను విడదీసి జేబులో పెట్టుకుని కాల్ లెటర్ చదవసాగాడు. పూర్తిగా చదివిన తర్వాత చెప్పాడు.

"నీకు గేట్‌పాస్‌లతో అవసరంలేదు. ప్రోగ్రాం మొదలయ్యే రోజు ఉదయం నుంచీ నువ్వు అసోసియేషన్ హాల్లోనే ఉండాలి. నీతోనూ, నీలాగా మోడలింగ్ చేయడానికి వచ్చిన అమ్మాయిలతోనూ రకరకాల ఆభరణాలు ధరింపజేసి రిహార్సల్స్ చేయిస్తారు. మీరు అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుంది."

"నా కేంటో భయంగా ఉంది"

"భయం ఎందుకు? మనం పెళ్ళికి ముందే శోభనం చేసుకోవట్లేదుగా"

ఆ మాటతో రజనిలో భయం ఆవిరిలా మాయమై దాని స్థానంలో కోపం ప్రవేశించింది. శివాజీకి కూడా కావల్సింది అదే- ఆమె భయానికి లోనుకాకపోవటం.

ఇక ఇప్పుడు రజనిలో కోపాన్ని పారద్రోలాలి.... శివాజీ దగ్గిర అందుకు కూడా ఒక ఉపాయం ఉంది.

అతడు చటుక్కున ఆమె ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని గాఢంగా చుంబించాడు.

రజని చేతులు అనుకోకుండానే శివాజీ వీపు వెనగ్గా ప్రయాణించి అతడిని తనవైపు హత్తుకున్నాయి.

* * * *

పార్వతిని పరీక్షించిన లేడీ డాక్టర్ చిరునవ్వుతో చెప్పింది.

"మీరు కొద్ది నెలల్లో తల్లి కాబోతున్నారు.."

ఆ శుభ వార్త కోసం పార్వతి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తోంది.

ఆమె డాక్టర్ దగ్గిర్నుంచి తిరిగి వచ్చేటప్పుడు వేణుగోపాలస్వామి ఆలయం దగ్గిర ఆగింది. చిన్నప్పట్నించి పార్వతి వేణుగోపాలస్వామిని పూజిస్తోంది. గర్భగుడిలో ఉన్న వేణుగోపాలుడు తనవైపు నవ్వుతూ చూసినట్టు పార్వతికి అనిపించింది.

"ఇన్నాళ్ళకు కరుణ కలిగిందా కన్నయ్యా! నేను మొక్కుకున్న మొక్కు నా సీమంతం రోజున చెల్లిస్తాను" అని మనస్సులో ప్రార్థించుకుంది.

పెళ్ళి అయి సంవత్సరాలు గడుస్తున్నా తను తల్లి అయ్యే యోగం కలగకపోవడంతో పార్వతి తనకు నెల తప్పితే ఒక వజ్రాలహారం చేయిస్తానని మొక్కుకుంది. ఆ మొక్కు తీర్చే రోజు ఇన్ని సంవత్సరాలకు వస్తుందని ఆమె ఊహించలేదు.

పార్వతి ఇంటికి రాగానే తను నెల తప్పిన విషయాన్ని కాశీప్రసాద్‌తో సిగ్గుపడుతూ చెప్పింది. ఆ తర్వాత వేణుగోపాలస్వామికి తను మొక్కుకున్న వజ్రాలహారం గురించి కూడా వివరించింది.

పార్వతికి నెలతప్పిన విషయం చెప్పగానే కాశీప్రసాద్ ఆమె ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని నుదుటిమీద ముద్దుపెట్టుకున్నాడు. తానేదో అద్భుత విషయం విన్నట్టు ముఖంలోని హావభావాలు మార్చాడు. పార్వతిని తన హృదయానికి హత్తుకుంటూ చెప్పాడు.

"ఇన్నాళ్ళకు మన కోర్కె తీరింది. ఈ ఇంట్లో చిన్నికృష్ణుని మువ్వల సవ్వడి వినపడబోతోంది..... మనం ముందు వేణుగోపాలుని మొక్కు తీర్చాలి... " కాశీప్రసాద్ ఎంతో ప్రేమ నటిస్తూ చెప్పాడు.

"అయితే నేను ఈ రోజే వజ్రాలహారం కొందాం అనుకుంటున్నాను. ఈ రోజు సాయంత్రం ఆరింటికి డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్‌లో కొత [illegible]

షో జరుగబోతోందిట.... మనం వెడదామా? అక్కడ మంచి డిజైన్ ఉన్న హారం సెలక్ట్ చేసుకుందాం"

ఆ మాటకు కాశీప్రసాద్ చేతి గడియారం వంక చూసుకుని చెప్పాడు.

"ఈ రోజు ఈవినింగ్ ఆరుగంటలకు అన్నావ్‌కదా!.... నాకు అర్జంటు పని ఉంది... నువ్వు కారు తీసుకువెళ్ళు."

"మీరెప్పుడూ ఇంతే... నాతో ఒక్కసారి కూడా బయటికి రారు."

"ఈసారి మనం ఓ వారంరోజులపాటు ఊరంతా తిరుగుదాం.... ఈ ఒక్కసారికీ నన్ను ఒదిలెయ్.... ప్లీజ్...."

కాశీప్రసాద్ ఆమెను మరొకసారి ముద్దు పెట్టుకున్నాడు.

* * * *

కాంతారావుకు నలభై సంవత్సరాల వయస్సుంటుంది. అతడు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి పై సంపాదన బాగానే ఉంది. లంచాలమీద అనేక లక్షలు సంపాదించాడు.

ఎన్నో రోజులుగా అతడికి కారు కొనుక్కోవాలనే కోర్కె ఆ రోజు తీరింది.

'జీవన్‌సింగ్ మోటార్ కన్‌సల్‌టెంట్స్' ప్రొప్రయిటర్ జీవన్ సింగ్ కాంతారావుకు మంచిఫ్రెండు. ఓ మంచి రోజు చూసుకుని కాంతారావు జీవన్‌సింగ్‌ని కలిశాడు. స్నేహితుడు అవడంతో కేవలం అయిదువేల రూపాయల మార్జిన్‌తో ఫియట్ కారు కాంతారావుకు జీవన్‌సింగ్ అమ్మేశాడు. కాంతారావు స్వయంగా ఫియట్ డ్రయివ్ చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

జీవన్‌సింగ్ షోరూమ్‌కు ఎదురుగ్గా దాదాపు అరడజను మారుతీకార్లు, నాలుగు ఫియట్ కార్లు, అయిదు అంబాసిడర్లు, మూడు టయోటాలు పార్క్‌చేసి ఉన్నాయి.... ఆకార్లవంక శివాజీ చూస్తూ నిలబడ్డాడు.

ఆ రోజు ఉదయం పదిగంటలకే రజని డి.జి.యస్. మర్చంట్స్ అసోసియేషన్ వాళ్ళ ఫంక్షన్ హాల్‌కు వెళ్ళిపోయింది. ఆ రోజు సాయంత్రమే ఫ్యాషన్‌షోజరిగేది. సాయంత్రంలోపు శివాజీ ఒక కారు సంపాదించాలి. అందుకోసం అతడు నిన్నట్నించీ తీవ్రంగా కృషిచేస్తున్నాడు. అయినా ఫలితం దక్కలేదు. నగరంలోని కార్లు, స్కూటర్ల దొంగలు ఎక్కువయిపోయారు.... దాంతో వాహనాల యజమానులు చాలా జాగ్రత్తగా ఉంటున్నారు.

కాలం గడుస్తున్న కొద్దీ శివాజీకి అసహనం పెరిగిపోసాగింది.

కాంతారావ్ వెళ్ళిపోయిన పావుగంటకు ఒక కస్టమర్ తన భార్యతో సహా వచ్చి సర్దార్జీని కలిశాడు. ఆ కస్టమర్ మారుతి కోసం అడ్వాన్స్ పే చేశాడు.

హిట్ లిస్ట్

సర్దార్జీ అతడికి మారుతికారు చూపించే ఉద్దేశ్యంతో షాపు ముందు భాగంలో ఉన్న కార్లవరసవైపు నడిచాడు. కస్టమర్, అతడి భార్య సర్దార్జీని అనుసరించారు.

"మీరు అడిగిన తెల్లరంగు మారుతికారు కోసం చాలా ట్రైచేయవలసి వచ్చింది. ఒక్కసారి మా కష్టమర్లకు మాటిస్తే మేం ఆ మాట నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తాం."

సర్దార్జీ మాటలు శివాజీకి వినపడుతున్నాయి.

కస్టమర్ తల ఆడించాడు. అతడి భార్య మారుతిని ముట్టుకుని పరీక్షిస్తోంది. సరిగ్గా ఆ సమయంలో సర్దార్జీ షాపులో పనిచేసే ఒక యువకుడు బయటికి వచ్చి తన చేతిలోని పర్సు సర్దార్జీ చేతిలో పెట్టి చెప్పాడు-

"సర్! ఈ పర్సు మీ టేబుల్ ప్రక్కగా కిందపడి ఉంది."

సర్దార్జీ ఆ పర్సు తెరిచి లోపల నిండుగా ఉన్న నోట్లను బయటకులాగి లెక్కపెట్టాడు. మొత్తం అయిదువేల ఎనిమిది వందల యాభై రూపాయలు ఉన్నాయి. వాటిని తిరిగి భద్రంగా పర్సులో పెట్టి ఆ పర్సు తెచ్చిన యువకుడితో అన్నాడు.

"చూడు జగన్...! ఇది నా ఫ్రెండ్ కాంతారావ్ పర్సు. దీన్ని నువ్ వెంటనే వెళ్ళి కాంతారావ్‌కు ఇవ్వాలి... నీకు కాంతారావ్ తెల్సా?"

"తెల్సుసార్.... అంటే ఇవ్వాళే నేను ఆయన్ను చూడడం- మనం ఆయనకు ఫియట్ కారు అమ్మేశాం కదా సార్!"

"అవును.... నేను అతడి అడ్రస్ చెప్తాను.... వెంటనే వెళ్ళి ఈ పర్సు అతడికి ఇచ్చేసెయ్."

జగన్ సరే అన్నట్లు తల ఆడించాడు.

"అడిక్‌మెట్ పోలీస్ స్టేషన్ ప్రక్కనే ఉన్న తెల్లరంగు ఇల్లే కాంతారావ్‌ది. నువ్ వెంటనే ఆటోలో వెళ్ళు."

సర్దార్జీ ఒక పదినోటు జగన్‌కి అందించాడు.

జగన్ పదినోటు జేబులో పెట్టుకుని ప్యాంటు జేబులో ఉన్న కాంతారావ్ పర్సు తడుముకుంటూ రోడ్డు మీదికి నడిచాడు.

అతడు కొద్దిదూరం వెళ్ళగానే శివాజీ కదిలాడు.

తనకూ, జగన్‌కూ కొద్ది గజాల దూరం ఉండేట్లు చూసుకుంటూ ఫాలో అవ్వసాగాడు. జగన్ ఆటోకోసం ప్రయత్నించాడు. కాని ఆటో వాళ్ళు అడిక్‌మెట్ రానని చెప్పారు... అదే సమయానికి అడిక్‌మెట్ వైపు వెళ్ళే సిటీబస్ అటువైపు వచ్చింది. జగన్‌ను అనుసరిస్తూ శివాజీ కూడా రన్నింగ్‌లో బస్ ఎక్కేసాడు.

అయిదు నిమిషాల్లో అతడి పని పూర్తి అయింది. జగన్ జేబులోని పర్సు శివాజీ చేతిలోకి వచ్చింది. మలుపు తిరిగే చోట బస్‌స్లో అయినప్పుడు శివాజీ దూకేశాడు.

పదినిమిషాల తర్వాత పర్సుపోయిన విషయం జగన్ గ్రహించాడు. వెంటనే కంగారుగా అరుస్తూ బస్ ఆపించాడు.

ఎవరో ప్రయాణీకుడు ఇచ్చిన సలహా ప్రకారం జగన్ రిపోర్ట్ ఇవ్వడానికి దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌వైపు నడిచాడు.

* * * *

రజని కాక మరొక ఇరవై మంది అందమయిన అమ్మాయిలు ఫ్యాషన్ షోలో పాల్గొనేందుకు వచ్చారు. వాళ్ళకు ఖరీదయిన నగలతో అందంగా అలంకరణ చేసి ఆ రోజు సాయంత్రం జరిగే ఫ్యాషన్ షోలో ఎలా నడుచుకోవాలో కొద్ది గంటలసేపు ట్రయినింగ్ ఇచ్చారు. మధ్యాహ్నం లంచ్ బ్రేక్ సమయంలో అందరికీ ఫైవ్‌స్టార్ హోటల్ భోజనం సప్లయ్ చేశారు.

రజనిలో మాత్రం క్షణాలు గడుస్తున్న కొద్దీ టెన్షన్ పెరిగిపోసాగింది.

* * * *

కాశీప్రసాద్, కురియన్, ఎర్రతేలు, నల్లముత్తు ఒకచోట సమావేశం అయారు.

"మరో కొద్ది గంటల్లో ముహూర్తం దగ్గిరపడుతుంది.... ఈసారి ఎర్రతేలు పథకం ఎంతవరకూ పనిచేస్తుందో చూడాలి" అన్నాడు కాశీప్రసాద్.

సమాధానంగా "గన్ ఫౌండ్రి ఏరియాలో ట్రాఫిక్ సాయంత్రం సమయంలో విపరీతంగా ఉంటుంది బాస్" అన్నాడు ఎర్రతేలు.

కాశీప్రసాద్ క్రింది పెదవి కొరుక్కుంటూ తల పంకించాడు.

(ఇంకా వుంది)



"ఎంతౌతుందేమిటి?" అడిగాడు కందర్పరావు-ఉదయాన్నే నన్ను కలసి.

పలకరింపులు, నమస్కారాలు లేకుండానే తనకి కావలసిన సమాచారం కోసమే వచ్చినట్లుగా ప్రవర్తిస్తాడు కందర్పరావు.

అంతకు రెండు రోజుల క్రితమే-ఒక విషయం గురించి నాతో ప్రస్తావించాడు. దానికయ్యే ఖర్చువెచ్చాలు ఎంతౌతాయన్నది అంచనా వేసే పని నామీద మోపాడు.

కందర్పరావు హఠాత్తుగా-నామీదఎప్పుడు పడ్తాడోనన్న భయం నాకుంది. కనుకే నేను గత రాత్రే చిత్తు కాగితంపైన అంతా వివరంగా వ్రాసి వుంచా.

నేను అందించిన పుస్తకంలోకి తల దించి-మల్లగుల్లాలు పడ్డవాడిలా- "బాప్‌రే!" అన్నాడు నోరు బార్లా తెరిచేసి. "ఏం? అంతపదనా నీ వుద్దేశం?" అయితే మరెందుకు నాచేత ఎస్టిమేషన్ వేయించావు! చేసిన పనిని సమర్థించని వారంటే నాకు మంట.

ఆ మంటని మాటల్లో రంగరించాను.

"ఎస్టిమేషన్ వెయ్యమన్నాను సరే,... కాని యింత ఘోరంగానా? శాలువా మూడొందలన్నావు...."

"మంచిదయితే ఎందుకవదూ"

"దండలు అరవై రూపాయలు వేసావు."

"మరి అధ్యక్షుడు, వక్త చీఫ్ గెస్ట్‌కి, మరోటి సన్మానితుడికి.... ఒక్కో దండ పదిహేను వేసాను."

"బిస్కెట్స్ ఇరవై రూపాయలు?"

"ఔను! చూసి చూసి తౌడు బిస్కెట్సు పెట్టలేరు కదా! అందుకని"

"ఇంక కిస్మత్‌లు వగైరాలన్నీ....ముప్ఫయివేసావు..."

"మరీ చౌకరకం జింజిర్ సోడాలయితే బాగోదని"

కందర్పరావు సాధించటం నాకు సుతరామూ నచ్చలేదు. తనకు చేతకానిది ఒకరికి చేతనయినా ఓపట్టాన అంగీకరించని మనస్తత్వం అతనిది.

అందుకే వేగలేక కుక్కిన పేనులా వుండిపోయాను-

"మాట్లాడవేం!? " అన్నాడు కందర్పరావు కదులుస్తూ!

"మాట్లాడితే కరిచేలా వున్నావు" నా కోపం ప్రదర్శించాను.

"బాబ్బాబూ! నే చెప్పిన ప్రకారం జాబితా తయారు చేయి. అసలే టైం దగ్గరపడుతూంది." కాళ్లు పట్టుకునే దాకా వచ్చాడు.

"సర్లే" కాదనలేకపోయాను.

"శాలువా! తక్కువ ధరలో చూడు."

"వందకు తక్కువయితే బాగోదు. ఆలోచించు. వ్రాసేదా?" అడిగాను.

బుర్రూపాక వ్రాశాను.

"దండలు గులాబీవేం అక్కర్లేదు. నాలుగు కనకాంబరాలు వేసి, మధ్యన ధవనం కట్టలు కూరి కట్టమంటే సరిపోతుంది. అలా అయితే ఎంతవుతుంది!"

"మెడలో దండ వేసి నట్టుండదు, పచ్చగడ్డివేలాడ దీసినట్టుంటుంది. పోనీ నీ యిష్టం. దండ అయిదు చొప్పున వేస్తా!"

"ఇంక బిస్కెట్స్ రూపాయి ప్యాకెట్స్ విప్పి ప్లేట్లలో సర్దితే సరిపోతుంది. కిస్మత్‌ల కంటే 'రస్న' అయితే కొంచెం ఖర్చు తగ్గుతుంది. వ్రాశావా...."

"ఆ ఆ చిత్తం తమరు చెప్పిందల్లా వ్రాస్తున్నా! మరి ఫొటో! కలర్‌ది తీయిస్తారా!"

"ఒద్దొద్దు! బోలెడు కాస్ట్... తెలుపు-నలుపు చాలు, టోటల్ ఎంతయింది" అడిగి నావంక ఆదుర్దాగా దృష్టి నిలిపాడు.

చెప్పాను.

మళ్లా-"బాప్‌రే" అన్నాడు కందర్పరావు.

అర్థం కాకపోవటమే కాక- చిరాకు తన్నుకొచ్చింది.

"అయినా ఆ వెధవడికో సన్మానం చేయటానికి ఎంతౌతుందోనని సంఘం వాళ్లు కనుక్కోమంటే నీకేం పోయింది." పుస్తకం అతని మీదకి గిరాటేసాను.

"నీకేం ఎంతైనా వేస్తావు... కానీ సన్మానం ఖర్చు నేను భరించవద్దూ!" అగ్గగ్గలాడాడు.

"నువ్వెందుకూ భరించడం?"అంతకు మించి స్వరం పెంచి అడిగాను.

"అబ్బ! ఆ సన్మానం నాకే మహానుభావా!" అనేసి వీధిలోకి వుడాయించాడు కందర్పరావు!

○

సీరియల్

ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ



(గత సంచిక తరువాయి)

ఇంతవరకూ సాగినకథ — 34 పాండవులు జూదంలో ఓడిపోయి అరణ్య, అజ్ఞాతవాసాలనుభవించిన అనంతరం అర్ధరాజ్యం కొరకు కృష్ణుడిని ధృతరాష్ట్రుడి వద్దకు పంపగా సంధియత్నం విఫలమై యుద్ధం అనివార్యమవుతుంది. కౌరవ, పాండవుల మధ్య జరిగిన భీకరయుద్ధంలో కౌరవుల వైపు అందరూ మరణిస్తారు. పాండవులవిజయానంతరం హస్తినలో ధర్మరాజుకు పట్టాభిషేకం జరుగుతుంది. పట్టాభిషేకానంతరం కృష్ణుడి సలహాపై ధర్మరాజు అశ్వమేధయాగం చేపడతాడు.

ఉత్తరను చూస్తూనే కుంతి కుప్పలా కూలిపోయింది. విరాట పుత్రి మంచం మీద అచేతనంగా పడి వుంది. పిల్లవాడు పుడుతూనేపోయినట్టున్నాడు. వాడి శరీరమంతా నీలంగా మారుతోంది.

కుంతి రెండు చేతుల్తోనూ ముఖం కప్పుకుని భోరున ఏడుస్తూ అక్కడ నుంచి పరుగెత్తింది. సుభద్రా, ద్రౌపదీ కూడా ఆవిడ వెనకే వెళ్ళారు. మధ్యలోనే వాళ్ళకు కృష్ణుడు ఎదురుపడ్డాడు. సుభద్ర అన్నను చూస్తూనే పెద్దగా ఏడ్చింది. కృష్ణుడు కంగారు పడుతూ 'ఏమ్మా ఏమైంది' అని అడిగాడు.

ఏడుస్తూనే మధ్య మధ్య కన్నీళ్ళు తుడుచుకుంటూ 'కొడుకును పోగొట్టుకుని కడుపు కోతెలాగో అనుభవిస్తున్నాను నేను. ఇప్పుడు వాడి కొడుకు కూడా అశ్వత్థామ అస్త్రం వల్ల చచ్చిపోయి పుట్టాడు. ఇంతకంటే దురదృష్టమేముంది?' అంది.

నమ్మలేనట్టు చూశాడు కృష్ణుడు.

కుంతి అతని చేతులు పట్టుకుని 'అన్నిటి కన్నా ఇది పెద్ద ఓటమి నాకు. ఆవేశంతో ఒక మూర్ఖుడు చేసిన పాపానికి నాకు వంశాంకురమే లేకుండా పోయింది. దుర్యోధనుడి వల్ల కన్నా అశ్వత్థామ వల్లే నేనూ, నా బిడ్డలూ ఎక్కువగా నష్టపోయాం' అంది.

కృష్ణుడు చలించిపోయాడు.

ద్రౌపది గొంతు నిండా వేదనతో 'పాండవులకు ఏ అపకారం జరగకుండా అనుక్షణం కాపాడే నీ సన్నిధిలోనే అశ్వత్థామ మా వంశాన్ని నాశనం చేస్తానని శపథం చేశాడు. చేసిన శపథం తీర్చుకున్నాడు. ఇందులో అనుకోడానికేం లేదింక. అయితే సకల భువనాలు ఒకేసారి మృతి చెందినా తలుచుకుంటే నువ్వు ప్రాణదానం చెయ్యగలవు. మా మీద నీకే మాత్రం జాలి వున్నా ఉత్తర గర్భాన్ని రక్షించు' అంటూ కృష్ణుడి పాదాలు చుట్టేసుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

కృష్ణుడికి కూడా కళ్ళు నీళ్ళొచ్చాయి.

సుభద్రా, ద్రౌపదిల్ని చూసి 'పదండి' అన్నాడు. కుంతిని పొదివి పట్టుకుని తనే నడిపించాడు. వాళ్ళు నలుగురూ ఉత్తర వున్న గదిలోకి వెళ్ళేసరికి పరిచారికలు నీళ్ళు నిండిన కళ్ళతో నిలబడి వున్నారు. రాజ వైద్యులు మూలికలూ ఆకులతో కషాయాలు తయారు చేసి పాలల్లో వాటిని కలిపి ఉత్తర చేత తాగించే ప్రయత్నం చేస్తున్నారు. ద్రౌపది ఉత్తర దగ్గరకు వెళ్ళి కూర్చుని ముఖం మీద చెమటను తుడిచింది. భుజంపట్టుకుని లేపబోతే లేచినట్టే లేచి మళ్ళీ మంచంమీదకు వొరిగి పోయింది. ద్రౌపదికి ఏం చేయాలో తోచలేదు. కోడలి తలను ఒళ్ళోకి తీసుకుని 'ఉత్తరా, ఉత్తరా' అని పిలిచింది. ఉత్తర కళ్ళు తెరిచింది. ఎదురుగా వున్న కృష్ణుణ్ణి చూసి మౌనంగా రెండు చేతులూ జోడించింది. కృష్ణుడు దగ్గరకు వచ్చి తల నిమురుతూ 'ఏమ్మా! ఒంట్లో ఎలా వుంది' అని అడిగాడు. ఉత్తర నిశ్శబ్దంగా రోదిస్తూ కృష్ణుడి పాదాల మీద వాలింది.

విడిపోయి చెదిరిపోయిన ఆమె జుట్టు ఆయన పాదాలను కప్పేసింది.

'......నేనేమైపోయినా ఫరవాలేదు. నా బిడ్డను మాత్రం బ్రతికించండి. నా తోడూ నీడా అయిన అభిమన్యుణ్ణి పోగొట్టుకుని నేనసలే అనాథనయ్యాను. ఇప్పుడు నా పిల్లవాడు కూడా లేకపోతే నేను బ్రతకలేను. నా ప్రియ వల్లభుడు యుద్ధానికి వెడుతూ యుద్ధంలో ఏం జరిగినా ఏ అకృత్యం చెయ్యొద్దనీ, పుట్టబోయే బిడ్డ కోసమైనా బ్రతకాలనీ నన్ను శాసించి వెళ్ళారు. ఆయనతో పాటే అగ్నిలోకి దూకుదామంటే ఆడిన మాట తప్పినదాన్నవుతానని గుండె రాయి చేసుకున్నాను ఈ కొడుకు ఎలాగూ బ్రతకడని తెలిస్తే ఆనాడే ఆయనతో పాటు నేనూ పోయి

వుండేదాన్ని' అంది ఏడుస్తూ.

కృష్ణుడి కంట నీరు తిరిగింది.

'తల్లీ! చీకటి అరణ్యం లాంటి ఈ బ్రతుకులో ముందుకు సాగేందుకు ధైర్యం కావాలి. ఐదుగురు బిడ్డల్ని పోగొట్టుకుని కూడా ద్రౌపది మీ అందరి కోసం బ్రతుకుతోంది. తనను చూసైనా నువ్వు నేర్చుకోవాలి. నేనెప్పుడూ ద్రౌపదినీ, ద్రౌపదిలో సడలిపోని ఆత్మ స్థైర్యాన్నీ చూసి ఆశ్చర్యపడుతూ వుంటాను. ఒక్కరి విషయంలో మాత్రమే సాధ్యమయే ప్రేమను అయిదుగురికి పంచింది. శూరుల్లాంటి అయిదుగురు బిడ్డల్ని కన్నది. అయినా ఒక్కళ్ళూ దక్కలేదు తనకు. నీ బిడ్డని చంపిన వాడే తన బిడ్డల్నీ తన్నుకు పోయాడు. గరళకంఠుడిలా అంత విషాన్నీ దిగమింగింది. నేను మీ అత్తగార్ని చూస్తూ ఎప్పుడూ మనసులో అనుకుంటూ వుంటాను, 'ఎవరీమె? ఎక్కడిది? ఎక్కడ ప్రారంభమై ఎక్కడికి చేరుకుంది-'ఎంత మెలకువతో ప్రత్యర్థుల్ని పడగొట్టింది అని.

'నా దృష్టిలో ఆవిడ ధీర వనిత..... అన్నాడు.

ఆ మాటలకు ద్రౌపది ఇబ్బందిగా కదిలి 'జగద్గురూ! నువ్వెన్నైనా చెప్పు నా ధైర్యం, నా శక్తి, నా సహనం, నా విజయం అన్నీ నీ వల్లే. నీ దయే లేకపోతే మేం ఏం అయ్యేవాళ్ళమో. లోకరక్షకుడవైన నువ్వే ఇప్పుడు ఉత్తర కొడుకును కూడా బ్రతికించాలి' అంది వినయంగా.

జగదానంద కారకుడైన శ్రీ కృష్ణుడు చిరునవ్వు నవ్వుతూనే చతుర్భుజుడై శంఖ చక్ర శార్ఙ్గ గదాధారియై కర్మధర్మ చక్రవర్తిలా ఎదుట దర్శనమిచ్చాడు. అందరూ సంభ్రమంగా చూశారు. దేవదేవుడు పసివాణ్ణి చేతుల్లోకి తీసుకుని 'పాండవ వంశాంకురానికి ప్రాణం పోస్తున్నాను. నేను ధర్మక్షేత్రాధిపతినే అయితే, సత్యం ధర్మం నిర్మల బ్రహ్మచర్యం నా యందు వున్నట్లయితే ఈ చిట్టి తండ్రి చిరంజీవి కావాలి. కురుక్షేత్ర మహాసంగ్రామంలో నేలకూలిన తండ్రి ఆయుస్సు కూడా పోసుకుని ఉత్తర కొడుకు చల్లగా బ్రతకాలి' అన్నాడు.

అంతే పిల్లవాడి వంటి నీలం విరిగింది.



అవయవాల్లోకి చైతన్యం వచ్చింది. పుచ్చ పువ్వుల్లాంటి కళ్ళు విప్పి చూశాడు. బుగ్గలు సొట్టలు పడేలా నవ్వుతూ పరిసరాలను కాంతి మయం చేశాడు.

ఉత్తర ముఖం సంతోషంతో వెలిగి పోయింది. గబ గబా కొడుకును చేతు ల్లోకి తీసుకుని కృష్ణుడి పాదాలపైన వేసి తన శిరస్సును కూడా ఆయన పాదా లకు సోకించింది. కృష్ణుడు ఆమెను ఆద రంగా లేవనెత్తి పిల్లవాణ్ణి ముద్దాడాడు. అది చూసి అక్కడున్న అందరూ హర్షధ్వా నాలూ, జయధ్వానాలూ చేశారు. తన కులం పరిక్షీణమైన సమయంలో పుట్టాడు కనుక వీడి పేరు 'పరిక్షితుడు' అన్నాడు కృష్ణుడు.

'తథాస్తు' అన్నారంతా.

పూలవాన కురిసింది కృష్ణుడి మీద.

**** **** ***

అశ్వమేధయాగానికి యేర్పాట్లన్నీ పూర్త య్యాయి. దేశ దేశాల నుంచి రాజులు వచ్చారు. రాజుల వెంట వారి పరి వారం వచ్చింది. పరివారాన్ని మోసు కుని రథాలూ, గుర్రాలూ, ఏనుగులూ వచ్చాయి. వాటన్నిటినీ ఊరి పొలిమే రల్లో నిలిపారు. ఋత్విజుల మంత్రాలతో యాగశాలకే విచిత్రమైన కళ వచ్చింది. యాగస్థలానికి చుట్టూరా చలివేంద్రాలూ, భోజనశాలలూ నిర్మించారు. యజ్ఞం జరు గుతుండగా ఎవరూ ఆకలి దప్పులతో బాధ పడకూడదని వ్యాసమహర్షి హెచ్చరించాడు. అందువల్ల ఆకలన్న వాళ్ళకి పద్దనే వరకూ ఆహారం, పానియాలూ ఇమ్మని ధర్మరాజు ఆజ్ఞ చేశాడు. యజ్ఞం ప్రారంభం కావ డానికి ముందర యుధిష్ఠిరుడే స్వయంగా వెళ్ళి అతిథుల కోసం చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించాడు.

అతన్ని చూసి సంతోషిస్తూ వ్యాస మహర్షి 'నాయనా! శుభముహూర్తం సమీ పించిందని యాజ్ఞికులు చెబుతున్నారు. నువ్వింక యజ్ఞం ప్రారంభించాలి. మూడు రెట్లు దక్షిణలు పెట్టి మూడు యాగాల ఫలం అందుకో' అన్నాడు నవ్వుతూ.

యజ్ఞం ప్రారంభమైంది. యాగ బ్రహ్మలు మంత్రాలు వల్లిస్తూ ప్రవర్గ్యం చేశారు. వేదాల్లో చెప్పినట్టు సవనాలు చేశారు. దర్భలూ, సమిత్తులతో యజ్ఞ గుండం మండుతోంది. ఎర్రటి జ్వాలలతో పాటు నల్లటి పొగలేస్తోంది. ధర్మరాజు చేస్తున్న అశ్వమేధ యాగం చూస్తుంటే దక్షప్రజాపతి యజ్ఞవైభవం జ్ఞాపకం వస్తోం దని దేవ మునులు అనుకున్నారు. యాగం పరిసమాప్తమయ్యాక తన రాజ్యమంతా వ్యాసమునికి దక్షిణగా ఇచ్చాడు ధర్మరాజు. వ్యాసుడు నవ్వుతూ 'నాకు భూమెందుకు? బంగారం కావాలి' అన్నాడు.

'అశ్వమేధ యాగానికి భూమే దక్షి ణంటారని మీకు ఋత్విగర్పనగా నా రాజ్యాన్ని సమర్పించుకున్నాను. నాకింక దేని మీదా వ్యామోహం లేదు. అరణ్యానికి వెళ్ళి నిశ్చింతగా తపస్సు చేసుకుంటాను' అన్నాడు ధర్మరాజు.


'నువ్వు నాకిచ్చిన భూమినే తిరిగి నీకు అమ్ముతున్నాననుకో. మళ్ళీ నువ్వే కొన్ను క్కోవడంలో తప్పేముంది? అయినా ధర్మ ప్రభువైనవాడు కర్తవ్య విముఖుడై ప్రజాపా లన చెయ్యకుండా బాధ్యతల నుంచి తప్పు కోవాలనుకోడం నేరమవుతుంది' అన్నాడు వ్యాసముని.

'సరే అయితే' అని కోటి కోట్ల మాడలు కుప్పలుగా పోసి ఇది భూమికి వెల అనిచెప్పి ఆ బంగారమంతావ్యాసుడి కిచ్చాడు ధర్మరాజు. ఆయన అదంతా ఋత్విజులకూ, బ్రాహ్మణులకూ, పండిత కవి గాయకులకూ పంచిపెట్టాడు.

ఆ తరువాత బంగారు యూప స్తంభాల్నీ, వేదికల్నీ, మణిమయ పాత్రల్నీ అందరికీ దానం చేశాడు ధర్మరాజు.

యాగమంతా మంత్రలోపం, క్రియా లోపం ధన ధాన్య వస్తులోపం లేకుండా జరిగి పోయిందని యజ్ఞానికి వచ్చిన రాజు లందరూ పొగిడారు.

ధర్మరాజు వాళ్ళందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ గోపాల దేవుణ్ణే వాళ్ల మధ్యకు తీసుకువచ్చి 'మీరు ఇస్తున్న దీవనలు,



రు. 1000/-ల బహుమతులు గెలవండి!

ద్రౌపది వ్యాస రచన పోటీ

ప్రయాగ రామకృష్ణ సీరియల్ 'ద్రౌపది' వ్యాసరచన పోటీ-1 **(9-2-'90, 16-2-'90 సంచికలలో)**; వ్యాసరచన పోటీ-2 **(23-2-'90, 2-3-'90 సంచికలలో)** ప్రకటించిన విధంగా నాలుగు ప్రశ్నలు చదివి సీరి యల్ పూర్తి అయిన వెంటనే ఏ రెండు ప్రశ్నలకయినా జవాబు రాసి కూపన్ నెం-1, కూపన్ నెం-2, రెండూ జతచేసి ద్రౌపది వ్యాసరచన పోటీ, ఎడిటర్, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి ద్రౌపది సీరి యల్ ముగింపు తర్వాత పదిరోజుల్లో అందేలా పంపండి! ఈ తేదీ మీకు మరోసారి జ్ఞాపకం చేస్తాం లెండి!

రెండు కూపన్‌ల వ్యాస రచన పోటీలలోని ప్రశ్నలు!

చేస్తున్న పొగడ్తలు, ఈ వైభవం సంతోషం అన్నీ ఈ కృష్ణ ప్రసాదాలే' అని కృష్ణుణ్ణి దేవోప చారాలతో అర్చించాడు.

ఆయనకు రత్న భూషణాలూ, మణి మయ కిరీటాలూ, ఏనుగులూ, గుర్రాలూ కానుకలుగా ఇచ్చాడు.

కృష్ణుడు ఆయన వంక కరుణతో చూశాడు.

*** *** *** ***

సభా మందిరంలో మౌనం ఆవరించింది. సింహాసనం మీద ఆసీనుడైన ధర్మరాజు లేచి చేతులు వెనక్కు కట్టుకుని అటూ యిటూ అడుగులు వేస్తున్నాడు. యుధిష్ఠిరుడు లేచాడని భీమార్జున నకుల సహదేవులూ, వాళ్ళంతా లేచారని మంత్రీ, సేనాపతీ నిలబడ్డారు. ధర్మరాజుని చూసి ఎవరూ నోరు కదపడానికి సాహసించలేక పోతున్నారు.

ఇంతలో ధర్మరాజే అన్నాడు 'మహారాజు ధృతరాష్ట్రుడి మనస్సు ఎందుకు నొచ్చుకుందో తెలియడం లేదు. ఇన్నాళ్ళూ సుఖంగా వున్నట్టు అయన నన్ను నమ్మించి ఇప్పుడు మహారాణి గాంధారీదేవితో సహా అడవులకు పోతానంటున్నాడు. రాజైన వాడు యుద్ధంలోనైనా చావాలి, లేదా తపస్సు చేసైనా చావాలని నాతో వాదించాడు'

'తప్పేముంది? వయస్సు మీరిన వాడూ, కొరగాని కొడుకుల్ని కని పోగొట్టుకున్న వాడూ తపస్సు చేసుకుంటూ చివరి



రోజులైనా ప్రశాంతంగా వెళ్ళబుచ్చుకోవాలనుకోవడం మంచిదే' అన్నాడు భీముడు. ధర్మరాజు తమ్ముడి మొహంలోకి చూసి 'ఆయనలా బాధపడి అరణ్యానికి వెడితే ఈ రాజ్యం మనకు రుచిస్తుందా' అన్నాడు.

భీముడికి కోపం వచ్చింది. 'ఈ ప్రశ్న నన్ను కాదు అడగాల్సింది. హస్తినాపురం ఏలుకుంటూ ఇంద్రప్రస్థాన్ని కూడా దోచుకునేందుకు కొడుకులతో కలిసి కుతంత్రాలు పన్నిన మహారాజశ్రీ పెద తండ్రి గారిని అడగాలి' అన్నాడు.

ధర్మరాజు మనసు బరువైంది.

అర్జునుడు మెత్తని మాటలతో ఇద్దరినీ శాంతపరిచాడు.

ఇంతలో రాజభటుడొకడు వచ్చి 'మహారాజా! వేదవ్యాస మునీంద్రుల వారు వచ్చారు' అని వార్త అందించాడు.

'మహర్షిని సకల మర్యాదలతో తీసుకురండి' అని నలుగురు తమ్ముళ్ళనీ ఆదేశించాడు ధర్మరాజు. వాళ్ళు వెళ్ళి మహర్షిని వెంటబెట్టుకు వచ్చారు. ధర్మరాజు అయనకు నమస్కరించి, ఉచితాసనం మీద కూర్చోబెట్టి బంగారు పళ్ళెంలో ఆయన కాళ్ళుకడిగి ఫల పుష్పాలు సమర్పించి సత్కరించాడు.

'మీ రాకతో హస్తినాపురం పావనమైంది' అన్నాడు.

వ్యాసుడు ధర్మరాజు చేతులు పట్టుకుని సంతోషంతో 'దుర్యోధనుడి వల్ల కంటే నీవల్లే ఎక్కువ సుఖపడుతున్నాడు ధృతరాష్ట్రుడు. వినయం, భక్తి, గౌరవం ప్రకటిస్తూ కొడుకులు లేరనే చింతను పోగొట్టావు అయనకు. కౌరవుల దుశ్చర్యలేవీ నీ మనసు మీద ముద్రితం కాకపోవడం వాళ్ళ అదృష్టం' అన్నాడు.

'అపకారం చేసిన వాళ్ళకు కూడా ఉపకారం చెయ్యడం, మనసులో ద్వేషాన్నీ, కోపాన్నీ, తిరస్కారాన్నీ కడిగేసుకోవడం మా అమ్మ నాకు చిన్నతనంలోనే నేర్పింది మహర్షీ' అన్నాడు ధర్మరాజు.

మౌని మనవడి శిరస్సును ముద్దు పెట్టుకుని 'ఇప్పుడు నేనెందుకొచ్చానో తెలుసా' అని అడిగాడు.

ధర్మరాజు తెలియదన్నాడు.

'నిజానికి ఈ రాజ్యానికి ప్రభువు నువ్వే అయినా గత పదమూడేళ్ళుగా ధృతరాష్ట్రుడే రాజై రాజ్యం చేస్తున్నాడు. మీ ఎవరి మీదా అతనికి కోపం లేదు. ముసలిదైన తన శరీరానికి ఇప్పుడు తపస్సుతో సంస్కారం చేద్దామనుకుంటున్నాడు. అభ్యంతరం చెప్పకు. అతన్ని అడవులకు పంపించు. ఈ మాట చెప్పడం

1. జూద మందిరంలో 'ద్రౌపది'కి జరిగిన అవమానానికి ముఖ్యకారకులు ఎవరు?
2. ద్రౌపది-కుంతీ-ఈ సీరియల్ చదివి ఈ 'యిద్దర్నీ' పోల్చి చూడండి!
3. ద్రౌపదికి ఐదుగురు భర్తలలో ఎవరి మీద మక్కువ ఎక్కువ?-పదిహేను వాక్యాలలో రాయండి.
4. ద్రౌపదికి కర్ణుడి మీద కోపం ఎక్కువా? దుర్యోధనుడి మీద కోపం ఎక్కువా?-పది వాక్యాలలో రాయండి.


నిబంధనలు

మీరు పంపే వ్యాసం అరఠావు నుంచి అరఠావున్నరకి మించకూడదు. పంక్తులు దూరంగా అక్షరాలు విడివిడిగా వుండాలి.

వ్యాసాలలో ఉత్తమయిన వాటికి

1. బ్రీఫ్ కేసు, 2. చిన్నకామిరా, 3. గోడగడియారం, 4. ట్రాన్సిస్టర్ రేడియో-యింకా మరికొన్ని చిన్న బహుమతులు వుంటాయి!

వీటి వివరాలన్నీ కూడా మీకు గత సంచికలు తిరగేస్తే సీరియల్ పేజీల్లోనే దొరుకుతాయి!



బహుమతులు సమర్పణ: నాగేశ్వరి పబ్లికేషన్స్ విజయవాడ-2 వారు.

కోసమే ఇంతదూరం వచ్చాను' అన్నాడు మహర్షి.

గాంధారీ ధృతరాష్ట్రులకు మనస్తాపం కలిగించాడని తనను ఎవరూ అనుకోవడం లేదన్న భావం ధర్మరాజుకు ధైర్యాన్నిచ్చింది. 'సరే' అన్నాడు.

వ్యాసుడు అంతర్హితుడయ్యాడు.

ధృతరాష్ట్రుడు అడవులకు వెళ్తున్నాడన్న సంగతి ఎలా తెలిసిందో తెలిసింది. మర్నాడు ఇంకా పూర్తిగా తెల్లవారక మునుపే ప్రజలంతా ఆయన మందిరం ముందు గుమిగూడారు. ఈ వార్త తెలిసి ధర్మరాజు తమ్ముళ్ళను వెంట బెట్టుకుని వచ్చాడు. ధృతరాష్ట్ర మహారాజు గాంధారీదేవి సహితం బయటకు వచ్చి గద్గద కంఠంతో 'ప్రియ పౌరులారా! కౌరవుల ఏలుబడిలో మీరు చాలా కాలం వున్నారు. వాళ్ళు ఎలాంటి వాళ్ళయినా ఇప్పుడు మన మధ్యలేరు. నేను కూడా వృద్ధుణ్ణయ్యాను. ఈ వయస్సులో ప్రాపంచిక విషయాలు వదలి తపస్సు చేసుకోడమే ధర్మమనిపిస్తోంది. ప్రజలు రాజుకు కన్న బిడ్డల్లాంటి వాళ్ళు. కనుక నేను అడవులకు వెళ్ళేందుకు మీరు అనుజ్ఞ ఇవ్వాలి' అన్నాడు. ప్రజలు వీల్లేదన్నారు.

ద్రౌపది

'నా మాట వినండి. మీ అదృష్టం కొద్దీ పాండవులు రక్షకులయ్యారు మీకు. స్వర్గాన్నయినా పరిపాలించగల సమర్థులు వీళ్ళు. మిమ్మల్ని వీళ్ళ చేతికి అప్పగిస్తున్నాను' అని ధర్మరాజును దగ్గరకు పిలిచి అతని చేతిని తన చేతుల్లోకి తీసుకుని మృదువుగా నొక్కాడు.

ధర్మరాజు కళ్ళ వెంట నీళ్ళు తిరిగాయి.

ప్రజల మౌనాన్ని అంగీకారంగా తీసుకుని గాంధారితో సహా అభ్యంతర మందిరానికి వెళ్ళిపోయాడు ధృతరాష్ట్రుడు.

ఆ తరువాత రెండు రోజులకే గాంధారీ ధృతరాష్ట్రులు నారచీరలు ధరించి అడవులకు వెళ్ళారు. వాళ్ళతోపాటు సంజయుడూ, విదురుడూ, కుంతీ కూడా వెళ్ళారు.

అడవులకు బయలుదేరిన తల్లివైపు పాండవులంతా జాలిగా చూశారు.

'ఏమిటిది?'

చప్పున కొడుకులయిదుగుర్నీ దగ్గరకు తీసుకుంది కుంతి.

పాండు కుమారులైదుగురూ చిన్నపిల్లల్లా వెక్కి_ళ్ళు పెట్టి ఏడ్చారు. 'ఛీ! ఎక్కడైనా పులులు కంట తడిపెడ్తాయా' అంది.

'......చాలా మామూలుగా, అతి సాధారణమైన విషయంగా నీ బిడ్డల్నుంచీ, ఈ రాజ్యం నుంచీ ఇంత నిర్లిప్తంగా ఎలా వెళ్ళిపోగలుగుతున్నావు? నువు మళ్ళీ జన్మలో కంటతడి పెట్టకుండా వుండాలనీ, నువ్వూ, మేమూ అనుభవించిన బానిస బ్రతుకు మన కళ్ళెదుటే సమూలంగా నాశనమై మళ్ళీ మనం మనుషులుగా బ్రతకాలనీ కదూ కత్తుల వంతెన దాటుకుంటూ వచ్చింది' అన్నాడు భీముడు.

కుంతికి కూడా దుఃఖం వచ్చింది.

'పాండురాజు కులం చెప్పకోడానికీ, చూపించడానికీ శత్రుభయంకరులైన ఐదుగురు బిడ్డలున్నారనీ, నేను అనాథను కాననీ ఈ లోకానికి చెప్పాలనుకున్నాను. చెప్పాను. నా లక్ష్యం నెరవేరింది. నా బంగారు తల్లి ద్రౌపది కూడా నిప్పును ఒడిలో దాచుకున్నట్టు మన కోసం ఎన్నెన్ని అవమానాలో సహించింది. నిజానికి మిమ్మల్ని కట్టుకుని తను అనుభవించిన సుఖాలేమిటి?'

ఐదుగురూ మాట్లాడలేదు.

(ఇంకా వుంది)

సూపర్ హీరో

ఈ వారం పత్రిక సర్వాంగ సుందరంగా వుంది. పత్రికలన్నింటిలోకి ఆంధ్ర సచిత్ర వారపత్రికదే పై చేయి అంటే అతిశయోక్తి కాదనుకుంటాను. తాజాకాలమ్, కథలు, సీరియల్సు చాలా ఆసక్తికరంగా వుంటున్నాయి. ముఖ్యముగా ప్రముఖ రచయిత్రి మన్నెం శారదగారి సూపర్‌హీరో చాల అద్భుతముగా ఆకర్షిస్తున్నది. ప్రతివారము ఈ సీరియలు కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నాము. పీయూష పేరు చాలా బాగున్నది.

–బి. ప్రమీలారాణి, వర్ధని, శకుంతల
హైదరాబాదు

ప్రజాస్వామ్యం

ఈ వారం 16-3-90 ఆంధ్రపత్రికలో 'జై ప్రజాస్వామ్యం' సంపాదకీయం నిష్పక్షపాతంగా సూటిగా, వాడిగా వుండి ఎంతో ఆలోచనాత్మకంగా వుంది! లోక్‌సభ ఎన్నికల ఫలితాలనించి గుణపాఠం నేర్చుకోని శ్రీ రాజీవ్‌గాంధీ– ఆయన అనుయాయుల గురించి ఎడిటర్‌గారు సున్నితంగా సూటిగా వాడిగా చివాట్లుపెడుతూ ఎనిమిది ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తమ అమూల్య అభిప్రాయాలని తెలియ చెయ్యడం ఎంతో బావుంది! ఎడిటర్‌గార్కి అభినందనలు. బి.జె.పి., జనతాదళ్‌లకు 'సెక్యులర్ భారత్' ఆవశ్యకత గురించి చేసిన హెచ్చరికలు శిరోధార్యం కావాలి!

ఇక సీరియల్స్‌లో 'లవ్‌గేమ్' సూపర్బ్! శైలి ఎంతో బావుంది. సంఘటనల చిత్రణ ఉత్సాహకరంగా వుంది! ద్రౌపది సీరియల్ ఎంతో ఆసక్తి కలిగిస్తోంది! శాతవాహన సీరియల్ వజ్రసంకల్పం ముగింపుదిశగా వేగంగా పయనిస్తోందనిపిస్తోంది. సూపర్‌హీరో ఎంతో బావుంది! టిట్‌ఫర్‌టాట్ మరియు సాహితీపజిల్ ఆకర్షణీయంగా వుంటున్నాయి.

–సి. రవి తేజస్వి (చింతలూరు)

సూపర్

మీరు ప్రచురిస్తున్న సుప్రీం రైటర్ మన్నెం శారదగారి సూపర్ హీరో నిజంగా సూపర్బ్. పత్రిక కోసం ప్రతివారం ఎంతో ఎదురు చూస్తున్నామంటే నమ్మండి. మంచి సీరియల్స్ కథలు అందిస్తున్నందుకు అందుకోండి మా అభినందనలు. నిజంగా పత్రిక ఇప్పుడు మార్కెట్‌లో సూపర్!


–ఉష, శిరీష, మంజూష (రాజమండ్రి)

సీరియల్స్

బ్యూటీ క్వీన్ "శోభన" ముఖ చిత్రంతో ఎంతో ఆకర్షణీయంగా వుంది. చల్లా సుబ్రహ్మణ్యం కలం నుండి వెలువడిన "లవ్ గేమ్" సీరియల్ అద్భుతంగా వుంది. రచయిత కథను నడిపిస్తున్న తీరు చాలా బాగుంది. మన్నెం శారద "సూపర్ హీరో"

అవీ-ఇవీ-అన్నీ

బెంగుళూరు విశ్వ విద్యాలయం తెలుగు అధ్యయన విభాగం అధ్యక్షులు ప్రొఫెసరు తంగిరాల వెంకటసుబ్బారావు గారు సుప్రసిద్ధ కవి, యింజనీర్ శ్రీ అడిగోపుల వెంకటరత్నమ్ వ్రాసిన "విప్లవానికి పురిటిగది" కవితా సంపుటిని బెంగుళూరులో ఆవిష్కరిస్తున్న దృశ్యం. ఎడమ ప్రక్కన వున్నవారు రచయిత.





ఇనోసిస్ 'టెస్టర్'

బొంబాయిలోని ఇనోసిస్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీలో ఉపయోగించే 'ఇనోసిస్ కంటిన్యుటీ టెస్టర్'ను తయారు చేసింది. ఒకే ఒక 1.5 వోల్టుల పెన్‌సెల్ బ్యాటరీతో యిది పని చేస్తుందట. పి. సి. బి. ట్రాక్ ట్రేసింగ్‌లోను, ఫ్యూజులు, వైర్ల తయారీలోను, విద్యుత్ పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, వీడియో, టి. వి., టేప్ రికార్డర్ల మరమ్మత్తు సందర్భంగాను ఈ 'టెస్టర్' బాగా ఉపయోగపడుతుంది.

వీక్లీపోస్ట్

(4 వ పేజీ తరువాయి)

సీరియల్‌లో కథలో క్రొత్తదనము, చద వడానికి ఆసక్తిగాను వుంది. వచ్చేవారము సీరియల్ కోసము ఆసక్తితో ఎదురు చూస్తున్నాను. "ద్రౌపది" సీరియల్‌లో ప్రయాగ రామకృష్ణగారు నాటి పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వర్ణించారు. రచనా శైలి అద్భుతంగా వుంది. సీరియల్స్ సంఖ్య చాల తక్కువగా వున్నది. పెంచవలసిందిగా కోరుచున్నాను. ఎడిటర్ గారు వ్రాసిన సంపాదకీయం చాలా బాగున్నది.

– ఎన్. వెంకయ్యనాయుడు (ఉషాకిరణ్)
మోటూరు

శోభన

గ్లామర్ హీరోయిన్ శోభన ముఖచిత్రం చాల బాగుంది. ఈ వారం కథలు బాగున్నాయి. శాతవాహన గారి "వజ్ర సంకల్పం" సీరియల్ చాల బాగుంది. ఈ సీరియల్ వారం వారం మమ్మల్ని ఎంతో ఉత్కంఠలో ఉంచుతోంది.

– ప్రియాంక. పి., మహబూబాబాద్

సీరియల్స్

16-3-90 పత్రిక శోభన ముఖచిత్రంతో శోభతో వింత కాంతులు విరజిమ్ముతూ ఆకర్షణీయంగా వుంది. "సూపర్ హీరో"సీరియల్ సూపర్బ్. ద్రౌపది సీరియల్ అనూహ్యమైన మలుపులతో ఆసక్తికరంగా వుంది. టిట్ ఫర్ టాట్, ప్రశ్నావళి, శీర్షికలు చాలా బావుంటున్నాయి. సంపాదకీయం అజ్ఞానమనే అంధకారాన్ని తరిమే విజ్ఞాన దీపంలా వుంది.

– మహ్మద్ రఫీ, శ్రీకాకుళం

శీర్షికలు

ఆంధ్రసచిత్ర వార పత్రికకు. "టిట్ ఫర్ టాట్" హైలైట్. "హల్లో డాక్టర్" శీర్షికలో డాక్టర్‌గారి సలహాలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి. "ప్రశ్నావళి" శీర్షికలో సమాధానాలు సంతృప్తి పర్చుతున్నాయి. మంచి మంచి శీర్షికలు ప్రవేశపెట్టినందుకు సంతోషం.

–సరికొండ శ్రీనివాసరాజా, మిర్యాలగూడెం

గొడవర్తి సూర్యమోహనరావు ముంగండ

* ఏ భాషాచిత్రమైనా మరో భాషా చిత్రానికి మక్కికిమక్కి అనుకరణే అయివుండగా కేవలం తెలుగు సినిమాలనే ప్రతి బొడ్డూడని వాడూ విమర్శించడం ఏమిటి?

సింపుల్ మైడియర్ వాట్‌సన్! తెలుగు చిత్రాలు 'స్వంత' చిత్రాలన్నట్టు పబ్లిసిటీ యిచ్చుకుని పబ్బం గడుపుకోవాలని చూడ్డం వల్లే!!

మర్రి భాస్కర్, మెట్‌పల్లి.

* రామలక్ష్మిగారూ అనుకోకుండా మీరీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారనుకోండి మొట్టమొదట మీ మహిళల సమస్య పరిష్కరిస్తారా? లేక ...

ముందే పోర్టాగి ఛస్తానుసార్. (అయినా గద్దె ఎక్కా-క-దాని కాళ్లు గట్టిగా పట్టుకొని కాపాడటం కోసం - నానా గోత్రాలవారి కాళ్లు పట్టుకోనా? సమస్యలు పరిష్కరించనా!!)

కె. జయచంద్ర, సూళ్లూరుపేట

* కాలంమారిపోతోంది. కాని ప్రభుత్వం మారడం లేదు - ఎలాగండి?

ఐదేళ్లకోసారి మారిపోతుంటే మీరలా అంటారేమిటండీ? మళ్లీ మీ 'అమూల్య'మైన ఓటు అడ్డమైన వాళ్లకీ వేసి ప్రభుత్వాన్ని తిట్టకండి!

బి. వి. రమణమూర్తి, రాయగడ

* మనసులో ఉన్న అనుమానాన్ని పారద్రోలడం ఎలా?

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

అడిగి క్లియర్ చేసుకోవడం - నా పద్ధతి. మరి మీ పద్ధతి మీరు నిర్ణయించుకోవాలి.

మత ప్రచారంపై మీ అభిప్రాయం?

* అది మరీ సినిమాల పబ్లిసిటీలాగే తయారై భక్తిని దూరంచేస్తోంది.

గొల్లగుంట చంద్రశేఖర్, నెల్లూరు.

* ప్రస్తుత రాజకీయ పరిస్థితి మీద 'హీరోషిమా నాగసాకీ' లపై వేసిన బాంబు వెయ్యాలని నేను అనుకుంటున్నాను. మీసలహా?

తప్పు. ఓ పదో వందో మంది చేస్తున్న దారుణాలకోసం కోట్ల మందిని బలిపెట్టడం ఎంత అవివేకమో మొన్న జరిగిన 'హీరోషిమా' రిమెంబర్డ్ చూసినప్పుడేనా అనిపించలేదా? అంతకంటే మనకి చాలా పదునైన ఆయుధం వుంది ఓటు. ఎన్నికలు వస్తున్నాయి. మీరు మీ ఓటు ఆయుధాన్ని సద్వినియోగం ఎందుకు చేసుకోవాలని అనుకోరు. (నాకు తెలుసు- ఎవరు నిలబడుతున్నారు?! అంటారు మీరు.)

జి.వి.రామచేంద్రరావు, మచిలీపట్నం.

భారతంలో కర్ణుని కున్న ఉదాత్తత, హుందాతనం గాంభీర్యం వంటి మంచి గుణాలు టీవీ కర్ణునిలో ప్రతిఫలించకపోగా అతని హావభావాలు కర్ణుని కించపరిచేట్టుగా వున్నాయి, మీరే మంటారు?

✻ టీవీ కర్ణుడు దుర్యోధనుడనే వి... న్‌కి సైడ్ కిక్ అనుకుని చూడాలి మనం గాంగ్ లీడర్ చుట్టూ వుంటే హించ్... న్‌లో అతగాడూ ఒకడు. అసలు భా... నిన్నీ దీనిన్నీ పోల్చుకుంటూ చూడకండి.

'ఘోస్టు రైటర్స్' అంటే ఎ...? నేడు అలాంటి వారున్నారా?

✻ రాయలేని వారికి, రా... లేని వారికి డబ్బుకి ఆశప... యితలు-(పేరు కొరకు) న్నారు-ఎక్కడ రద్దీ- పేరూ అక్కడంతా ఒకటే అరా... వుంటూనే వుంటారు!

నేడు రచయిత్రులు వె... బడడ కారణం?

✻ మరీ నేలబారు ... రాయలేక కొందరు....రాసీ మ... యితలంత బరితెగించలేక కొం... కుంటున్నారు. ఏ ఆడ పేరుతో... వస్తే-బోలెడు మంది దిగుతారు (ఆడ పేర్లతో)

వి.నిర్మలా ప్రియదర్శిని, పోరు...

మంచిని హేళన చేస్తూ చెడును ... నించే యీ సమాజంపై మీ అభి...

✻ అది సినిమాల్లో వి... రనుకుంటున్నాయిన్నాళ్లూ. కూడా చేస్తున్నారా?

వబ్బా వెంకట సత్యప్రసాద్

జ్ఞానం అంటే ఏమిటి? వి... ఏమిటి?

✻ జ్ఞానం తెలుసు కోవడం అని అర్థం చెప్పుకుంటే-విజ్ఞానం సంపాదించిన జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకో కల్గడం.

జి. రమేష్ బాబు, వత్తిపాడు.

నేటి రాజకీయ నాయకులను చూస్తుంటే ఏమనిపిస్తోంది మీకు?

✻ పగటి వేషాలు చూస్తున్నట్టు ...నిపిస్తోంది. సిగ్గులేని వాళ్లని చూస్తున్నట్టపిస్తుంది. అధికారం కోసం ఎంతకైనా దిగజారడానికి సిద్ధమయే వాళ్లని స్పష్టంగా చూస్తూన్నట్టు అనిపిస్తూంది.

